# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : ఇరవై రెండవ రోజు)
శనివారము, 18 మార్చి, 1989

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సమాచారం నిమిత్తం కోరిన అంశం

### సభ్యుల ఉపసంహరణ గురించి

Sri Nallapureddi Sreenivasul Reddy (Kovvur) :— Sir, under Sub-Rule (2) of Rule 300 suspension of Members can be terminated at any time by a motion. ఈ సస్పెన్షన్ ఆఫ్ మెంబర్సు మోషన్‌ను స్పోర్టివ్‌గా తీసుకోవాలి ..........

Mr. Speaker :— After Question Hour you can raise this. Do not hustle me at this stage. I will do it later.

Sri Nallapureddi Srinivasul Reddy :—Kindly Permit me to move the motion. రాజీవ్‌గాంధీగారు థక్కర్ కమిషన్ రిపోర్టును పార్లమెంటు సభలో పెడతామన్నారు....... .....

Mr. Speaker : — No. Not now. After question hour I will allow.

(Interruption)

I cannot just communicate its waiver. They know that they cannot come today. I will take all the necessary steps. Heavens would not have fallen now Yesterday you did not come to my rescue, when they were sitaing in the Podium.

Sri Nallapureddi Srinivasul Reddy :— You must come to our rescue. You must protect our rights.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— అధ్యక్షా! తమరు ఉన్నత అధికార స్థానంలో ఉన్నారు. మాకు తమరంటే గౌరవం ఉంది. నిన్న తమరు యిచ్చిన రూలింగు ప్రకారం సభా వ్యవహారాల మంత్రిగారు మొత్తం పార్టీని సస్పెండు చేయమన్నట్లు వారు ప్రతిపాదించడం, దాని మీద మమ్ములను అందరినీ కూడా అగౌరవంగా, అవమానకరంగా బయటకు గెంటడం జరిగింది. తమరు ఏమి ఆలోచించారో తెలియదు కాని తమరు



J-106-F 1

మమ్ములను నేమ్ చేయలేదు. మేము నిన్న గౌరవంగా మా స్థానంలోనే కూర్చుని ఉన్నాము. తమరు మా యొక్క గౌరవాన్ని కాపాడవలసిన పూర్తి బాధ్యత ఉంది. ఆ బాధ్యత తమరు కాపాడతారనే నమ్మకం మాకు ఉంది. కాని తమరి సమక్షంలోనే గౌరవ సభ్యులు అందరూ చూస్తూ ఉండగా మమ్ములను చాలా బలవంతంగా, అవమానపరిచే విధంగా బజారులో లాగా మూకమ్మడిగా బయటకు పంపడానికి పూనుకోవడం చాలా శోచనీయం. మేము కూడా తమరు సస్పెండు చేసినవారిలో ఉన్నామనే భ్రమతో వారు నెట్టితే మేము అడ్డగించలేదు. తరువాత తమరు సభ్యుల పేర్లు విన్నవించిన తరువాత మా మనసు కలత చెందింది. దీనిమీద మేము ప్రివిలేజ్ మోషన్ కూడా యిచ్చాము. అది ఏవిధంగా మా ఆవేదనను తీరుస్తారనేది తమకు వదలి పెడుతున్నాము. రెండవది నిన్న తమరు యిచ్చిన రూలింగు ప్రకారంగా రెండురోజులవరకు సస్పెండు చేసినట్లు చెప్పారు. థక్కర్ కమిషన్ రిపోర్టు మీద ఈ విషాదం వచ్చింది. ఇప్పుడు శ్రీనివాసుల్‌రెడ్డి గారు కూడా చెప్పారు. కొన్ని యిబ్బందులు అయినా ప్రజాస్వామ్యానికి ఒగ్గి ప్రధాని రాజీవ్‌గాంధీ గారు ఆ రిపోర్టును సభా సమక్షంలో పెడతామని చెప్పినపుడు ప్రజాస్వామ్య వాదులందరూ సంతోషించవలసిన విషయం. కాబట్టి క్వశ్చన్ అవర్ అయిన తరువాత కాకుండా ముందే ప్రజలు దీనిని పరిశీలిస్తున్నారు కాబట్టి యిది చాలా ముఖ్యమైన కార్యక్రమం కాబట్టి తమరి డెసిషన్‌ను రీకన్‌సిడర్ చేసి యిపుడే యిస్తే మంచిది. తమరు ఏమి డెసిషన్ యిచ్చినా దానికి మేము బద్ధులమై ఉంటాము.

మిస్టర్ స్పీకర్ :— సభ్యుడు వెలిబుచ్చిన అభిప్రాయాలకు నా కృతజ్ఞతలు. ఇపుడు నేను క్వశ్చన్ అవర్‌ముందు ఏమీ తీసుకోడానికి సిద్ధంగా లేను. I Will not permit now. Afterwards I will certainly do it.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :—తమరికి ఉన్న అధికారాలను బట్టి డెసిషన్ ఎపుడైనా తీసుకోవచ్చును. కాని యీసభా కార్యక్రమాలముందే తమరు యిచ్చిన సభ్యుల సస్పెన్షన్ ఆర్డరును రద్దు చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :— It is not that much important. Anyway, I will go through it later.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఈ చట్టసభలలో ఉద్రిక్త పరిస్థితులు వస్తాయి. వాటిని మనం సరిచేసుకోవాలి.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :—క్వశ్చన్ అవర్ ముందే సస్పెన్షన్ ఆర్డరును రద్దు చేయాలని కోరుతున్నాను. అప్పుడు సభ్యులు అందరూ చర్చలలో పాల్గొనడానికి అవకాశం ఉంటుంది.

Mr. Speaker :— I will take it up for consideration immediately after the question hour and something will be done. Yesterday also you wasted so much time. ప్రతి రోజూ కూడ యిట్లాగు అవరోధాలు కల్పిస్తే ఐ యామ్ సో సారీ.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— తమరు అట్లా మామీద ఏస్పిరేషన్స్ చెప్పడం భావ్యం కాదు.

మిస్టర్ స్పీకర్ :— ప్రతి సభ్యుడు విషయంలోనూ నాకు గౌరవం ఉంది. ఎవరినీ నేను కించపరచడంలేదు. అటువంటి అభిప్రాయం సభ్యులకు ఉంటే అది తొలగించుకోవాలి. అయినా స్పీకరు మీద కూడ గవర్నరుకు కంప్లైయింట్ చేయడం ఏమిటి?

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— మాకు ఈ సభలో జరిగిన అవమానం విషయంలో తమరు చూడాలి. దీని మీద మేము ప్రివిలేజ్ మోషన్ కూడా యిచ్చాము.

Mr. Speaker :— Immediately after question hour I will give a Ruling.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి :— ఇప్పుడు అరగంటలో మునిగిపోయింది ఏమీ లేదు. తమరి మనసు మార్చుకొని దీనిని రీ-కన్సిడర్ చేయవలసిందిగా ప్రార్థేయ పూర్వకంగా కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్ :— అందుకోసమే క్వశ్చన్ అవర్ అయిన వెంటనే కన్సిడర్ చేస్తానని చెప్పాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— నిన్న ఈ సభలో జరిగిన అవమానానికి ఏ విధంగా దానిని సరిచేస్తారో చూడాలని కోరుతున్నాను. తరువాత మా సభ్యుల రద్దు విషయంలో రీ-కన్సిడర్ చేయవలసిందిగా కోరినా ఏమీ చేయడం లేదు. దీనివల్ల మేము యిక్కడనుంచి వాకౌట్ చేయవలసిన అవసరం వస్తున్నది. దానిని విచారించడానికి ఇప్పుడైనా అధ్యక్షులవారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఇప్పుడే కావాలని పట్టుపట్టడం బాగుండదు. మీరు స్పీకర్ స్థానాన్ని కూడా గౌరవించాలి. ఉ|| 8-40

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— మేము పట్టుపట్టడం లేదు.

Mr. Speaker :— I will re-consider it certainly after the question hour.

(ఈ సందర్భంలో గౌరవ స్పీకర్ ప్రశ్న నెం. 201కి సమాధానం చెప్పవలసిందిగా సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ జి. అప్పల సూర్యనారాయణ సమాధానాన్ని చదవడం ప్రారంభించారు)

(శ్రీ కె. వి. సుబ్బారెడ్డి తదితర కాంగ్రెస్-ఐ సభ్యులచే అంతరాయము)

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— మీరు ఇప్పటికైనా కన్సిడర్ చేయవచ్చు.

Mr. Speaker :— Now there are two issues. The privilege motions are taken up immediately after the question hour. Regarding the suspension immediately after the question hour I will consider the matter and decide. మీరు నన్ను కూడా మన్నించకపోతే ఎట్లా ?

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— మీరు వేసిన శిక్షను వారు ఒక రోజు అనుభవించారు. మీరు ఇచ్చిన ఆజ్ఞను పాటించారు కదా ?

మిస్టర్ స్పీకర్ :— అది శిక్ష కాదు. మీరు ప్రొసీజర్‌ను పాటించండి. క్వశ్చన్ అవర్‌లో వేరే విషయం రెయిజ్ చేయవద్దు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— దయచేసి కాస్త ఉదారంగా ప్రవర్తించండి.

మిస్టర్ స్పీకర్ :— మీరు ఏ పదజాలం ఉపయోగించారో, నేను కూడా అదే పదజాలం ఉపయోగిస్తున్నాను. దయచేసి మీ స్థానంలో కూర్చోండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— చట్ట సభలలో పట్టుదలలు వద్దు.

Mr. Speaker :— I will certainly do it after the question hour. But not before the question hour.

(Interruption)

I will not allow anybody to say anything till the question hour is over

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ (సుజాతనగర్) :— అధ్యక్షా! పాయింట్ ఆఫ్ ఆర్డరు. నేను మనవి చేసేది ఏమిటంటే దేశంలో ఏ ఉపద్రవం వచ్చినా క్వశ్చన్ అవర్ తరువాతే మాట్లాడుకొని పరిష్కరించుకోవాలని బి. ఏ. సి. లో మనందరం అనుకొన్న నియమం. దానిని కాదని వారికి ఆవేశం వచ్చినప్పుడల్లా ఏదో ఒకటి అడ్డంపెట్టుకొని బిజినెస్‌కు అంతరాయం కలిగించడం ఎంతవరకు న్యాయం ? తమరు తరువాత మాట్లాడుదామని ఆశాజనకంగానే చెప్పారు. అయినప్పటికీ వారు ఉద్రేకాలు రెచ్చగొట్టడం, బాయ్‌కాట్ చేస్తామనడం, వాకౌట్ చేస్తామనడం సమంజసంగా లేదు.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— గౌరవనీయులు రజబ్ అలీగారు చెప్పింది అంగీకరిస్తాము. కాని నిన్న ఆ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చినప్పుడు వారు కూడా ఉన్నారు కదా. నిన్న ఆ సాంప్రదాయాన్ని పాటించి వుంటే ఈరోజు మేము అడిగేవాళ్లం కాదు. నిన్న ఆ గౌరవాన్ని ఎందుకు కాపాడలేక పోయారు ? క్వశ్చన్ అవర్‌కు ముందు వేరే విషయం మాట్లాడకూడదన్న సాంప్రదాయాన్ని నిన్న పాటించివుంటే ఈరోజు మేముకూడా పాటించేవాళ్లం.

Mr. Speaker :— I have taken a decision. I will certainly take into consideration both of your points and decide immediately after the question hour.

(Interruption)

I am sticking to my guns. When there is a dis-order immediately I adjourn the House. I will take a decision later.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— మేము నిరసనను వ్యక్తం చేస్తున్నాము. మీ నియంతృత్వ వైఖరికి నిరసనగా మేము క్వశ్చన్ అవర్‌ను బాయ్‌కాట్ చేస్తున్నాం.

(కాంగ్రెస్-ఐ సభ్యులు కె.వి. సుబ్బారెడ్డి, శ్రీ వి.నారాయణప్పల నాయుడు, శ్రీ డి. నారాయణరావు, శ్రీ ఏ. నరసింహారావు, శ్రీ హులికుంటప్ప, శ్రీ ఆర్. రామయ్య, శ్రీబి. సుందరరామి రెడ్డి, శ్రీ యం. చంద్రశేఖర్ సభ నుంచి నిష్క్రమించారు)

## ప్రశ్నలు-వ్రాతపూర్వ సమాధానములు

### సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ వార్డెనులను సస్పెండు చేయుట

201—

*10089—సర్వశ్రీ పి. వి. కృష్ణారావు (కొవ్వూరు) ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :—సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా :

(అ) సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ వార్డెనులను పెక్కుమందిని అవినీతి ఆరోపణలపై సస్పెండు చేసిన విషయం వాస్తవమేనా ;

(ఆ) ఐనచో, 1987-88 సంవత్సరంలో ఎంతమందిపై చర్య తీసుకొన్నారు; సొమ్ము ఎంత మేరకు దుర్వినియోగం జరిగింది ;

(ఇ) ఈ విషయంలో తీసికొన్న చర్య లేవి ?

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ జి. అప్పల సూర్యనారాయణ):— (అ) అవునండీ.

(ఆ) 61 మంది వార్డెన్లు/మేట్రిన్లపైన క్రమశిక్షణా చర్యలను ప్రారంభించడం జరిగింది. రూ. 81,381 లమొత్తం మేరకు దుర్వినియోగం చేయడం జరిగింది.

(ఇ) పై 61 మందిని సస్పెండు చేయడం జరిగింది. 30 మంది వ్యక్తులపైన దర్యాప్తు పూర్తి అయింది. ఈ 30 మందిలో ముగ్గురిని డిస్మిస్ చేయడం జరగగా, 15 మంది నుండి రూ. 52,267 ల మొత్తాన్ని రికవరీ చేయాలని ఉత్తర్వు చేయడమయింది. వారినుండి ఇంతవరకు రూ.16,617లను వసూలు చేయడమయింది. ఈ 15 మందిపై కూడా సి.సి.ఎ. నియమావళి ప్రకారం శిక్షలను విధించడం జరిగింది. మిగిలిన 12 మందిలో నలుగురిపైన ఆరోపణలు రుజువు కాలేదు. మిగిలిన 8 మందిని సి.సి.ఎ. నియమావళి క్రింద శిక్షించడం జరిగింది. 31 మంది వ్యక్తులపైన దర్యాప్తు ఇంకా పెండింగులో ఉంది.

శ్రీ ఎం. కాశిరెడ్డి :— అధ్యక్షా! 1987 వ సంవత్సరంలో కనిగిరిలోని ఎస్. సి., బి. సి. హాస్టల్స్ వార్డెన్లు ఇద్దరిని 18 టన్నుల బియ్యం అమ్ముకొన్నారన్న అభియోగంపై సస్పెండ్ చేయడం జరిగింది. అక్కడ డి.ఎస్.డబ్ల్యు.ఓ తాను ఎంక్వయిరీకి వస్తున్నట్లు ముందుగానే ఇన్ఫాం చేయడం, ఆ రాత్రే రికార్డ్స్ దాచిపెట్టి సివిల్ సప్లయిస్‌వారి మొలగొలుకులు బియ్యం ఇస్తే వాటిని రీప్లేస్ చేయడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఆ తరువాత ఆయన వచ్చి ఇన్స్పెక్షను చేసినట్టు చేసిపోయారు. ఈ విషయం తరువాత కలెక్టరుగారి దృష్టికి వస్తే ఆయన ఇద్దరిని సస్పెండ్ చేయడం జరిగింది. పబ్లిక్‌గా ఇంత ఫ్రాడ్ జరిగిందని తెలుసు. అక్కడి ఏ.ఎస్.డబ్ల్యు.ఓ.కు సివిల్ సప్లయిస్ ఆఫీసరుకు రైస్ ఎంత వచ్చేది తెలుసు. అక్కడ వార్డెన్ 3 టన్నుల రైస్ వస్తే ఒక టన్ను వచ్చినట్టు మాత్రం ఎంట్రీ చేసి మానిప్యులేట్ చేస్తున్నారు. మొత్తం 19 టన్నుల రైస్ దుర్వినియోగమైనట్టు లెక్క తేలింది. ఇది పబ్లిగ్గా అందరికీ తెలిసిన ఫ్రాడ్. రోజుకు ఒక్కొక్క విద్యార్థికి రూ. 3.33పైసల విలువచేసే 600 గ్రాముల రైస్, దాల్, వెజిటెబుల్స్ మొదలైనవి ఇస్యూ చేయవలసి వుంటుంది. వాళ్లు మంత్లీ ఎక్స్‌పెండించర్ స్టేట్‌మెంట్ పంపవలసివుండగా అది పంపక ఫ్రాడ్ చేశారు. అయితే ఆ ఇద్దరు వార్డెన్స్‌ను తిరిగి రీఇన్‌స్టేట్ చేయడం జరిగింది. అందులో ఒకాయనకు గ్రేడ్-1 వార్డెన్‌గా ప్రమోషన్ కూడా ఇచ్చారు. ఇలా చాలా చోట్ల అవకతవకలు జరుగుతున్నాయి. కోట్లాది రూపాయల అవినీతి జరుగుతున్నది. డెయిలీ ఇష్యూకు సంబంధించిన ఎక్స్‌పెండిచర్ స్టేట్‌మెంట్ మొదలైన రికార్డ్స్ తనిఖీచేయని పరిస్థితి ఉంది. పట్టుబడిన వార్డెన్ బయటపడాలంటే ఒక 50 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఉద్యోగంలో తిరిగి చేరి లక్ష రూపాయల అవినీతికి పాలుపడే అవకాశం ఉంది. అందువల్ల ఈ విషయంలో ఏమి చర్య తీసుకొన్నారో తెలియజేయాలి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— అధ్యక్షా ! గౌరవ సభ్యులు కనిగిరి విషయం స్పెసిఫిక్‌గా చెప్పారు. అక్కడి వార్డెన్స్‌ను సస్పెండ్ చేశారని కూడా చెప్పారు. కాబట్టి మా డిపార్ట్‌మెంట్‌ద్వారా సమాచారాన్ని సేకరించి కఠినమైన చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను. ఎక్కడ అవకతవకలు జరిగినా చర్యలు తీసుకొంటాము.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :— అధ్యక్షా ! సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌కు ప్రభుత్వం ద్వారా సప్లయిచేసే బియ్యం, పప్పులు నాసిరకంగా వుంటున్నాయని, వాటిలో రాళ్లు, చెత్త చెదారం వుంటున్నదని అనేకసార్లు పేపర్లలో వచ్చింది. ఇక రెండవ విషయం ఏమిటంటే ప్రతి హాస్టల్లో అధికారులు దాదాపు 40 నుంచి 50 శాతం వరకు సరకులు దుర్వినియోగం చేస్తున్నారు. హైదరాబాదు మలక్‌పేటలోని డెఫ్ అండ్ డంబ్ విద్యార్థులు హాస్టలు విషయం పత్రికలలో వచ్చింది. ఆ విద్యార్థులు స్ట్రయిక్ చేస్తే హాస్టలు నుంచి బయటకు పంపారు. అనేక చోట్ల అధికారులకు పిల్లలు ఉద్యమాలుగనుక చేస్తే భోజనం దగ్గర హింసిస్తున్నారు. ఇది ఇలా వుండగా గత నాలుగు సంవత్సరాలుగా

ఏ. సి. బి. వారిచే హాస్టల్స్ తనిఖీ చేయించడం జరిగిందని ప్రభుత్వం అంటున్నది. ఆ ఎంక్వయిరీలలో ఎంతమందిని పట్టుకొన్నారు ? ఎంతమేరకు దుర్వినియోగం జరిగింది ? ఎంతమంది మీద చర్య తీసుకొన్నారో చెప్పాలి. 1987-88 విషయం మాత్రం చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలోని హాస్టల్స్‌లో 50 శాతం డబ్బు దుర్వినియోగమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉదాహరణకు వరంగల్ జిల్లాలోని స్టే నియోజకవర్గంలోగల వరదగిరి మండలంలో వున్న పరిస్థితి గురించి ఉత్తరాలు వ్రాశాను, కాని ఇంతవరకూ అతనిని సస్పెండ్ చేయలేదు. గత నాలుగు సంవత్సరాలుగా అంటే 1985 నుంచి ఎన్నిచోట్ల ఏ.సి.బి. రెయిడ్స్ జరిగాయి, ఎంత మందిని పట్టుకొన్నారు, ఎంత దుర్వినియోగం జరిగింది, ఎంత మందిపై చర్యతీసుకొన్నారు మొదలైన వివరాలు తెలియజేస్తారా ?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—అధ్యక్షా! ఇది సిద్ధాంత ఉ. 8-50. పరంగా చెప్పవలసిన విషయం. కేవలం అంకెలతో కాకుండా ప్రభుత్వ విధానంగా చెప్పడం ధర్మంగా భావిస్తూ మీద్వారా మనవి చేస్తున్నాను. ఈ పర్చేజింగ్ విధానాన్ని తీసివేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. వారికి కో-ఆపరేటివ్ స్టోర్స్ నుంచి కావలసిన సరుకులను ఇవ్వడం తప్ప నగదు పూర్వకంగా ఇచ్చి పర్చేజ్ చేసే అధికారాన్ని తీసివేయడం జరుగుతున్నది. నగదు పూర్వకంగా ఇచ్చి పర్చేజ్‌చేసే అధికారం ఇవ్వడం వల్ల ఈ విధమైన దుర్వ్యాపారం జరుగుతున్నదని ప్రభుత్వం గుర్తించినది. రెండవది-ఎక్కడి కక్కడ ఆ హాస్టల్‌లోనే కమిటీని వేయడంజరిగింది. ఆ హాస్టల్ నిర్వహణాధికారి, తల్లిదండ్రులకు సంబంధించిన ఒక వ్యక్తి అక్కడ హాస్టల్లో పై తరగతిలో ఉన్న అర్హతతో కూడిన ఒక విద్యార్థిని-ముగ్గురితో కమిటీని వేయడం జరిగింది. అర్హత ఉన్న విద్యార్థి-ఫస్టుక్లాసు మార్కులు వస్తున్న వ్యక్తిని, సత్ప్రవర్తన కలిగిన విద్యార్థిని, విద్యార్థుల తలిదండ్రులను ఎందుకు పెట్టామంటే, వారి సంగతి చూసుకుంటారని, ఇలా హాస్టల్ నిర్వహణాధికారితో ముగ్గురితో కమిటీ వేయడానికి ఆల్‌రెడీ ప్రభుత్వం నిర్ణయం చేసింది.

శ్రీ వి. శ్రీరాములు :— మండల జిల్లా అధ్యక్షులు కూడా ఆ కమిటీలో ఉన్న విషయం వాస్తవమా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— వారు మండల్ లెవెల్ కమిటీలో ఉన్నారు. మండల అధ్యక్షులు అక్కడ ఉండేవారు కాబట్టి, ప్రజాప్రతినిధులు కాబట్టి, హాస్టల్‌ను నిర్వహించుకోవాలని, వారి అనుమతితో జరగాలని నిర్ణయించడం జరిగింది. ఈ దుర్‌విధానాన్ని ప్రభుత్వం తీసివేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— ఏ. సి. బి. రెయిడ్స్‌లో ఎంతమందిని గుర్తించారు ?............

మిస్టర్ స్పీకర్ :— ఆ డిటయిల్స్ అన్నీ సభముందు పెట్టండి !

శ్రీ ఎన్. టి. రామారావు :— ఆ చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :— గౌరవ ముఖ్యమంత్రిగా ఒక పాలసీ చెప్పారు సంతోషకరమైన విషయం. ఇకనైనా ఇలా జరగకుండ చూడడం భావ్యంగా ఉంటుంది. 63 మందిని సస్పెండ్ చేశామన్నారు. వీ ఏ ఏ జిల్లాలవారు ? అందులో కరీంనగర్ జిల్లావారు ఎంతమంది ఉన్నారు వారిపై ఎలాంటి చర్య తీసుకున్నారు ?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— అధ్యక్షా ! విజయనగరం నుం ఒక వ్యక్తి, వెస్టు గోదావరి నుండి 4, కృష్ణా నుండి 2, గుంటూరు నుండి 3 నెల్లూరు నుండి 1, ప్రకాశం నుంచి 17, అనంతపూర్ నుండి 3, కర్నూల నుంచి 2, హైదరాబాదు నుండి 9, రంగారెడ్డి నుండి 1, మెదక్ నుండి 2 నిజామాబాదు నుండి 2, నల్లగొండ నుండి 3, అదే విధంగా మహబూబ్‌నగర్ నుండి 2, వరంగల్లు నుండి 2, ఖమ్మం నుండి 3, కరీంనగర్ నుండి 4 మొత్తం 63 మందిని సస్పెండ్ చేయడం జరిగింది.

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాద్) :— అధ్యక్షా ! ఆదిలాబాదుల బెల్లంపల్లిలో ఎస్.సి. బాలికల హాస్టల్‌లో పనిచేస్తున్న మ్యాట్రిన్-సరోజిని అనే ఆమె విద్యార్థినులను సినిమాలను చూపడానికి డబ్బు ప్రలోభపెట్టి వ్యభిచారం చేయించే విషయం తమ దృష్టికి వచ్చిందా ? చాలా ముఖ్యమైన విషయం, ప్రజలు ఆందోళనగా ఉన్నారు. దీనిపై చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— అందరికీ అవమానకరమైన విషయం హౌసు కమిటీ వేసి నిజానిజాలు తేల్చండి....వ్యభిచారం చేయడం ఇంత మించి ఘోరమైన తప్పిదం లేదు. హౌసు కమిటీ వేయండి ?

మిస్టర్ స్పీకర్ :— ఓ. కే.........

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :— హౌసు కమిటీ ఎందుకండీ అక్కడి అధికారితో శిక్షించవచ్చు కదా ? ........

శ్రీ ఎన్. టి రామారావు :— డబ్బు విలువ కాదు......మన గౌరవాని సంబంధించిన విషయం.

Mr. Speaker :— Hon'ble Chief Minister has considered t enormity or the seriousness of the situation and he is kind enough have a House Committee.

ప్రశ్న నెం. 202(*10405) వాయిదా వేయబడినది.

## ఖమ్మం జిల్లాలో అనుసూచిత ప్రాంతాలలోని ప్రభుత్వ భూముల నుండి హరిజనులను బేదఖలు చేయుట

203—

*10849-సర్వశ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), మహమ్మద్ రజబ్ అలీ (నర్సాపూర్), సి. విఠల్‌రెడ్డి, జి. మల్లేష్, ఎం. బి. చౌహాన్ (దేవరకొండ) :—రెవిన్యూశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఖమ్మం జిల్లాలో అనుసూచిత ప్రాంతాలలోని ప్రభుత్వ భూముల నుండి పేద హరిజనులను బేదఖలు చేయుటానికై రెవిన్యూ అధికారులు 6 మరియు 7 సెం. ల నోటీసులను జారీచేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వరుసగా గత 5 సంవత్సరాల నుండి ఆ భూములను సాగు చేసుకొంటున్న హరిజనుల విషయంలో అట్టి బేదఖళ్ళను ప్రభుత్వం ఆపుచేస్తుందా?

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ డి. వీరయ్యచౌదరి) :—(అ) ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న అనర్హులైన హరిజనులకు మాత్రమే 1905 ఆంధ్రప్రదేశ్ భూ అతిక్రమణ చట్టంలోని 7, 6 సెక్షన్ల క్రింద నోటీసులను అందజేయడం జరిగింది.

(ఆ) 1969 నాటికి భూములను ఆక్రమణ చేసుని అర్హులైన హరిజనులను ఖాళీ చేయించకుండా వుండడానికి ఏ సదుపాయము లేదు.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి :—అధ్యక్షా, ఇందులో అనర్హులైన హరిజనులు ఎంత మంది ఉన్నారు. అందులో సేద్యం చేసే అనర్హులను తొలగిస్తున్నామని చెప్పారు? అనర్హులు ఎంతమంది ఉన్నారు? అర్హులైన వారికి నోటీసులు ఇచ్చారు కదా. ఆ నోటీసు ఇచ్చిన సందర్భంలో వివరాలు దయచేసి మంత్రిగారు చెప్పుతారా?

శ్రీ డి. వీరయ్యచౌదరి :—అనర్హులుగా నలుగురని భావించడం జరిగింది. పూనపాక మండలంలో ఇద్దరు, కూనవరం మండలంలో ఇద్దరిని గుర్తించడం జరిగింది.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి :—అర్హులైన వారు ఎంత మంది ఉన్నారు?

శ్రీ డి. వీరయ్యచౌదరి :—మిగతావారు అర్హులైన వారు.

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి :—6-7 క్రింద నోటీసులు ఎందుకు ఇచ్చారు? వారికి కూడా ఇచ్చారు. అర్హులైన వారికి, అనర్హులైన వారికి ఇచ్చారు. వీరిని బేదఖలు చేయుడానికి ప్రభుత్వం పూనుకున్నది. అర్హులైన వారికి నోటీసులు ఇవ్వవలసిన అవసరం లేదు కదా? ఎందుకు ఇచ్చారు? డబ్బులు రాబట్టడానికి, అవినీతి పద్ధతులు అనుసరించడానికి ఇచ్చారు. కాబట్టి, నోటీసులు ఇచ్చిన వారికి వ్యతిరేకంగా ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ డి. వీరయ్యచౌదరి :—ఒకవేళ అర్హులైన వారికి నోటీసులు ఇచ్చినా వారిని అక్కడనుండి తొలగించడం జరగదు. చట్ట ప్రకారం అనర్హులైన వారిని తొలగిస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ మహ్మద్ రజబలి :—అధ్యక్షా. 1905 చట్టం, ఇది సుదా్రసు వారు తయారు చేసిన చట్టం. తమకు తెలుసు, అభ్యంతరం లేనటువంటి, నిషిద్ధ జాబితాలో లేనటువంటి భూములను, భూమిలేనటువంటి నిరుపేదలు సాగు చేస్తున్నారు. అనేక వ్యయ ప్రయాసలకు లోనై, డబ్బు దసకం ఖర్చు చేసి, ఆ భూమిని సాగుకు యోగ్యం చేసి 5 ఎకరాలు లోపు ఉన్న రైతులు ఎవరు అయితే ఉన్నారో వారికి వారి మీద మీ చూపు పడ్డట్లు అర్థమవుతున్నది. వారు దీని ద్వారా వారి లైవ్లీహుడ్ చేసుకున్నారు. భూములను బాగు చేసుకున్నారు. ఆ భూమి లేకుండా వారికి జీవనోపాధిలేదు. అలాంటి వారిపై యీ కాలదోషం పట్టిన 1905 చట్టాన్ని ప్రయోగించడం, 6, 7 సెక్షన్లు పెట్టి వారిని కఠోరంగా మెడకాయలు కొయడం న్యాయమా? ఇప్పుడు మంత్రి గారు చెప్పారు-కన్‌సిడర్ చేస్తామన్నారు. 1905 చట్టాన్ని ఎమెంటు చేయాలి. తమకు తెలియంది కాదు. తెలంగాణా ప్రాంతం-ఖమ్మం జిల్లాలో బన్‌జరాయి, పోరంబోకు, కారిజు, ఇవన్నీ నిషిద్ధ జాబితాలో లేనటువంటి భూమి. అర్హులైన వారికి ఎసైన్ చేయాలి. మా అనుమతి లేకుండా సాగుచేస్తున్నారని, నిర్దాక్షిణ్యంగా 6, 7 సెక్షన్ల కింద బేదఖలు చేయడం అంత మంచిది కాదు. కొంతమంది అధికారులు నిర్దాక్షిణ్యంగా వారిని బేదికులు చేస్తున్నారు. వీరిపై చర్య తీసుకుని, రైతులను కాపాడడానికి, 1905 చట్టానికి ఎమెండుమెంటు తెచ్చే ఏదైనా చర్య తీసుకుంటారా ? 1905 కాలదోషం పట్టిన చట్టం ఎందుకు ? బ్రిటిష్ టైమ్‌లోనిది-ఎందుకు యీ చట్టం ?

మిష్టర్ స్పీకర్ :— లాండు లెస్ పూర్‌కు ఇవ్వవలసి ఉంటుంది కదా ? ....

శ్రీ మహ్మద్ రజబలి :— ఆ విషయాన్ని మంత్రిగారు చెప్పితే బాగుంటుంది.

ఉ. 9.00 శ్రీ డి. వీరయ్య చౌదరి: — అధ్యక్షా, ముఖ్యగా ఈ చట్టం షెడ్యూల్ ట్రైబ్స్ ప్రొటెక్షన్ కొరకు ఏర్పాటు చేయబడిన చట్టం, చట్టం ప్రకారం ఆ ట్రైబ్స్ తప్ప వేరొకరు వుండకూడదు అనే వుద్దేశంతో మొదట్లో రూపొందించిన తరువాత, కొన్ని జీవోలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్పు చేస్తూ వచ్చింది. ట్రైబల్స్‌తోబాటు పేద వర్గాలు అయిన హరిజనులకు, గిరిజనులకు కూడా అవకాశం కల్పించాలనే వుద్దేశంతో 1969 నాటికి అక్కడ ఎవరయితే సాగు చేస్తూ వున్నారో, అటువంటి వారికి అవకాశం కల్పించాలని తదుపరి జీవోలలో మోడిఫికేషన్ తేవడం జరిగింది. అంతే తప్ప గిరిజనేతరులకు దరిమిలా ఎప్పటికప్పుడు క్రొత్త ఆక్రమణదారులకు అవకాశం కల్పించడానికి దీనికి అవకాశం లేదు. ట్రైబల్స్ రక్షణ కోసం జీవోలను మాడిఫై చేస్తూ రావడం జరిగింది.

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ :—మంత్రిగారు అపార్థానికి తావు యిచ్చారు తమకు తెలియుంది కాదు. 1905 భూముల విషయంలో నిరుపేదలకు రక్షణ కల్పించాలి. షెడ్యూల్డు ప్రాంతంలో ట్రైబల్స్‌ను కాపాడే యాక్టు అని నిర్వచించడం సుదార్థం కాదు. దానికి, దీనికి సంబంధం లేదు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—7-10-1969 లో షెడ్యూల్డు ప్రాంతంలో గిరిజనేతరులకు పట్టాలు నిషేధించారు. తరువాత 1970 లో కొంత మాడిఫికేషన్ చేశారు. 1974 లో మరలా మాడిఫికేషన్ చేసి హరిజనులకు కూడా అవకాశం కలుగజేయుడం జరిగింది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—అధ్యక్షా, 1970 యాక్టును నేను క్వశ్చన్ చేయుడం లేదు. ఏ విధంగా కాపాడతారో, కాపాడి రక్షణ కల్పించండి. 1905 మద్రాస్ ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్టు క్రింద అధికార దుర్వినియోగం చేస్తున్నారు. దీన్ని మన తెలుగుదేశం గవర్నమెంటు ఎందుకు వుంచిందో అర్థం కాదు. సరిగ్గా దీని పైన మనస్సు లగ్నం చేస్తే కలెక్టర్లు పాటించేవాడు. ఇది వుండవలసిన యాక్టు కాదు. షెడ్యూల్డు జాతి వారిని కాపాడి, వారి రక్షణ కోసం యింత చేయుడం అనేది అర్థం లేనిమాట. తమకు తెలియని విషయం కాదు. 1905 చట్టం ప్రకారం నిర్వచనం చేయకూడదు అని యిప్పటికైనా స్పష్టంగా చెప్పాలి. ఈ యొక్క నిరుపేద రైతులను ఏ విధంగా ప్రొటెక్టు చేస్తారు?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—నిరుపేదలైన హరిజనులను కూడా ప్రొటెక్టు చేయుడం కోసం 1974 సంవత్సరం జీవోలో స్పెసిఫై చేయడం జరిగింది. జీవో యం యస్ నెం. 41 తేది 12-1-71 లో వున్న రక్షణ భూములను నిరుపేద హరిజనులకు యిచ్చింది. అయితే వారు 1969 నాటికి భూమిని అనుభవించుతూ వుండాలని స్పెసిఫై చేయుడం జరిగింది. అటువంటి వారిని తొలగించే ప్రయత్నం లేదు.

మిష్టర్ స్పీకర్ :—హరిజనులే కాకుండా వేరే పేద రైతులకు కూడా యివ్వాలనే విషయంలో వివరించండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—తనకు వున్న పట్టా భూమికాని, ఆక్రమణలో వున్న భూమి కాని 5 ఎకరాలకు మించకుండా మెట్ట, రెండు ఎకరాలకు మించకుండా మాగాణి 1969 నాటికి వుండాలనే నిబంధన దానిలో వుంది.

శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం) :—అధ్యక్షా, జీవో యం ఎస్ నెం. 41 ద్వారా 5 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనంలో వుంటే హరిజనులను, గిరిజనులను తొలగించకూడదని వుంది. కాని ఖమ్మం జిల్లాలో కొంతమంది స్పెషల్ డెప్యూటీ కలెక్టర్లను వేశారు. వారు విపరీతంగా నోటీసులు యివ్వడం, హెరాస్ చేయుడం, గిరిజనులను నా యిబ్బందులపాలు చేయడం జరుగుతోంది. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువచ్చాము. స్పెసిఫిక్‌గా ఖమ్మం జిల్లాలో యిటువంటి ఘోరాలు జరుగుతున్నాయి. వెంటనే అరికట్టే విధంగా చర్య తీసుకుంటారా? ఈ విషయంలో కలెక్టరుకు ఆదేశాలు యిస్తారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ఇప్పుడు ఖమ్మం జిల్లాలో అర్హత లేని వారు ఈ యొక్క భూములను అక్రమించుకొని అనుభవిస్తున్నారు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—అధ్యక్షా, అటువంటి వారిని రక్షించాలనే వుద్దేశం మాకు లేదు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—నన్ను పూర్తిగా జవాబు చెప్పనివ్వండి. అర్హత లేని వారు ఎవరయితే ఎంజాయ్ చేస్తున్నారో వారినుండి భూమిని తొలగించాలి అనేది ప్రభుత్వం యొక్క వుద్దేశం. అర్హతగలవారి నుండి భూమి తీసుకోవాలి అనే వుద్దేశం ప్రభుత్వానికి లేదు. అటువంటి వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఖమ్మం జిల్లా కలెక్టరుకు ఆదేశాలు కూడా యివ్వడం జరుగుతుంది.

శ్రీ వి. వెంకటరెడ్డి (కంభం) :—అధ్యక్షా, రైతులు పది మంది పిల్లలు వుండి, స్వంతంగా అడవిని కొట్టి అక్కడ వ్యవసాయం చేసుకుంటూ వుంటే, 5 ఎకరాల భూమిని మాత్రమే వారికి వుంచి, మిగతా భూమిని లాగి వేసే పద్ధతి ఖమ్మం జిల్లాలో జరుగుతున్నది. భద్రాచలం ఏరియాలో అనేకమంది రైతులను బేదఖలు చేయించి వారిని హెరాస్ చేయడం అనేది నిత్యం జరుగుతూ వుంది. దాన్ని ఏమైనా మాడిఫైచేయించి నేరుగా అడవి భూమిని కొట్టి వ్యవసాయం చేసే పేద రైతులకు, వారి భూమిని వారికే వుంచే విధంగా ఆలోచిస్తారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—దీనికి సంబంధించి, ట్రైబల్స్‌కు సంబంధించి సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్ వారు ఎక్కువగా చూస్తూ వుంటారు. మాడిఫికేషన్స్‌కు సంబంధించి వారు ఆలోచన చేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలుపుతున్నాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, అర్హులైన వారికి కూడా నోటీసులు యిచ్చారు. అనర్హులకూ నోటీసులు యిచ్చారు బేదఖలు కావడం కోసం. ఎంత మంది అనర్హులకు యిచ్చారనే వివరాలు చెబుతారా ? మండల రెవిన్యూ అధికారులు డబ్బు గుంజడం కోసం అర్హులైన వారికి కూడా యిస్తున్నమాట నిజమా ?

మిష్టర్ స్పీకర్:—ఈ ప్రశ్న గురించి ఫర్‌ధర్‌గా ఆర్గ్యూమెంట్స్ వద్దు. క్వశ్చన్ అవర్ కూడా సరిపోదు. ఏమైన వుంటే రెక్టిఫై చేయడం జరుగుతుంది.

## రాష్ట్రంలో సంచార బస్ పాస్ యూనిట్లు

204—

*8513–సర్వశ్రీ టి. భద్రయ్య (పాలకొండ), ఎం. వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం), ఎస్. ప్రభాకర్‌రావు (నరసన్నపేట) :— రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో సంచార బస్ పాస్ యూనిట్లను ప్రవేశపెట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినట్లయితే, అవి పనిచేయుచున్న పట్టణముల పేర్లేవి?

రవాణా శాఖా మంత్రి (శ్రీ టి. సుబ్బారావు) :— (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ యం. వి. కృష్ణారావు :— అధ్యక్షా! మొబైల్ బస్ పాస్ యూనిట్ల వల్ల, బస్సు పాస్‌లను యిష్యూ చేసే విషయంలో పబ్లిక్‌కు చాలా కన్వీనియెంట్‌గా వుంటుంది, కాబట్టి ఈ విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందా? లేకపోతే పెద్ద పెద్ద టౌన్స్‌లో నంబర్ ఆఫ్ కౌంటర్స్‌ను ఏర్పాటు చేయడానికి ఏదయినా ప్రపోజల్ వుందా? ఓపెన్ చేసినట్లయితే ఏఏ టౌన్స్‌లో ఓపెన్ చేశారు?

శ్రీ టి. సుబ్బారావు :— అధ్యక్షా! టెంపరరీ కౌంటర్లు ఓపెన్ చేసినవి ఇంతకుముందే వున్నాయి. 14 కౌంటర్లు వున్నాయి. ఇంకా ఏవయినా అవసరమైతే, వారు చెబితే తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ వి. శ్రీరాములు :— ముందు 'లేదు' అన్నారు.

శ్రీ టి. సుబ్బారావు :— మొబైల్ బస్సులు లేవు.

మిస్టర్ స్పీకర్ :— ప్రశ్నకు సమాధానం చెప్పడం జరిగింది.

శ్రీ టి. సుబ్బారావు :— మొబైల్ బస్సుల ద్వారా బస్సు పాసులను సప్లయ్ చేయడం లేదు.

శ్రీ వి. శ్రీరాములు :— పట్టణాల్లో ఇప్పటికైనా ఎందుకు అవకాశం యివ్వరు?

శ్రీ టి. సుబ్బారావు :— ఆ విషయం పరిశీలిస్తాను.

శ్రీ యస్. వెంకటయ్య (కొడంగల్) :— అధ్యక్షా! 12 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అటువంటి పాసులను యిష్యూ చేయడానికి ఎటువంటి ఏర్పాట్లు ఆర్. టి. సి. ద్వారా జరుగలేదు. కొన్ని బస్సు డిపోలు వున్న దగ్గర మాత్రం చేశారు. మిగతా చోట్ల యివ్వడం లేదు. ప్రతి కంట్రోలు పాయింట్ మీదా చిన్న పిల్లలకు పాసులు యివ్వడానికి ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ టి. సుబ్బారావు :— అధ్యక్షా! చిన్న పిల్లలకు బస్ పాస్‌లు లేనే లేవు. 12 సంవత్సరాల పైబడిన వారికి ఉన్నా కూడా, కొన్ని రోజులు కంట్రోల్ పాయింట్స్ పెట్టడం జరిగింది. నెలకు ఒకసారో, రెండు సార్లో ఉ. 9-10

ఉండి, పాస్‌లు ఇవ్వడం ఉంది. కావలసిన వివరాలున్నాయి. ఎక్కడ ఇస్తున్నారనేది పత్రికలలో పబ్లిసిటీ చేస్తున్నారు. ఇంకా ఎక్కడయినా కావాలంటే వాటిని కూడా పరిశీలించి పెట్టే ప్రయత్నం చేస్తాము.

డా॥ అల్లాడి పి. రాజకుమార్ (సికిందరాబాద్) :— 12 సంవత్సరాల పై బడిన వారికి పాస్‌లు ఇస్తున్నారు. సుమారు 5 లేదా 10 స్కూల్స్ లేక కాలేజీలు ఒక పరిధిలో ఉంటే పాస్‌లను రెన్యూ చేసుకోవడానికి ఒక మొబైల్ యూనిట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. పిల్లలు ఒక రోజో రెండు రోజులో స్కూల్ మానేసి రెన్యూవల్ కోసం అవస్థ పడుతున్నారు. ఆ కాలేజీల వద్దా లేదా స్కూల్స్ వద్దా మొబైల్ యూనిట్స్‌ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా ?

శ్రీ టి. సుబ్బారావు :— వారు సూచించినట్లు కొన్ని కాలేజీలకు, స్కూల్స్‌కి ఉన్నాయి. ఆ లిస్టు ఉంది. చదవమంటే చదువుతాను. ఎక్కడయినా ప్రత్యేకంగా కావాలని వారు తెలియచేస్తే ఆ ప్రాంతాలలో కౌంటర్స్ పెట్టడానికి, నెలకు 1 లేదా 2 రోజులు పని చేయించడానికి పరిశీలించి, చేయడం జరుగుతుంది.

డా॥ అల్లాడి పి. రాజకుమార్ :— సికింద్రాబాదులో 10, 15 మిషనరీ స్కూల్స్ ఒకే చోట ఉన్నాయి.

శ్రీ టి. సుబ్బారావు :— సభ్యులు తెలియచేస్తే అవసరాన్ని బట్టి చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ బి. పండరి (జుక్కల్) :— ఫిజికల్లీ హాండీకాప్డ్ వారికి బస్ సీట్లలో ఫ్రంట్ సీట్లు రిజర్వ్ చేసే ప్రతిపాదన ఏదయినా కార్పొరేషన్ వద్ద ఉందా?

శ్రీ టి. సుబ్బారావు :— అటువంటి ప్రతిపాదన లేదు. పరిశీలించి న్యాయం అనుకుంటే చేస్తాము.

మిస్టర్ స్పీకర్ :— పరిశీలించడం ఎందుకండీ? అటువంటి దానికి తప్పకుండా చేస్తామని చెప్పండి.

## ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి భవనాలు

205—

*7545—సర్వశ్రీ పి. రామయ్య (నిడుమోలు), ఎ. లక్ష్మీనారాయణ (మిర్యాలగూడ), జె. వెంకయ్య (అల్లూరు), ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :— విద్యా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి భవనాల నిర్మాణానికై ఏవైనా ప్లానులు రూపొందించారా?

(ఆ) అయినచో, విశ్వవిద్యాలయాన్ని ఎప్పటికి దాని స్వంత భవనాలలోకి తరలించే అవకాశం కలదు?

విద్యాశాఖా మంత్రి (శ్రీమతి వై. సీతాదేవి) :— (అ) అవునండీ.

(ఆ) సుమారు రెండు సంవత్సరాలు పట్టవచ్చు.

## వ్యర్థ పదార్థాలను వదులుతున్నందువల్ల గోదావరి జలాలు కలుషితమగుట

206—

*10073-(వై)—సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు (అముదాలవలస), టి. సీతారాం (హరిశ్చంద్రపురం), శ్రీమతి వి. సరోజ (టెక్కలి), శ్రీమతి రజనారమణి (విశాఖపట్నం-2) :— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) వరంగల్ జిల్లాలోని ఎ. పి. రేయాన్స్, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం పేపర్ బోర్డ్సు, కరీంనగర్ జిల్లాలోని ఎన్. టి. పి. సి. ఎరువుల కర్మాగారం విడుదల చేస్తున్న వ్యర్థ పదార్థాల వలన గోదావరి నీరు కలుషితమైన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని నివారించుటకై తీసుకున్న చర్యలెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ ఎం. రాజయ్య) :— (అ) అవునండీ. వాటివల్ల రంగు మాత్రమే మారుతున్నది.

(ఆ) మెసర్సు ఆంధ్రప్రదేశ్ రేయాన్స్‌వారు, మెసర్సు భద్రాచలం పేపరు బోర్డ్సు వారు వ్యర్థ పదార్థాలను శుద్ధి చేసే ప్లాంట్లను నెలకొల్పారు. ఈ ప్లాంట్లు ఆంధ్రప్రదేశ్ కాలుష్యాల నియంత్రణ మండలి నిర్దిష్టపరచిన ప్రమాణాల మేరకు వ్యర్థ పదార్థాలను శుద్ధి చేస్తాయి. అయితే రంగు మాత్రం అలాగే ఉంటున్నది. దీని ఫలితంగా, అవి గోదావరి నదిలో కలిసినపుడు, సుమారు మూడు, నాలుగు కిలో మీటర్ల మేర నదిలో నీరు అదే రంగులో ఉంటున్నది.

మెసర్సు భద్రాచలం పేపరు బోర్డువారు ఎక్కువ రంగు గల కాలుష్యాలను 29 ఎకరాల తమ స్వంత పొలంలోకి వదలి చెట్లు పెంచుతున్నారు. అయితే, లేత రంగులుగల వ్యర్థ పదార్థాలు నదిలోకి వదులుతారు. దీనివల్ల నదిలోని నీరు కొంత దూరం వరకు అదే రంగు కలిగి ఉంటుంది.

మెసర్సు ఆంధ్రప్రదేశ్ రేయాన్స్‌వారు, కూరగాయలు పెంచడం కోసం కాలుష్యాలను ఉపయోగించుకునేందుకు భూమి సేకరించడానికి చర్యలు తీసుకుంటున్నారు.

మెసర్సు నేషనల్ థర్మల్ పవరు కార్పొరేషనుకు వ్యర్థ పదార్థాలను శుద్ధిచేసే ఆధునికమైన ప్లాంటు ఉంది. అది సంతృప్తికరంగా పని చేస్తున్నది. ఆ ప్లాంటు పని చేయనపుడు, కాలుష్య సమస్యలు ఏర్పడతాయి. కాలుష్యాలను మరింత శుద్ధి చేసే పరికరాలను వారు ఇపుడు ఏర్పాటు చేస్తున్నారు. మెసర్సు ఫెర్టిలైజర్సు కార్పొరేషను ఆఫ్ ఇండియా వారికి వ్యర్థ పదార్థాలను శుద్ధిచేసే ప్లాంటు ఉంది. దీనిని ఆధునికం చేయాల్సిన అవసరముంది. వారు అందుకోసం చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— అధ్యక్షా ! ఈ కాలుష్య పదార్థాలు ఒక్క గోదావరి ప్రాంతంలోనే కాదు. రివర్ బెడ్ గల వాటి ప్రక్కన గల ఇండస్ట్రీల వల్ల కాలుష్యం నదీ జలాలలోకి రావడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రతిసారి ఈ శాసన సభలో ప్రభుత్వం తరఫున వారు "పరికరాలు నెలకొల్పబోతున్నాము, చర్యలు తీసుకోవడం జరుగుతుంది." అన్న సమాధానమే వస్తున్నది. 1983లో ప్రశ్న వేశాను. అప్పుడు కూడా దీనిని ఇన్‌స్టాల్ చేసి, కాలుష్య నివారణ చేస్తామని సభలో హామీ ఇచ్చారు. ఇంతవరకూ అదేమాట చెబుతున్నారు. కనుక స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. స్ట్రిక్ట్‌గా యాక్షన్ తీసుకోకపోతే కష్టం. ప్రజా జీవితానికి సంబంధించిన విషయం. ప్రభుత్వం స్ట్రిక్ట్‌గా చర్య తీసుకున్నట్లు పత్రికలలో వస్తోంది. కానీ ప్లాంట్స్‌లో నిరోధించే యంత్రాలను పెట్టడం లేదు. కనుక ఈ నాలుగు పరిశ్రమలలోనే కాకుండా రాష్ట్రంలో అన్ని చోట్ల కూడా ఈ కాలుష్య పదార్థాలను తొలగించడానికి చట్టబద్ధమైన చర్యలు ఏమయినా తీసుకున్నారా ? లేకపోతే తీసుకోడానికి ఏమయినా ప్రతిపాదనలున్నాయా ?

శ్రీ ఎం. రాజయ్య :— కాలుష్య పదార్థాలను అలాగే వదిలేయడానికి వీలులేదు. ఏ కాలుష్యం అయినా శుద్ధి చేసే అవసరం ఉంది. ఫిల్టర్ బెడ్స్ నుంచి మాత్రమే అవి పోవాలి. ఇప్పుడే చెప్పాను. ఈ నాలుగు కంపెనీలకు ఎఫ్లుయెన్స్ ట్రీట్‌మెంట్స్ ప్లాంట్స్ ఖచ్చితంగా ఉన్నాయి. వాటి ద్వారా శుద్ధి చేస్తున్నారు. కలర్‌ని మాత్రం మార్చలేకపోతున్నారు. ఆ కలర్ నదిలో కలుస్తుంది. మెకానికల్ ఫెయిల్యూర్స్ వల్ల ప్లాంట్స్ అప్పుడప్పుడూ పనిచేయక నదిలో కలవడం జరుగుతుంది. దాని కోసం పొల్యూషన్ కంట్రోలు బోర్డు వారు చాలా కేసులు బుక్ చేశారు. వాటిలో 40 కేసులు హైకోర్టులో పెండింగులో ఉన్నాయి. నాలుగు కేసులను డిసైడ్ చేశారు. హైకోర్టు వారు ఇటీవల వారికి ఒక ఆదేశం కూడా ఇచ్చారు. వ్యర్థ పదార్థాలను వారు ప్లాంట్స్ లేనప్పుడు, ఐ. డి. పి. ఎల్ వరకూ ట్యాంకర్స్ ద్వారా తెచ్చి అక్కడ వదలాలి అని కూడా చెప్పారు. 300 కేసులలో ఆయా కంపెనీలకు నోటీసు ఇచ్చారు. దానిని పురస్కరించుకొని 1[illegible] కంపెనీల వారు దీనిని మెయిన్ పైప్‌లైన్‌లో డ్రయినేజి పైప్‌లైన్ ద్వారా వదలాలని ఆదేశించారు. ఆ ప్రకారం ట్యాంకర్స్‌లోకి తీసికెళ్ళి, కె. పైప్‌కి— కూకట్‌పల్లి మెయిన్ పైప్‌లోకి వదలడం జరుగుతుంది. దీనిని అరికట్టడాని

అన్ని రకాలుగా ప్రభుత్వం చర్య తీసుకుంటున్నది. ఏ రకంగానూ సహించేది లేదు. ఎవరైనా కాలుష్య నిరోధక నియమాలను పాటించకపోతే తగిన చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా ! ఈ విషయంలో గౌరవ సభ్యులకు ఒక విషయం తెలియచేయాల్సిన అవసరం ఉంది. లిక్కర్స్ ఇండియా ఉంది.... 9.20

శ్రీ వి. శ్రీరాములు :— ఒక విషయం మనవి చేస్తాను. భోపాల్ గ్యాస్ వంటి సయొనైడ్ గ్యాస్ పటాన్‌చెరువు నుంచి వస్తుంది....

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారిని చెప్పనివ్వండి.

శ్రీ ఎన్. టి. రామారావు :— తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కల్మషాన్ని నివారించే విధానాలు ఏ రకంగా తీసుకోబడినాయో గౌరవ సభ్యులకు తెలుసు. ప్రత్యేకంగా పూర్తిగా అధికారాలు వినియోగించి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు తీసుకునే చర్యలకు సంబంధించి, ఆ చట్టం ప్రకారం తీసుకునే చర్యలను తీసుకోవడానికి మాకు కూడా అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది. మొన్న మొన్ననే అనుమతి వచ్చింది. పూర్తిగా కాలుష్యాన్ని పటిష్టం చేయడం జరుగుతుంది. లిక్కర్స్ ఇండియా ఉండి. వారిపైన ఎన్ని రకాల చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. హైకోర్టు ఏదో ఒక కమిటీ కూడా వేసింది. 12 నెలల వరకూ కూడా ట్యాంకర్స్ ద్వారా మూసీ నదిలో వదలాలని ఉత్తర్వులు ఇచ్చారు. ఇది ఏ రకంగా సరైన నిర్ణయమో గౌరవ సభ్యులు గుర్తించాలి. దీని విషయంలో ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకి అప్పీలు చేయాలని చెప్పడం జరిగింది. మానవ జీవితం పరిశ్రమల కంటే గౌరవించదగింది. ధనం కంటే విలువ గలది. దీని విషయంలో మానవులకు, సమాజానికి పూర్తిగా రక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. పటాన్‌చెరువు దగ్గర 12 కంపెనీలు అఫ్లుయెన్స్‌లను వదులుతున్నాయి. అవన్నీ హుసేన్‌సాగర్‌లోకి వస్తున్నాయని తెలిసిన తరువాత, ఆపడం, ఆ ఇండస్ట్రీలను మూసేయడం జరిగింది. ముందు ప్లాంట్ పెట్టండి, కాలుష్యాన్ని పూర్తిగా నివారించండి అప్పుడే అంగీకరించడం జరుగుతుందని చెప్పాము. కనుక ఈ విషయంలో కట్టుదిట్టమైన ఆదేశాలివ్వడం, చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇంకా ఏవయినా చర్యలు తీసుకోవాలని వారు చెబితే, వాటిని కూడా అమలు చేసి, స్వయంగా నేను శ్రద్ధ తీసుకొని చేయడం జరుగుతుంది. భోపాల్ విషయం చెప్పారు. అటువంటిదే మరొక ఇండస్ట్రీ ఇక్కడ రాబోతోంది. మిథిలైసోసయనైడ్ గ్యాస్ ఎఫ్ల్యూషన్. దానిని ఆంధ్రప్రదేశ్‌లో పెట్టడానికి పర్మిషన్ ఇచ్చారు. అటువంటి ప్రమాదకరమైనవి మాకు అవసరం లేదని, మానవ ప్రాణాలు

చాలా విలువైనవని, ఒకసారి అనుభవం అయిన తర్వాత, తిరిగి తిరిగి అటువంటి పరిశ్రమలే పెట్టడానికి ప్రభుత్వం అంగీకరించదని నిర్దిష్టమైన విధానాన్ని తెలియచేయడం జరిగింది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— అధ్యక్షా ! మానవ మనుగడ అత్యంత ప్రధానమైనది. ఫ్యాక్టరీ కానీ ఇండస్ట్రీ కానీ రన్నింగ్ కండిషన్స్ వచ్చేటప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలి. అంతవరకూ ప్రొడక్షన్‌కి రావడానికి వీలులేదు. ఇప్పుడు ఇన్‌స్టాల్ చేస్తామని మంత్రిగారంటున్నారు. ఇన్‌స్టాల్ చేయకుండా ప్రొడక్షన్‌కి రావడానికి వీలులేదని నిర్దిష్టంగా పెడితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :— ఒక విషయం మీరు గమనించాలి. రీసెంట్లీ సెంట్రల్ గవర్నమెంట్ అనుమతి ఇచ్చింది. కనుక చర్యలు తీసుకుంటున్నారు. ముందే ఎందుకు ఆలోచన రాలేదంటే—కొన్ని ఇబ్బందులు ఉండేవి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— స్ట్రిక్ట్‌గా అమలు చేయాలి.

శ్రీ ఎన్. టి. రామారావు :— అమలు చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :— ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి కాకుండా మిగిలిన నదీ పరీవాహక ప్రాంతాలలో ఏర్పడిన పరిశ్రమలు ఎన్ని ? వాటిలో ఎన్నిటికి ఈ కాలుష్య నివారణకు సంబంధించిన యంత్రాలు ఉన్నాయి ? లేని వాటికి స్పెసిఫిక్‌గా ఆర్డర్ చేసి నిర్ణీతమైన కాలంలో ఆ పరికరాలు ఏర్పాటు చేయడం విషయంలో యుద్ధప్రాతిపదిక మీద చేయాలి. ఇది తీవ్రమైన విషయం. నదీ జలాల పరీవాహక ప్రాంతాలలో గల పరిశ్రమలకు, ఆయా యజమానులకు, సంబంధించిన వారికి కాల నిర్ధారణ చేసి ఈ సమయంలోగా కాలుష్య నివారణ చేయాలనే ఆదేశాలు ఇచ్చే ప్రతిపాదన ఏదయినా ఉందా ? రంగు మాత్రమే ఉంటుందన్నారు. రంగే కాదు. ఆ రంగు వల్ల నీరు త్రాగడం వల్ల మనుషులకు, పంటలకు హాని కలిగే ప్రమాదం ఉందా ? ఇటువంటి ప్రతిపాదన చేసే అవసరం ఎంతైనా ఉంది. ఆ నీరు త్రాగడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కనుక స్పెసిఫిక్‌గా ప్రభుత్వం ఆయా పరిశ్రమల యజమానులకు ఎడ్వర్టయిజ్‌మెంట్స్ ద్వారా ఇన్ని కిలోమీటర్ల నుండి ఇన్ని కిలోమీటర్ల వరకూ నీరు త్రాగితే ప్రమాదం ఉందని ప్రకటించేందుకు ఏమయినా ఆదేశాలివ్వాలనే ప్రతిపాదన ఉందా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా ! గౌరవ సభ్యులు సూచించినట్లు వారి వారి పరిధిలో ఇంకా ఏమయినా సూచనలుంటే ప్రభుత్వ దృష్టికి తేవచ్చు. ప్రభుత్వం ఇదివరకే ఎన్నో రకాలుగా కట్టుదిట్టమైన నోటీసులు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా హైవే ఇండస్ట్రీస్, విజయవాడ పూర్తిగా కాలుష్య నివారణతో కూడిన యంత్రాలను సరఫరా చేయాలని కోరడమైంది. ఇంకా ఎన్ని విధాలుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవచ్చో సభ్యులు

సూచిస్తే ఆమోదించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఒక 90 రోజులలోగా ఈ రాష్ట్రంలో గల కాలుష్యాన్ని అంతా నివారించాలని అందుకు కట్టుదిట్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని తెలియచేస్తున్నాను. కనుక గౌరవ సభ్యులందరికి కూడా మనవి చేస్తున్నాను. మళ్ళీ కోర్టులకి వెళ్ళడం, ఆపడం లేకుండా, నిర్దిష్టమైన విధానాలను తెలియచేస్తూ, 90 రోజులలో తప్పకుండా ప్రభుత్వం కాలుష్య నివారణ అమలు చేస్తుందని, ఇటువంటి దానికి ఏకగ్రీవమైన ఆమోదాన్ని అందరూ తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. మల్లేష్ (మైదారం) :— అధ్యక్షా ! కరీంనగర్‌లో గోదావరి నదిలో కలుషితం అయిన నీటి విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు 90 రోజులలో కాలుష్య నివారణ చేయడం జరుగుతుంది అని చెప్పారు. వారికి నా ధన్యవాదాలు. కానీ అక్కడ గల ఎన్. టి. పి. సి. బూడిద గోదావరి ఒడ్డులో కలిసి కలుషితం అయి, ఎఫ్. సి. ఐ. లో గల ఆయిల్‌తో కూడిన నీరు గోదావరిలో కలిసి, ప్రక్కన పెరుగుతున్న గడ్డి కూడా ఎండి పోతున్నది. కలుషితమైన ఆ నీరు త్రాగడం వల్ల గొడ్లు చనిపోతున్నాయి. శివరాత్రి నాడు కూడా లక్షల మంది స్నానానికి వచ్చినప్పుడు, ఆ బూడిద కలిసిన నీటిలో స్నానం చెయ్యలేని పరిస్థితి ఏర్పడింది. ఒక రోజు ఒక వ్యక్తి అగ్గిపుల్ల గీసి పారవేయగా, ఎఫ్. సి. ఐ. కి చెందిన ఆయిల్ వల్ల మంటలు రేగి విఠలాచార్య సినిమాలోలాగా జరిగితే, నేను చూసి ఫైరు స్టేషన్‌కి వెళ్ళి ఫైర్ ఇంజన్ పంపి ఆపివేయించడం జరిగింది. ఈ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లోనే అతి పెద్ద కలుషిత ప్రాంతం. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పెట్టినట్లు మంత్రిగారు చెప్పారు. కానీ అది ఏ మాత్రం పని చెయ్యడం లేదు. గోదావరి నదిలో కలుషితం వల్ల మహదేవపూర్, మంథెని, కాళేశ్వరం వరకూ కాలుష్యం వ్యాపించింది. ఇది సెంట్రల్ గవర్నమెంటు పరిధిలో ఉన్నా కూడా, ఆ మేనేజ్‌మెంటుని పిలిచి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా ! చాలా నిర్దిష్టంగా చెప్పాను. ఇప్పుడు మనకు పవర్ ఉంది. కాబట్టి ఎవరూ కోర్టులకి వెళ్ళకుండా, ప్రజల సౌకర్యంకోసం వారి ప్రాణ రక్షణకోసం, ఈ కాలుష్యాన్ని 90 రోజులలోగా మేము నివారిస్తాము. అందరూ అంగీకరిస్తే చాలు. అదే మాకు బలంగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :— సి. ఎం. గారు డెఫినిట్‌గా సమాధానం చెప్పిన తరువాత, లోకల్‌గా అడగవలసినవి ఉంటే అడగండి. గవర్నమెంట్ ఈ విషయంలో సీరియస్‌గా ఉంది. అంతకంటే ఎక్కువ ఇంకేం కావాలి ?

శ్రీ బి. బాల్ రెడ్డి (కారవాన్) :— ఈ హుసేన్ సాగర్‌లో బాలానగర్, పటాన్‌చెరువు ఇండస్ట్రీల బెల్ట్ ద్వారా ముఖ్యంగా బాలానగర్‌లో గల కె. మైన్, అంబర్‌పేట ట్రీట్‌మెంట్ ప్లాంట్ వరకు డ్రయినేజ్ పైప్‌లైన్ కొలాప్స్ అయింది. ఐ. డి. పి. ఎల్. కెమికల్ ఫ్యాక్టరీ కాలుష్యం వచ్చే కె. మైన్ డ్రయినేజ్ లైన్ మొత్తం కొలాప్స్ అయితే, డూప్లికేట్ ఏర్పాటుకి

పరిశుత్వం 6 సంవత్సరాలుగా పరిపుత్నం చేస్తున్నది. డ్రయినేజ్ సిస్టం సక్రమంగా లేదు. కనుక హుసేన్‌సాగర్ నీరు కలుషితమై ఎంతో ఇబ్బందిగా ఉంది అక్కడి వాతావరణం అంతా చెడిపోయింది. పటాన్‌చెరువులో చుట్టుపక్కల గ్రామాలలో త్రాగడానికి నీరు లేక, పశువులకి గడ్డి లేక, రైతులు నిరుద్యోగులై ఇబ్బందులపాలవుతున్నా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోలేదు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సమావేశంలో కూడా ముఖ్యమంత్రిగారు ఇదే సమాధానం ఇస్తున్నారు. త్వరలో చర్య తీసుకుంటామని చెబుతూనే ఉన్నారు. వారికి కూడా తెలుసు నాచారంలో వారి క్షేత్రం ఉంది. లిక్కర్ ఇండియా అని లక్ష్మి స్టార్చ్ అని అంటున్నారు. నల్లచెరువులో అగ్గిగుగ్గిలం అయి పొగలు, మంటలు వస్తుంటే, లిక్కర్ ఇండియాపై ఎటువంటి చర్య తీసుకోలేదు. కారణం ఏమిటి? లక్ష్మి స్టార్చ్ మీద ఎందుకు చర్య తీసుకోలేదు? మూసీలో వదిలే ఎల్. బి. నగర్‌లో గల సిరిస్ ఫ్యాక్టరీ వలన చుట్టుప్రక్కల గ్రామాలలో నీరు కలుషితం అవుతున్నది. ఆ ఫ్యాక్టరీ మీద ఎటువంటి చర్యా తీసుకోలేదు. ఎందుకు? కాలుష్య నివారణకు ఎందుకు చర్య తీసుకోలేకపోతున్నారు? ముఖ్యమంత్రిగారు కూడా నాచారంలో అనుభవిస్తున్నారు? ఇంతవరకూ చర్య తీసుకోలేదంటే బాధగా ఉంది. ముఖ్యమంత్రిగారు మంచి వాతావరణం కోసం గండిపేటకి మారారు. కానీ ప్రజలు ఎట్లా మారుతారు?

ఉ॥ 9-30 మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారికి ఎఫెక్ట్ అయితేనే స్టెప్ తీసుకోవలెనా, లేకపోతే లేదా? అసలు మీరు మీ సబ్జెక్ట్ వదలుకొని గండిపేట, ఆశ్రమం అనడం, It is not fair.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా! నా ప్రాణాలు నాకు విలువ అయినవి కాదు. పేద వారి ప్రాణాలు నాకు ముఖ్యమైనవి. జీడిమెట్ల విషయంలో వారికి సవినయంగా మనవిచేస్తున్నాను. ప్లాంట్ రడీగా వున్నది. ఇప్పుడు ఎఫ్లుఎన్స్ బందు చేయడం జరిగింది. ఎఫ్లుఎన్స్ వదలిపెట్టడానికి వీలు లేదు. అది కట్టుదిట్టం చేయబడింది అదే విధంగా నాచారం ట్యాంక్‌లో, హుస్సేన్‌సాగర్‌లో ప్రత్యేకంగా ఎఫ్లుఎన్స్ రావడానికి వీలు లేదు కాబట్టి కట్టుదిట్టంగా రాతితో కట్టి నివారించవలసిందిగా ఆదేశాలు యివ్వడం జరిగింది. జూన్ 30 వ తేదీలోగా ఇది నివారణ చేయడం జరుగుతుంది. ఇప్పుడు లక్ష్మి స్టార్చ్ విషయం మనవి చేశారు. దానిమీద హైకోర్టు వారు స్టే యిచ్చారు. మరి ఏమి చేయమంటారు? ఇది ఈ విధంగా ఎదురు వస్తూ వుంటే ఏ విధంగా అమలు చేయడానికి వీలవుతుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— డ్రైనేజ్ సిస్టమ్ ప్రారంభించడం లేదు.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— ఈ కాలుష్యాన్ని పరిష్కారం చేయడానికి ముఖ్యమంత్రిగారు స్పందించి మంచిగానే మనవి చేశారు. వాస్తవంగా ఈ విషయాలపైన అనేక సంవత్సరాల నుంచి అనేక పర్యాయాలు ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు ముఖతా చర్చించడం కూడా జరిగింది.

ముఖ్యంగా ఇందులో పేర్కొన్నట్లుగా భద్రాచలం పేపర్ బోర్డు పాల్వంచ కె. టి. పి. ఎస్. వాటర్ వలన రెండు, మూడు కిలోమీటర్ల లోపలనే గోదావరి కలుషితం అవుతూ వున్నది. రెండవది కె. టి. పి. ఎస్. క్రింద కిన్నెరసాని పైన మాగాణి అంతా కూడా ముక్క కట్టుకొని పోతూ వున్నది. పంటలు పండడం లేనేది కూడా ముఖ్యమంత్రిగారితో ముఖతా కలిసినప్పుడు చర్చలలో వ్యక్తం చేయడం జరిగింది నిజంగా ఇప్పటికి ముఖ్యమంత్రి.గారు స్పందించి 90 రోజులు లోపల చేయడానికి అంగరి సహకారం కావాలని అంటున్నారు. లైక్ మైండెడ్‌గా వుండేటట్లు చూడడానికి ఒక కమిటీని వేయండి. అసలు ఈ కాలుష్యాన్ని విముక్తి చేసే సమస్య మీద హైకోర్టు ఆర్డర్ వచ్చినా లేకపోతే అంతరాయాలు కలిగించినా ఏమి చేసినారు? దేశంలో కాలుష్యాన్ని గురించి చాలా పెద్దగా చెప్పుకొంటున్నారు. ప్రాణ నష్టం అయిన వారి కోసం అని విదేశీ కంపెనీల ద్వారా కూడా మనం పందలాది కోట్ల రూపాయలు ఇప్పించుకోవడం జరిగింది. గోదావరి రివర్ నీటివలన అటు కరీంనగర్‌లోకానీ, కంభంలోకానీ మొత్తం స్పాయిల్ అయి చేపలు చచ్చిపోతున్నాయి. ఆ నీటిని త్రాగిన పశువులు చనిపోతున్నాయి. నిజంగా వారు స్పందించి చేసిన ఉపన్యాసాన్ని ఉపకల్పన చేసుకొని ఆచరణలో పెట్టించడానికి, యుద్ధ ప్రాతిపదిక మీద పథకాలలో ఫ్రేమ్ వర్క్ చేయడం అది నివారించడానికి పరిష్కార మార్గం అవసరమని మరొకసారి మనవి చేస్తున్నాను. సహాయ నిరాకరణ చేయగలిగిన వారు ఎవరూ కూడా లేరు. ఏ పార్టీ వారు కూడా చేయరు. ఎందుకంటే అందరు ఏడుస్తున్నారు. పాల్వంచ దగ్గర గంటసేపు నిలబడితే ఆ వాసన కపాలానికి అంటుతూ వున్నది. అక్కడ ఆరుబయట పండుకోడానికి వీలు లేదు. అరచేతి మందాన మొత్తం వాతావరణం కలుషితం అయిపోతూ వున్నది. అక్కడ జనం రోజురోజుకు పెరుగుతూ వున్నారు. వాళ్లు ఎంతో ఆందోళనకరంగా వున్నారు. వారి స్పందన సరైనదే. సమయస్ఫూర్తిగా స్థితి గురించి స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. టి. రామారావు :— దీని విషయంలో ఒక చిన్న ఇబ్బంది కూడా గౌరవనీయ సభకు మనవి చేయాలి. ఇప్పుడు పంచాయతీలలో చెరువులు వున్నాయి. మా వూరి సంగతి చెబుతాను. అక్కడ చెరువులో నాలుగు సంవత్సరాలు నీరు నిలువ వున్నా కొబ్బరి నీళ్ళలాగా వుండేవి. అది ఇప్పుడు మొన్న నేను మా గ్రామానికి వెళితే కాలు పెట్టలేక పోయాను. ఎందుకంటే అక్కడ చేపలు పెంచుతున్నారు. ఫీడ్ వేస్తున్నారు. మురిగి పోయింది. ఇదివరకు ఆ చెరువులో కాళ్లు కూడా కడగనిచ్చేవారు కాదు. అంత శుద్ధిగా పెట్టుకొనే వారు. ఈనాడు దుర్భరమైన విధానం రాష్ట్ర వ్యాపితంగా మనం చూస్తున్నాము. ఏదయినా సమగ్రమైన చర్య తీసుకోకపోతే ఈ కాలుష్య నివారణకు వీలు వుండదని గౌరవనీయ సభ్యులకు మనవి చేస్తున్నాను. కాలుష్య విషయానికి వచ్చినప్పుడు ఇందులో రాజకీయం ఏమాత్రం లేకుండా మానవత్వ విలువలతో మనం ఒక నిర్ణయం చేస్తే సముచితంగా వుంటుందని

మనవి చేస్తున్నాను. కాలుష్యం అనేది ప్రతి విషయంలో మనం అరికట్టాలని అరికట్టగలిగి వుండాలని అలాంటి అంకితమైన భావంతో అందరం కృషి చేద్దాము. దానికి సభ్యులు ఏవిధమైన అంగీకారం తెలిపినప్పటికి ప్రభుత్వం తరపున మేము సన్నద్ధంగా వున్నాము. గ్రామ స్థాయి నుంచి మనం ఈ కలుషితాన్ని అరికట్టాలి. కాబట్టి దీనిని గౌరవనీయ సభకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. దీని విషయంలో సమగ్రంగా పరిశీలించి ఈ 90 రోజులలో వారు అంగీకరించిన విధంగా పూర్తిగా కాలుష్య నివారణకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. హరీశ్వరరెడ్డి(పర్గి) :— ఇప్పుడు కాలుష్య నివారణకు ముఖ్య మంత్రిగారు 90 రోజులలో నివారించేదానికి చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ధన్యవాదాలు. రంగారెడ్డి జిల్లా విషయం ఎన్నోసార్లు వారి దృష్టికి తెచ్చాను. వారు కూడ స్ట్రిక్ట్‌గా ఫరమ్ డెసిషన్ తీసుకొన్నారు. భాగ్యనగరానికి వంద కిలోమీటర్ల దూరంలో క్రొత్త ఫ్యాక్టరీలు వస్తే ఇస్తామని ప్రభుత్వం అన్న విషయం కొన్ని పేపర్లలో వచ్చింది. కానీ ఇప్పటికే కొన్ని వందల ఫ్యాక్టరీలు సిటీ చుట్టుముట్టు, సిటీలోను కడుతున్నారు. సిటీకి 10 కిలోమీటర్లు, 2 కిలోమీటర్ల దూరంలో కూడా కడుతున్నారు. దీని విషయంలో ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకొంటుందా? గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది ఎన్. ఎఫ్. సి. ఫ్యాక్టరీ వున్న చోట మేము బోర్లు వేస్తే మొత్తం పొల్యూషన్ వస్తూ వున్నది. అక్కడి నుంచి ఆ ఫ్యాక్టరీ తీస్తే మా రంగారెడ్డి జిల్లాలో కొన్ని గ్రామాలు బాగుపడే అవకాశం వుంటుంది. దాదాపు 40, 50 కిలోమీటర్ల లోతు భూమిలోకి పోయి మొత్తం స్ప్రెడ్ అవుతూ వున్నది. అలాంటివి ఇంకా కొన్ని పెద్ద, పెద్ద ఫ్యాక్టరీలు వున్నాయి. దీని మీద ఏమి చర్య తీసుకొంటారు? సిటీకి వంద కిలోమీటర్ల దూరములో ఫ్యాక్టరీలకు పర్మిషన్ ఇచ్చే ప్రతిపాదనలో ఇదివరకు ప్రభుత్వం డెసిషన్ తీసుకొన్నట్లుగా పేపర్లో వచ్చింది. ఇప్పుడు కట్టే ఫ్యాక్టరీల మీద ఎంతవరకు చర్య తీసుకొంటారు?

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా! దీని విషయంలో గౌరవనీయ సభ్యులు హరీశ్వరరెడ్డిగారు మనవి చేశారు. పారిశ్రామిక వికేంద్రీకరణ జరగాలన్నదే ప్రభుత్వ విధానం. అందుకే ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లు నాలుగు డెవలప్ చేయడం కూడా జరుగుతున్నది. ఇండస్ట్రీస్ టౌన్‌లో కానీ, సిటీలో కాని వుండకుండా ఎక్కడయినా ప్రత్యేకమైన టౌన్‌షిప్‌ను డెవలప్ చేసి, అన్ని విధాల యాంటీ పొల్యూషన్ మెథడ్స్ సమగ్రంగా ఆలోచించి, ఆధునీకరణంగా ఆరోగ్యకరంగా తయారు చేయాలనే నిర్ణయం వున్నదని వారికి మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ ఎన్.ఎఫ్.సి. విషయంలో కాలుష్యాన్ని నివారించడం కోసం కేంద్ర ప్రభుత్వం వారు తగినటు వంటి చర్యలు తీసుకొంటామని మనకు తెలియజేయడం జరిగింది. కాబట్టి త్వరలోనే ఆ విషయంలో నివారణ జరుగుతుందని వారికి మనవి చేస్తున్నాను.

## గాలేరు నగరి ప్రాజెక్టు

207—

*10698—సర్వశ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు), ఆర్. రాజ గోపాలరెడ్డి (లక్కిరెడ్డి పల్లి) :— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) "గాలేరు - నగరి సుజల స్రవంతి" ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్ట వలచిందా ;

(ఆ) కేంద్ర జలమండలి ఈ ప్రాజెక్టుకు అనుమతి నిచ్చిందా ;

(ఇ) సదరు ప్రాజెక్టు అంచనా ఖర్చు ఎంత ; ఈ ప్రాజక్టును పూర్తి చేయుటకు నిర్ధారించిన కాలానుసూచి ఏమి ?

చిన్నతరహా సాగు నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ జి. నాగిరెడ్డి) :— (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) దర్యాప్తు పూర్తయిన తర్వాత ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని నిర్మాణం పూర్తి చేయాల్సిన కాల వ్యవధిని నిర్ణయించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలకపేట) :— ఇప్పుడు తెలుగుగంగ ప్రాజెక్టుకే నీరు లేదని చెబుతున్నారు. మరి ఇక్కడ గాలేరు, నగరి ఈ కాలువలకు నీరు ఎక్కడి నుంచి తీసుకువస్తారు ? ఇది ఏమయినా ఊహా జనితమైన ప్రాజెక్టేనా ? లేకపోతే ప్రాక్టికల్‌గా ఏమయినా నీరు ఇవ్వడానికి వీలుందా ? ఒకవేళ వీలున్నట్లయితే నీరు ఎక్కడి నుంచి తెస్తారు ?

మిస్టర్ స్పీకర్ :—నీరు వుంటేనే వీలుంటుంది గదా. నీరు లేకుండా వీలు ఎలా వుంటుంది ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—తెలుగుగంగలోనే నీరు లేదని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :—లేదు. ఇప్పుడు నీరు వున్నదనే ప్రాతిపదిక మీద నడుస్తూ వుంటే లేదని ఎందుకు అనుకోవాలి ? శుభమే కోరాలి ఎప్పుడు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మంత్రిగారిని చెప్పమనండి సార్.

శ్రీ జి. నాగిరెడ్డి :—కృష్ణానదిలో వున్న సర్‌ప్లస్ వాటర్ ద్వారా నీరు అందజేయడం జరుగుతుంది. ఏ పరిస్థితిలో కూడా ఈ పథకం పూర్తి చేయడానికే ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నది. తెలుగుగంగలాగే ఈ పథకం కూడా మరో మహత్తర పథకం కాగలదని సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :—ఇప్పుడు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, మిగతా వాటికి నీరు లేదని చెబుతున్నారు. ఇంతకుముందు ఒప్పుకొన్న భీమా ప్రాజెక్టుకు కూడ నీరు లేదని చెబుతూ కృష్ణానదిలో సర్‌ప్లస్ వాటర్ అంటున్నారు. దానికి ఎలా పాజిబులిటీ వున్నది? ఆల్‌రడీ కమిట్‌మెంట్ అయిన భీమా ప్రాజెక్ట్, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వీటికేమో నీరు లేదని చెబుతున్నారు. అక్కడ ఏమో నీరు వున్నదని చెబుతున్నారు. ఎలా వున్నది? ఎక్కడి నుంచి ఎంత నీరు అలాట్‌చేసినారు? ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష సభ్యులతో సమావేశం అయినప్పుడు అప్పుడున్న మంత్రిగారు దీనికి పాజిబులిటీ లేదన్నారు. ఇప్పుడేమో మీరు పాజిబులిటీ వున్నదని చెబుతున్నారు, ఇది ఎలా సాధ్యం?

మిస్టర్ స్పీకర్ :—ఫరదర్‌గా అన్వేషణ జరిగింది కాబట్టి చెబుతున్నారు, సర్‌ప్లస్ వాటర్ ఇస్తారు.

శ్రీ జి. నాగిరెడ్డి :—ఇప్పుడు కృష్ణా ఎవార్డ్ ప్రకారం మిగులు నీరు కొంత ఇవ్వడానికి అవకాశం వున్నది. అంతేగాకుండా ఈ భీమా, ప్రియదర్శిని, జూరాల ప్రాజెక్ట్‌లే గాకుండా ఆ తరువాత వచ్చే క్యాచ్‌మెంట్‌లోనే మనకు కావలసినంత నీరు దొరుకుతుంది. ఈ పథకం గురించి కేవలం అపోహ అని అనుకోవలసిన అవసరం లేదు. ఖచ్చితంగా జరుగుతుంది. తెలుగుగంగ లాగే ఇది కూడా ఖచ్చితంగా చేపట్టబోయే పథకం అని సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :—ఇంతవరకు సెంట్రల్ వాటర్ కమీషన్ అప్రూవల్ లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఇది చాలా ముఖ్యమైన విషయం కాబట్టి పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :—పోస్ట్‌పోన్డ్.

శ్రీ జి. నాగిరెడ్డి :— నేను సమాధానం చెబుతాను. పోస్ట్‌పోన్ చేయవద్దు, కంప్లీట్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :— కొంతమంది సభ్యులు పోస్ట్‌పోన్ చేయాలని కోరుతున్నారు కాబట్టి పోస్ట్‌పోన్ చేయడం అయింది. సభ్యులు ఆవేదన చెందుతున్నప్పుడు హషప్ చేయకుండా ప్రజల సమస్యలను క్షుణ్ణంగా చర్చిస్తున్నామనే ఇంప్రెషన్ వుండాలి.

## కోటగండ్రేడు వద్ద తారకరామతీర్థ రిజర్వాయరు

208—

10583—సర్వశ్రీ పి. నారాయణస్వామినాయుడు (భోగాపురం), కె. రామమోహనరావు (చీపురుపల్లి), శ్రీమతి పి. మణెమ్మ (పెనుగొండ) :— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) విజయనగరం జిల్లాలో చంపావతి నదిపై కోటగండ్రేడు వద్ద తారకరామతీర్థ రిజర్వాయరు నిర్మాణానికి అంచనాలు తయారుచేశారా ?

(ఆ) అయినచో, దాని ఖర్చెంత, ఆ ప్రాజెక్టును ఎప్పటికి పూర్తిచేసే అవకాశం వుంది ;

(ఇ) విజయనగరం పురపాలక సంఘానికి కేటాయించిన మంచినీటి పరిమాణం ఎంత ; డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాలకు సాగుకై నీటిని ఏ నిష్పత్తిలో యిస్తారు ?

శ్రీ జి. నాగిరెడ్డి :—(అ) లేదండి. ఈ ప్రాజెక్టు గురించి వివరమైన దర్యాప్తు జరుగుతున్నది.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) విజయనగరం మునిసిపాలిటీలో గృహోపయోగం కోసం సరఫరా చేసేందుకు ఒక శతకోటి ఘనపుటడుగుల నీరు వినియోగించాలని ప్రతిపాదించడమయింది. డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాలలోని ఆయకట్టుకు ఎంత నీరు అవసరమయ్యేది వివరమైన దర్యాప్తు పూర్తి అయిన తరువాత మాత్రమే ఖరారు చేయడం జరుగుతుంది.

శ్రీ పి. నారాయణస్వామినాయుడు :— విజయనగరం మునిసిపాలిటీకి త్రాగు నీరు చాలా అవసరం కాబట్టి, అలాగే డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాలలోని సన్నకారు, చిన్నకారు రైతులకు వ్యవసాయానికి చాలా అవసరం కనుక చంపావతి నదిపై తారకరామతీర్థ రిజర్వాయర్‌ను ప్రణాళికలో చేర్చి శాంక్షన్ చేస్తారా ? ఉ|| 9-40

శ్రీ జి. నాగిరెడ్డి :— విజయనగరం పట్టణానికి నీరు అందించటానికి ఒక టి. ఎమ్. సి. నీరు ఈ పథకం క్రింద ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. కోటకంటేడు అనే గ్రామం వద్ద చంపావతి నది మీద ఒక బ్యారేజి కట్టి నీటిని కాలువ ద్వారా మళించి కుమ్మల అనే గ్రామం వద్ద ఒక రిజర్వాయర్ కట్టి 8172 ఎకరాలకు నీటిని క్రమబద్ధము చేస్తూ 17500 ఎకరాలను కొత్తగా సాగులోనికి తెచ్చే పథకం దర్యాప్తు చేయబడుతున్నాయి. దర్యాప్తు పూర్తిఅయిన తరువాత, ఎస్టిమేట్స్ తయారైన తరువాత కేంద్ర జల సంఘానికి పంపించిన తరువాత తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

## గుంటూరు పురపాలక సంఘానికి చెందిన భూముల

## అమ్మకం

209—

*10512—శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) :— పురపాలకశాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా !

(అ) గుంటూరు పురపాలక సంఘానికి చెందిన ఏవైనా భూములను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మినారా ;

(ఆ) ప్రయివేటు పార్టీలకు పురపాలక భూములను అమ్మునపుడు అనుసరించవలసిన కార్య విధానం ఏదైనా వున్నదా ;

(ఇ) ఐనచో, అందుకు సంబంధించిన వివరాలేవి ?

పురపాలకశాఖామంత్రి (శ్రీ వి. రంగారావు) :—(అ) అవునండి.

(ఆ) వున్నది.

(ఇ) భూమి సేకరణ మరియు బదలాయింపు రూల్సు 1967లోని 4వ రూలు ప్రకారము ఏ మునిసిపల్ కౌన్సిలు కూడా తనయొక్క స్థిరాస్తుల విషయములో జిల్లా కలెక్టరు వారి ముందు అనుమతి లేకుండా అమ్ముటగాని బదలాయించుటగాని చేయకూడదు. అట్టి ఆస్థియొక్క విలువ పదివేల రూపాయలకు మించినచో అట్టి విషయములో ప్రభుత్వమువారి ముందు అనుమతి పొందవలెను. గుంటూరు మునిసిపాలిటీలోఅమ్మిన భూముల విషయంలో వీటిని అభివృద్ధి స్కీము క్రింద లాభనష్టములు లేకుండా ప్రజలకు అమ్ముటకొరకు సేకరించినందున కలెక్టరుగారి మరియు ప్రభుత్వ అనుమతి పొందనవసరము లేదు.

మిస్టర్ స్పీకర్ :—ప్రశ్న నెం. 210 (9868) మంత్రిగారి కోర్కెపై పోస్ట్‌పోన్ చేయబడినది.

## రూలింగు

### గౌ॥ సభ్యుల ఉపసంహరణ గురించి.

Mr. Speaker :— The House has power to punish its Members for disorderly conduct and other contempts committed in the House when it is sitting. On 17th, soon after the completion of my ruling on the point of order raised by the certain Members regarding the admissibility of the resolution tabled by Ch. Vidyasagar Rao and others on the publication of Thakker Commission Report- the entire Congress members present in the House trooped towards the Chair gesticulating menacingly, raising slogans, causing persistent and wilful obstruction to the proceedings of the House, disregarding the authority and dignity of the Chair. Shri Y. S. Rajasekhar Reddy sat on the Table of the Secretary. Then I called for order several times and advised the members to resume their seats. Unheeding the order of the Chair, the members persisted their misconduct and created acrimonious scenes. The Minister for Legislative affairs then moved for the suspension of the members and immediately thereafter, the marshals were called in, to escort out the defiant and recalcitrant members. When the members defied to leave the House, the marshals literally carried some of the members who indulged in disorderly scenes. In the process, the other Congress members walked out of the House.

Therefore the members who have themselves committed the breach of privilege of the House and instrumental for disorderly conduct cannot claim any privilege for sitting in the House. The marshals who have tacitly acted on the directions of the Chair did not commit any breach of privilege. The freedom of a person to wave his stick ends where the nose of the other man begins. The rights and duties are two sides of the same coin. The members who are zealous of their rights must at same time be conscious of their duties. Hence there is no breach of privilege involved and the notice is disallowed The other thing is, the Congress Member Sri K. V. Subba Reddy and also N. Sreenivasul Reddi raised a point under Rule 300, sub Rule (2) to waive yesterday's two days punishment to the Members. Unless there is a Motion before the House, I cannot waive. The Motion has to be moved.

Sri Nallapureddy Sreenivasul Reddy :— I will move the Motion.

శ్రీ హెచ్. బి. నర్సిగౌడ్ (మడకసిర) :— అధ్యక్షా! ఉదయం సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ సభాధ్యక్షులుగాని, ప్రభుత్వంకాని రెస్పాన్సిబిలిటి తీసుకోవాలని చెప్పారు. పోడియం దగ్గరకు రావడం, సెక్రటరిగారి టేబుల్ మీద కూర్చోవడం, తొడలు కొట్టడం, మీసాలు త్రిప్పడం మర్చిపోయి ప్రభుత్వం మీదా, మీ మీదా అభాండాలు వేస్తున్నారు, అటువంటివారిని క్షమించకుండా శిక్షించాలని కోరుతున్నాను.

## తీర్మానము :

### గౌ॥ సభ్యుల ఉపసంహరణ రద్దు గురించి

Sri Nallapureddy Sreenivasul Reddy :— Sir, I beg to move:

"That the suspension of M. L. As be terminated forthwith.

Mr. Speaker :— Motion moved. There must be a supporter

Sri N. Sreenivasul Reddy :— Kindly go through Rule 300.

Mr. Speaker :—I cannot waive this.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— రూల్ 300 లో సెకండ్ చేయాలని లేదు, మీరొక్కసారి చూడండి.

Mr. Speaker :— There should be somebody to support

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :—అధ్యక్షా ! నిన్న జరిగిన సంఘటనను ఒకసారి తమకు గుర్తు చేయవలసివుంన్నది. గౌరవించవలసిన మిమ్ములను దూషిస్తూ వాడిన పదజాలం, పోడియం వద్దకు రావడం, సెక్రటరీ గారి టేబుల్ మీద కూర్చోవడం, ఇతర సభ్యుల మీద దూకడం జరిగింది, గతంలో కూడా రెండు మూడు సార్లు ఇదే విధంగా చేస్తే తమరు వారికి

వార్నింగ్ ఇవ్వటం జరిగినా వారు లక్ష్యపెట్టలేదు, రాజశేఖరరెడ్డిగారి పట్ల మైసూరారెడ్డిగారి పట్ల తాము ఎంతో ఉదారంతో వ్యవహరించడం జరిగింది. నిన్న సభలో తమను దూషించడమేగాక తమకు మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేస్తూ ముఖ్యమంత్రి రామారావుగారికి, ప్రభుత్వానికి తాము లొంగిపోయి వ్యవహరించారని మాట్లాడారు. ఇక్కడ జరిగిన ప్రొసీడింగ్స్‌కు భిన్నంగా గవర్నరుగారికి వినతి పత్రం ఇవ్వటమే గాకుండా మీకు మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేస్తూ పత్రికా ప్రకటన చేశారు. ఇది హైలీ అబ్జెక్షనబుల్ కనుక నిన్న తమరు ఇచ్చిన రూలింగ్‌కు విరుద్ధంగా వ్యవహరించవలసిన అవసరంలేదు, శ్రీనివాసులురెడ్డిగారు తిరిగి వారిని తీసుకురావాలని చెప్పింది సరైన విధానం కాదు. మీరు అందరినీ డిస్‌మిస్ చేయలేదు. అందరిని సస్పెండ్ చేయలేదు. ఎవరు అల్లరి చేశారో ఆ 18 మందికి మాత్రమే పరిమితం చేశారు. పార్లమెంటులో మొత్తం అపోజిషన్ వారు 63 మందిని బయటకు పంపారు. ఇక్కడ అలా చేయలేదు. వారు సభయొక్క హక్కులకు భంగం కలిగించారు కనుక వారిని తిరిగి ఈ రోజు పిలువవలసిన అవసరంలేదని మనవి చేస్తున్నాను.

9-50 డాక్టరు కె. వీరయ్య (వేమూరు) :— అధ్యక్షా! సభ బయటకు పోయిన తరువాత కూడా వారు తమ పైన డౌన్ డౌన్ అని చెప్పి నినాదాలు యిచ్చారు. అంతేగాకుండా గవర్నరు గారి వద్దకు వెళ్ళినప్పుడు కూడా తమరికి వ్యతిరేకంగా తీవ్రమైనటువంటి ఆక్షేపణలు తెలిపారు. గవర్నరుగారు కూడా ఒక వ్యాఖ్య చేశారు....

Mr. Speaker :— Here, the main question is obstruction of the proceedings of the House. అది తీసుకోండి.

డాక్టరు కె. వీరయ్య :— అది యీ సభా గౌరవానికి భంగకరంగా వుంది, వారిలో హృదయ పరివర్తన రాలేదు గనుక ఇప్పుడున్నటువంటి తీర్మానాన్ని రద్దు చేయవలసిన పని లేదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— The question is : "That the suspension of M. L. As. be terminated forthwith."

(Pause)

The Motion was negatived.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— కృష్ణారావుగారి రిపోర్టు టేబులు మీద ఎందుకు పెట్టలేదు?

Mr. Speaker :— I am passing orders on that matter also.

(Pause)

Now, I am taking up the postponed Question. Minister for Labour to answer.

# ప్రశ్నలు - వాగ్రూపిత సమాధానములు

## 27-2-1989వ తేదీ నుండి వాయిదా వేయబడిన ప్రశ్న

## విశాఖపట్నంలోని ఋషికొండ ప్రాంతంలో ఇళ్ళస్థలాల విక్రయం

45—

*10482- సర్వశ్రీ కె. రామమోహనరావు, టి. భద్రయ్య, జి.ఎస్.ఎస్. శివాజీ, (సోంపేట) కె. ఎర్రన్నాయుడు :— రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) విశాఖపట్టణం నగరపాలకసంస్థ పరిధిలోని ఋషికొండ ప్రాంతంలో ఇళ్ళస్థలాల విక్రయానికి వేలం పద్ధతిని ప్రవేశపెడుతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి ?

కార్మిక, ముద్రణ శాఖ మంత్రి (శ్రీ బి. జనార్థన్) :— అధ్యక్షా! (అ) కలక్టరేటు కార్యాలయ ఆవరణలో 14-4-86 తేదీన నిర్వహించిన డ్రా ప్రాతిపదికగా ఎంపికైన 300 మంది బీడి కార్మికులలో 240 మంది లబ్దిదారులు ఒక్కొక్కరి నుండి రు. 362 లు. వసూలు చేయడం జరిగింది.

(ఆ) బీడి కార్మికుల గృహ నిర్మాణ పథకము క్రింద నిజామాబాదు నగరంలో బీడి కార్మికుల కోసం 300 ఇళ్ళను నిర్మించడమైనది. ఈ ఇళ్ళ నిర్మాణానికి బీడి కార్మికుల సంక్షేమ నిధి నుండి సబ్సిడీ అందింది.

(ఇ) పూర్తి అయిన 300 యిండ్లలో 225 యిండ్ల మంది వారికి కేటాయించిన ఇండ్లలో ప్రవేశం చేయడం జరిగింది.

శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :— బీడి కార్మికుల ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ఎప్పుడు ప్రారంభించారు? రోడ్లు, నీటి సదుపాయాలు, లైటు వగైరా సదుపాయాలు సమకూర్చారా? ఎప్పుడు పూర్తి చేసి ఎప్పటి లోగా అందజేస్తారు?

శ్రీ బి. జనార్థన్ :— 1987 లో పూర్తి అయినవి. అయితే ఈ మధ్యలో రోడ్స్‌గాని ఎలక్ట్రిసిటీగాని నీటి వసతి సదుపాయాల విషయములో గాని ఆలస్యం జరిగిన మాట వాస్తవం. ఇప్పుడు అవి అన్ని పూర్తిచేసినందున 225 మంది వారికి కేటాయించిన ఇండ్లలో వున్నారని తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— మంత్రిగారు నిజామాబాదు బీడి కార్మికుల యిండ్ల విషయం చెప్పారు. గతములో కార్మిక మంత్రి ఇంద్రారెడ్డి గారు వరంగల్ జిల్లాలో 250 యిండ్లు వారికి శాంక్షను చేసామని చెప్పడం జరిగింది.

మొత్తం వరంగల్ జిల్లాలో, టౌన్‌తో కలిపి, దాదాపు 10 వేల మందికి పైగా బీడీ కార్మికులున్నారు. తెలంగాణాలో అది మేజర్ జిల్లా. అక్కడ యిండ్ల కార్యక్రమం తీసుకున్నారా? ఆ మంత్రి గారు చెప్పిన 250 ఇండ్లు పూర్తి అయినవా లేవా? రాష్ట్రములో బీడీ కార్మికులకు గత నాలుగు సంవత్సరాల నుండి ఎన్ని ఇండ్లు కట్టించారు.

శ్రీ బి. జనార్ధన్ :— వారు వరంగల్ జిల్లా గురించి అడిగారు. అది సెపరేట్ క్వశ్చన్. రాష్ట్రములో 793 యిండ్లు బీడీ కార్మికుల కొరకు చేపట్టడం జరిగింది.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :— బీడీ కార్మికులకు గృహ నిర్మాణం చేయడానికి బీడీ కార్మికుల సంక్షేమ నిధి నుండి డబ్బు వస్తుందని చెప్పారు. గత నాలుగు సంవత్సరాల నుండి రిప్రజంటు చేస్తున్నాము. మొత్తం రాష్ట్రములో బీడీ కార్మికుల నుండి వచ్చే డబ్బులో ఎక్సయిజ్ డ్యూటీలో-10 పర్సెంట్ ఆఫ్ ది ఎక్సయిజ్ ఎమౌంట్ ఆన్ ది బీడీస్-వెల్ఫేరు ఫండు పేరుతో కేంద్ర ప్రభుత్వానికి పోతుంది-కేంద్ర మంత్రిగారు ఒప్పుకున్నారు. శివారెడ్డి గారు అన్నప్పుడు - ఏడు కోట్ల రూపాయలు మన బీడీ కార్మికుల బాపతు డబ్బు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో వుంది. ఆ డబ్బును తీసుకవస్తే లక్షలాది ఇండ్లు కార్మికులకు కట్టించడానికి వీలుంటుంది. ఆ ఏడు కోట్లు పొందడానికి మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ బి. జనార్ధన్ :— బీడీ కార్మికుల సంక్షేమ నిధి అని కేంద్ర ప్రభుత్వానికి పోతున్న విషయం వాస్తవమా అన్నారు. బీడీ కార్మికుల సంక్షేమం కొరకు వారి సంక్షేమ నిధి నుండి అనేక సంక్షేమ పథకాలు కూడ చేపట్టడం జరుగుతుంది. బీడీ కార్మికుల గృహాలకు గాని యితర సదుపాయాల కొరకుగాని మన రాష్ట్రానికి ప్రభుత్వం కల్పిస్తున్నది. నేరుగా నిధులు రావడం లేదని గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఆ విషయం పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :— బీడీ కార్మికుల గృహవసతి కొరకు ఖర్చుపెట్టెదంతా మన రాష్ట్ర ప్రభుత్వమా? అందులో కేంద్ర ప్రభుత్వం నుండి ఏమైనా వస్తుందా? రెండవది, యిక్కడ నిజామాబాదు గురించి ప్రశ్న వుంది. కాని మిగతా ప్రాంతాలలో కూడ బీడీ కార్మికుల కొరకు ఇండ్ల నిర్మాణం చేస్తామని మాజీ మంత్రిగారు వాగ్దానం చేశారు. ప్రభుత్వం వాగ్దానం చేసింది, దానిని నిలబెట్టుకోడానికి ఏమి చర్య తీసుకుంటారు.

శ్రీ బి. జనార్ధన్ :— ఒక్కొక్క ఇల్లు 11 వేల రూపాయలు కలిగిన స్కీము ఇది అయితే సెంటరునుండి వచ్చేది అయిదు వేల రూపాయలు. మిగతాది గృహ నిర్మాణ సంస్థల నుండి మనము తీసుకోవడం జరుగుతుంది. గౌరవ సభ్యులు అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా, అన్ని జిల్లాలలో బీడీ కార్మికుల కొరకు ఆ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానంలో వున్నారు)

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రీడర్ల, అధ్యాపకుల పదవులను భర్తీచేయుట
210-ఎ —

స్వ.వ్య.ప్ర.1062 సర్వశ్రీ ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) మహమ్మద్ జానీ(గుంటూరు-1), ఆర్. చెంగారెడ్డి, వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల) :- గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

(అ) శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇటీవల రీడర్లు, లెక్చరర్లు పదవులలో నియామకాలు చేసిన మాట నిజమేనా?

(ఆ) ఆ నియామకాలలో అవకతవకలు జరిగిన మాట కూడా నిజమేనా?

(ఇ) అయితే, వాటిని సరిదిద్దడానికి తీసుకున్న చర్య ఏమిటి?

విద్యాశాఖ మంత్రి(శ్రీమతి వై. సీతాదేవి) :— (అ) అవునండీ.

(ఆ) విశ్వవిద్యాలయం తెలిపిన ప్రకారం, నియామకాలలో ఎటువంటి అవకతవకలు జరగలేదు. శాసనబద్ధమైన ఎంపిక సంఘం చేసిన సిఫారసులను ఖచ్చితంగా అనుసరించి నియామకాలు చేయడం జరిగింది. వాటిని కార్య నిర్వాహక మండలి ఆమోదించింది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— అధ్యక్షా ! రీడర్స్‌ను, లెక్చరర్స్‌ను ఎంపిక చేశామన్నారు. రీడర్స్ ఎంత మంది ? లెక్చరర్స్ ఎంత మంది ? శాసన బద్ధమైన ఎంపిక సంఘం చేసినటువంటి ఆ నియామకాలలో రిజర్వేషను పాటించబడిందా ? అన్ని వర్గాలవారికి ఈ అవకాశం కల్పిస్తే, ఏ నిష్పత్తిలో ఆ అవకాశం కల్పించారనేది చెప్పాలి. ఆ లిస్టును తమ ముందు పెట్టాలని కోరుతున్నాను. రెండవది, ఆ కమిటీలో యూనివర్సిటీవారు వున్నారా ? రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇంకెవరినైనా అదనంగా అందులో సభ్యులుగా వేశారా ?

శ్రీమతి వై. సీతాదేవి :— మొదటి ప్రశ్నకు - మెంబర్స్ - వైస్ ఛాన్సలర్, నామినీ అఫ్ ది యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ - అయనేమో ప్రొఫెసర్ హన్మంతు, ఉస్మానియా యూనివర్సిటీ నుండి వేయడం జరిగింది. Three Experts from outside. Atleast two persons shall be present at the Selection Committee The Chairman of the Board of Studies concerned, the concerned Head of the Department......are there. ప్రభుత్వపరంగా ఎవరూ లేరని చెబుతున్నాను-పర్టిక్యులర్లీ వేంకటేశ్వర యూనివర్సిటీలో - వారు అడిగింది - రిజర్వేషను నిష్పత్తి తప్పకుండా పాటించడం జరిగింది. పోతే అందులో పోస్ట్స్ వేకంట్ - 37 ప్రొఫెసర్స్, 45 రీడర్స్, 56 లెక్చరర్స్ పోస్ట్స్ ఇవ్వడం జరిగింది. ఇందులో ప్రత్యేకంగా

నేను చెప్పదలసింది - మొన్న ఉస్మానియా యూనివర్శిటీలో జరిగినట్లు, ఈసారి కూడ ఇక్కడ ఎస్. టి., ఎస్. సి. గ్రూప్‌లవారి రిజర్వేషన్ కోటా బ్యాక్‌లాగ్ అయిపోయి ఫిలప్ చేయబడలేదు. స్పెషల్‌గా దానికి మళ్ళీ వేరే నోటిఫికేషను ఇచ్చి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రావాలంటే బి. సి. లకు సంబంధించిన వివరాలతోపాటు తెప్పించి సభ ముందు వుంచుతాను. మన రాష్ట్రములో వున్న రిజర్వేషను - ఎస్. సి. - 15 పర్సెంటు, ఎస్. టి. - 7 పర్సెంటు, బి. సి. - 25 పర్సెంటు ఫిలప్ చేయడం జరుగుతుంది. బి. సి. కేటగరీలో అప్లికేషన్సు వస్తున్నాయి. ఎస్. సి., ఎస్. టి. కేటగరీస్‌లో అప్లికేషన్స్ రావడం లేదు. ఒకటి రెండు వచ్చినా కూడ ఎలిజిబిలిటి లేక రిజక్టు అవడం జరుగుతుంది - స్క్రీనింగ్ కమిటీలో అని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా గ్రూప్ - I ఆర్ట్సు అండ్ సైన్స్‌లో 2 ఎస్.సి. లు అయితే None selected. No person has come. ఎస్.టి.లో
ఉ॥ 10-00 ఎవరు రాలేదు. గ్రూప్-II లో - సైన్స్‌లో, None selected. No person has come. Group I and II Engineering none selected. Group-III Engineering, 3 selected and 9 not selected. I am having all these details.

ఛైర్మన్ :— ఆ వివరాలన్నీ టేబులు మీద పెట్టండి.

శ్రీమతి వై. సీతాదేవి :— అవన్నీ టేబులు మీద పెడతానని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— అధ్యక్షా ! ఎస్. సి., ఎస్. టి. విషయంలో అప్లికేషన్సు రావడం లేదని మంత్రిగారు అంటున్నారు. అసలు ఎంప్లాయిమెంటు ద్వారా తీసుకొంటున్నారా ? అన్ని పత్రికలలో పబ్లిష్ చేస్తున్నారా ? ఎస్. సి., ఎస్. టి. పోస్టులకు - భర్తీకాని పోస్టులకు తిరిగి నోటిఫికేషను ఇచ్చి ఎప్పటిలోగా భర్తీ చేస్తారు ? వారికి అన్యాయం జరుగుతున్నదని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. వెంకటేశ్వరా యూనివర్శిటీలో రిజర్వేషను పాటించే ఉద్దేశం ఉందా, లేదా ? దీని గురించి ఏమి ప్రయత్నం చేస్తారు ?

ఛైర్మన్ :— ఆ ఖాళీలన్నింటినీ అన్ని పత్రికలలో ప్రకటించి ఎప్పటిలోగా పూర్తి చేస్తారని సభ్యులు అడుగుతున్నారు ?

శ్రీమతి వై. సీతాదేవి :— మళ్ళీ ఎకడమిక్ ఇయర్‌లోగా పూర్తి చేయడం జరుగుతుంది. యూనివర్శిటీకి స్వామినాధన్ కమిటీ 27, 28 తేదీలలో వెళుతున్నది. ఆ కమిటీ రిపోర్టు రాగానే మేము తప్పకుండా వారికి ఇష్యూ చేస్తామని మనవి చేస్తున్నాను. The rule of reservation prescribed by the State Government will be followed strictly. The intertransfers of teachers between University Colleges at Tirupathi, Kurnool and Cuddapah will be done. రూల్సు మాత్రం ఖచ్చితంగా ఫాలో కావడం జరుగుతున్నది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల) :— అధ్యక్షా ! ఎస్. సి., ఎస్. టి. ల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషను సక్రమంగా జరుగుతున్నదని మంత్రిగారు ఇప్పుడే తెలియజేసారు. ఎస్. సి. వెల్ఫేరు కమిటీ ఛైర్మన్ శ్రీ సుబ్బయ్యగారు ఇచ్చిన రిపోర్టు ఇప్పుడే చూసాము. వెంకటేశ్వరా యూనివర్శిటీలో కాని పద్మావతి మహిళా యూనివర్శిటీలో కాని రూల్ ఆఫ్ రిజర్వేషను సక్రమంగా పాటించలేదని వారి రిపోర్టులో స్పష్టంగా తెలియ జేసారు. ఒకసారి మంత్రిగారు ఆ రిపోర్టు చూడాలని కోరుతున్నాను. ఈ రిపోర్టులోని రెండవ పేజీలో ఇంకా విచిత్రంగా వ్రాసారు.

"It was noticed that the appointing authority did not sign the rosters. In the roster of Jr. Assistants, the non-teaching staff, irregularities are there. నాన్ టీచింగు స్టాఫ్‌లో కూడా చాలా అవకతవకలు జరిగాయి. ఎస్. సి. లకు బదులు బి. సి. లకు చెందినవారిని అప్పాయింటు చేసినట్లు వ్రాయడం జరిగింది. గౌరవనీయులైన మంత్రిగారు ఒకసారి ఈ రిపోర్టు చూస్తే రిజర్వేషన్ సక్రమంగా అమలు చేస్తున్నారా, లేదా అనే విషయం తెలుస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :— మా దృష్టికి వచ్చిన తరువాత ప్రభుత్వ పరంగా కమిటీని కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. ఆ కమిటీ వారు డిటెయిల్డుగా - ఈవెన్ నాన్‌టీచింగు స్టాఫ్ గురించి కూడా పరిశీలించి రిపోర్టు ఇచ్చిన తరువాత దాని ప్రకారంగా మేము ఖచ్చితంగా ఇంప్లిమెంటు చేస్తామని తమద్వారా సభకు మనవి చేస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఎస్. సి. వెల్ఫేరు కమిటీవారు ఇచ్చిన రిపోర్టు తప్పా అని అడుగుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :— ప్రభుత్వపరంగా కానిస్టిట్యూట్ చేసిన కమిటీ అన్ని యాస్పెక్ట్సు పరిశీలించి రిపోర్టు సబ్‌మిట్ చేసిన తరువాత ప్రభుత్వపరంగా ఆర్డర్సు ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అప్పట్లో ఎస్. సి. వెల్ఫేరు కమిటీ ఛైర్మన్ అయిన సుబ్బయ్యగారు నా దృష్టికి కూడా తీసుకొని రావడం జరిగిందని మనవి చేస్తున్నాను. సెలక్షను కమిటీలలో ఖచ్చితంగా ప్రొసీజరు ప్రకారమే చేసామని యూనివర్శిటీవారు మాకు చెప్పడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఆదెన్న :— అధ్యక్షా ! రాజ్యాంగపరంగా షెడ్యూల్డు కాస్ట్ వారికి రావలసిన పోస్టులను వెంకటేశ్వరా యూనివర్శిటీలో ఫిలప్ చేయలేదని ఈ కమిటీ రిపోర్టు ఇచ్చింది. లెక్చరర్సులో రాలేదు, వాచ్‌మెన్‌లో రాలేదు, జూనియర్ అసిస్టెంట్సులో రాలేదు. వాచ్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉంచారు, వాచ్‌మెన్ పోస్టులకు ఎస్. సి. లు ఎవరూ రావడం లేదా ? అలాగే జూనియర్ అసిస్టెంటు పోస్టులకు ఎస్. సి. లు ఎవరూ రావడం లేదా ? వెంకటేశ్వరా యూనివర్శిటీలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. షెడ్యూల్డు కాస్ట్ వారికి, షెడ్యూల్డు ట్రయిబ్సు వారికి కేటాయించిన వేకెన్సీలు ఫిలప్ చేయకుండా బ్యాక్‌లాగ్ ఉన్నాయి. దీనిమీద సభా కమిటీ వేస్తే వారు చేసిన మోసాలు బైట పడతాయని మనవి చేస్తున్నాను.

చైర్మన్ :— ఎస్. సి. వెల్ఫేరు కమిటీ అన్ని పార్టీల శాసన సభ్యులతో కూడిన కమిటీ. కనుక అది తీసుకొని వెంటనే దానిమీద మీ సీనియర్ ఆఫీసరుతో ఎంక్వయిరీ చేయించి మీరు యాక్షను తీసుకోవచ్చు.

శ్రీ కె. ఆదెన్న :— వాచ్ మెన్ పోస్టులకు ఎస్. సి. అభ్యర్థి దొరకక పోవడం ఏమిటి? ఇది చాలా శోచనీయమైన విషయం. ఇది చాలా ఇరెగ్యులర్. దీనిమీద ఒక సభా కమిటీని వేయమని చెప్పండి అధ్యక్షా.

శ్రీమతి వై. సీతాదేవి :— డాక్టరు పి. స్వామినాథన్, ఫార్మర్ వైస్ ఛాన్సలర్, నాగార్జున యూనివర్సిటీ, ప్రొఫెసర్ టి. దోణప్ప, వైస్ ఛాన్సలర్, తెలుగుయూనివర్సిటీ, జాయింటు సెక్రటరీ సెక్రటరీటు గవర్నమెంటు, సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు. వీరి ముగ్గురితో కమిటీ కానిస్టిట్యూట్ చేయడం జరిగింది. వారు వెంకటేశ్వరా యూనివర్సిటీకి 27, 28 తేదీలలో వెళుతున్నారు. వారు రెండు యూనివర్సిటీలు పూర్తి చేసారు. ఇప్పుడు వారు వెళ్ళేది మూడవ యూనివర్సిటీకి. వారు ఈ నెలాఖరుకు ఒక సమగ్రమైన రిపోర్టు మాకు ఇవ్వడం జరుగుతుంది. We are going the assurance. We will do justice to the whole thing. అని మీద్వారా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షను)

శ్రీ ఎమ్. ఓంకార్ :— అధ్యక్షా! ఇక్కడ ఒక టెక్నికల్ పాయింటు ఉంది. కొన్నిచోట్ల సెనేట్సు, సిండికేట్సు ఏమి చేస్తున్నారంటే ఏవైతే రిజర్వుడు పోస్టులు ఉన్నాయో వాటికి అభ్యర్థులు రాలేదని ఇంకొక కోటాకు మార్చడమనేది సాంప్రదాయంగా పెట్టుకున్నారు. ఎస్. సి. వెల్ఫేరు కమిటీ వారు కాని ఎస్. టి. వెల్ఫేరు కమిటీవారు కాని ఇదివరకు ఒక నిర్ణయం చేసారు. ఏవైనా ఖాళీలు ఉంటే ఎన్ని సంవత్సరాలు అయినాసరే ఆ వర్గం వారు వచ్చేవరకు ఆ ఖాళీలు అట్లాగే ఉంచాలి తప్ప మరొక వర్గంవారితో నింపకూడదని అన్నారు. కాని దీనిని పాటించడం జరగడం లేదు. ఇది చాలాచోట్ల జరుగుతున్నది. అలాగకాకుండా ఆ వర్గంనుంచి క్యాండిడేట్సు వచ్చేవరకు ఆ స్థానాలలో మరొక వర్గానికి బదిలీ చేయకూడదనే నిబంధన ఖచ్చితంగా అమలు జరుపుతారా?

శ్రీమతి వై. సీతాదేవి :— ఖచ్చితంగా జరుగుతుందని మనవి చేస్తున్నాను. జరుపబోతాము కూడా. 14-2-1989న ఆఫీసు ఆఫ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషనులో జరిగిన మీటింగులో దీనిని గురించి వైస్ ఛాన్సలర్లు డిస్కస్ చేయడం జరిగింది. దానిమీద ఒక రిజల్యూషను కూడా ఎడాప్టు చేయడం జరిగింది.

"Resolved that Selection of Teachers posts in Universities be taken as per the rule of reservation prescribed for S. C., S. T. and B. Cs and it must be followed rigorously. The posts should not be filled by non-categories in so far as the back-log in reservations are concerned. It will be done in a phased manner by special recruitment."

శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్ :— ఈ నోటిఫికేషను ఇచ్చేప్పుడే అవకతవకలు జరిగాయి. బి. సి. లకు కాని ఎస్. సి. లకు కాని ఎస్. టి. లకు కాని ఈ పోస్టులు కేటాయించామని ఆ నోటిఫికేషనులో లేదు. నోటిఫికేషను అయి ఇంటర్వ్యూలు అయిన తరువాత ఇక్కడినుంచి సెక్రటరీగారు ఏమైనా ఆదేశం ఇస్తే దానిని కన్వర్షన్ చేసుకొంటూ అన్ని ఇరెగ్యులర్‌గా చేయడం జరిగింది. ఈ సెలక్షనునే పూర్తిగా స్టాప్‌చేసి కొత్తగా రూల్సు ప్రకారంగా చేయడానికి సిద్ధంగా ఉన్నారా ? వైస్‌ఛాన్సలర్ గారికి ఎస్. సి., ఎస్. టి., బి. సి. లకు బ్యాక్‌లాగ్ ప్రకారం ఎన్ని ఖాళీలు ఉన్నాయో తెలియకుండా నోటిఫికేషను ఇచ్చారా ? దానిలో ఎస్. సి. క్యాండిడేట్సు ఇంటర్వ్యూకు వచ్చారు. ఇంటర్వ్యూకు వచ్చినవారు అనర్హులు అని వారిని ఓవర్‌లుక్ చేసింది నిజమా, కాదా ?

శ్రీమతి వై. సీతాదేవి :— అధ్యక్షా ! ఇది షార్టు నోటీసు క్వశ్చన్. 4, 5 రోజుల ముందే యూనివర్శిటీకి ఇన్‌ఫారమ్ చేయడం జరిగింది. ఫుల్ పర్టిక్యులర్స్‌తో రమ్మని ఇన్‌ఫారమ్ చేయడం జరిగింది. గవర్నరుగారి విజిట్‌వల్ల, వైస్‌ఛాన్సలర్ల కాన్ఫరెన్సు జరగడంవల్ల ఆలస్యం అయింది. సమగ్రమైన వివరాలు తీసుకొనివచ్చి సభాసమక్షంలో ఉంచుతాను.

శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్ :— ఇది క్వయిట్ ఇరెగ్యులర్. ఈ క్వశ్చన్‌ను పోస్టుపోన్ చేయండి అధ్యక్షా. It is quite irregular. When the question comes before the House, they must come with facts and figures. Let the question be postponed.

శ్రీ వి. శ్రీరాములు :— ఎస్. సి., ఎస్. టి., రిజర్వేషన్సు సక్రమంగా అమలు జరగడం లేదని 1987-88 కమిటీ రిపోర్టులో స్పష్టంగా చెప్పడం జరిగింది. బి. సి.లకు ఉన్న 25 శాతం రిజర్వేషనుకు కూడా ఇదే గతి పడుతున్నదని ఉస్మానియా విశ్వవిద్యాలయం లెక్కలు చెపుతున్నాయి—20 శాతం కూడా అమలు జరగలేదు. కమిటీలు వేస్తున్నారు—కాదనడం లేదు, ఉద్యోగులలో అసంతృప్తివల్ల, నిరుద్యోగులలో వస్తున్న అసంతృప్తివల్ల, సిక్స్ పాయింట్ ఫార్ములా కూడా పాటించకపోవడంవల్ల వచ్చిన ఉద్యమాలు దృష్టిలో పెట్టుకోవాలి. ఇప్పుడైనా రిజర్వేషన్సు పాటించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నట్లయితే అన్ని యూనివర్శిటీలలో జరిగిన సంగతులు తెలుసుకోడానికి ఒక హౌసు కమిటీ వేస్తారా ? వెంకటేశ్వరా యూనివర్శిటీలో క్వాలిఫికేషన్సు లేని వారికి కూడా ఇచ్చారు. కేవలం కొంతమందికి కమ్యూనిటీ ప్రాతిపదికన ఇచ్చారు. ఈ ఎలిగేషన్సు అన్ని పత్రికలలో వచ్చాయి. ఈ అవకతవకలు రూపుమాపడానికి హౌసు కమిటీ వేసి పరిశీలన చేస్తారా ? 10:10

శ్రీ కె. సత్యనారాయణ (ఇబ్రహీంపట్నం) :— ఈ కమిటీలో నేను కూడా సభ్యుడిని. ఓంకార్‌గారు చెప్పినట్లు—ఎస్. సి., ఎస్. టి., అభ్యర్థులు దొరకడం లేదని నాన్ ఎవైలబిలిటీ సర్టిఫికేటు తీసుకుని ఇతరులను

నియామకం చేసిన సంగతి గమనించాము—ఆ యూనివర్శిటీలకు వెళ్ళి పరిశీలించినప్పుడు. వీటికి సవివరమైన కారణాలు తెలుసుకోవలసిన అవసరం ఉంది. అందుకని హౌసు కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :— ఆల్‌రడీ కమిటీ ఉంది—ఆ రిపోర్టు రానివ్వండి, వెల్‌ఫేర్ కమిటీ రిపోర్టు ఇప్పుడు టేబిల్ మీద ఉంది. రిజర్వేషన్సు తప్పకుండా పాటిస్తాము. I am giving assurance on that.

శ్రీ కె. సత్యనారాయణ :— సంవత్సరాల తరబడి కమిటీలు రిపోర్టులు ఇస్తున్నాయి—రిజర్వేషన్సు మాత్రం అమలు జరగడం లేదు. సభా సంఘం ఏర్పాటు చేయండి.

శ్రీ వి. శ్రీరాములు :— ఆల్‌రడీ కమిటీ వేశాము—అది చూస్తుంది అన్నారు. ఎస్. సి., ఎస్. టి., బి. సి.లకు రిజర్వేషన్సు సక్రమంగా ఇవ్వకుండా ప్రభుత్వం వారిని సర్వనాశనం చేస్తున్నది. సక్రమమైన మార్గంలో పెట్టడానికి హౌస్ కమిటీ ఎందుకు వేయకూడదు ?

ఛైర్మన్ :— బి. సి., ఎస్. సి., ఎస్. టి.లకు సపరేట్ వెల్‌ఫేర్ కమిటీస్ ఉన్నాయి. వాటిలో అన్ని పార్టీల సభ్యులు ఉన్నారు. ఆ కమిటీలు చెప్పినవి అన్నీ కన్సిడరేషన్‌లోకి తీసుకుంటే హౌసు కమిటీ వేసినట్లే అవుతుంది.

శ్రీ వి. శ్రీరాములు :— యూనివర్శిటీలకు ప్రత్యేకంగా రిజర్వేషన్సు విషయంలో సపరేట్ హౌసు కమిటీ వేయమని కోరుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :— స్వామినాథన్ కమిటీ ఆల్‌రడీ ఉంది. We will ask him to present his report immediately. We will see that reservations of S. Cs., S. Ts. and B. Cs. are implemented సభా ముఖంగా ఖచ్చితంగా చెపుతున్నాను—బ్యాక్‌లాగ్ లేకుండా—బ్యాక్ లాగ్ ఉంటే రిజర్వేషను చేయమంటూ—సమగ్రమైన చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

ఛైర్మన్ :— మొత్తం కమిటీ రిపోర్ట్సు అన్నీ మంత్రి పరిశీలిస్తామని అంటున్నప్పుడు వేరే హౌసు కమిటీ అవసరం లేదు.

స్వల్ప వ్యవధి ప్రశ్న-వ్రాతరూప సమాధానములు ముగిసినవి.

## సభా కార్యక్రమము

శ్రీ వి. శ్రీరాములు :— తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఒకే ఒక ప్రాజెక్టు-శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గత ఆరేళ్ల నుంచి కాల్వలు త్రవ్వడానికి - వరల్డ్ బ్యాంక్ అని - చివరికి వరల్డ్ బ్యాంక్

ఒప్పుకున్నా - సెవెన్త్ రిచ్‌లో చేయకుండా - రిటైర్డ్ ఎస్. ఇ. సి., సి. ఇ. గా వేసి, ఆ సి. ఇ., అప్పటి సెక్రటరీ వాళ్ల బంధువును హుజూరాబాదులో వేసి - లోయెస్ట్ టెండర్ వారికి ఇవ్వకుండా - సెకెండ్ లోయస్ట్ వారికి ఇచ్చి 30-40 లక్షల రూపాయలు నష్టం చేస్తున్నారు. శ్రీరాంసాగర్ పనిలో ఉన్న ఈ కంట్రాక్టరు, సి. ఇ., ఎస్. ఇ., గత సెక్రటరీ ఒకే కమ్యూనిటీకి చెందిన వారై వారందరూ కుమ్మక్కై ప్రభుత్వానికి నష్టం కలుగజేస్తున్నారు. దీని విషయంలో 304 ఇచ్చాము. ముఖ్యమంత్రిగారికి మెమోరాండము ఇచ్చాము. 8.4 కోట్ల రూపాయలు లోయస్ట్ టెండర్ వేస్తే - 8.5 కోట్ల రూపాయలు వేసిన వారికి ఇచ్చే ప్రయత్నం జరుగుచున్నది. అగస్టులో టెండర్ ఇస్తే, ఫిబ్రవరి అయిపోయి, ఇప్పుడు మార్చిలో ఉన్నాము. ఫైనల్ కాకుండా పనులు అన్నీ ఆగిపోవడం జరిగింది. ఎస్. సి., సి. ఇ., కుమ్మక్కయి కుంభకోణం చేస్తున్నారు. 304 ఇచ్చాము - దయచేసి ఎలా చేయాలి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి కృష్ణారావు కమీషన్ ఇచ్చిన రిపోర్టు ఈ వేదిక మీద పెట్టడానికి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే డిజలవ్ చేసినట్లు వచ్చింది. స్పీకర్ టేబిల్ మీద పెట్టే విషయం ప్రకటిస్తామని అన్నారు....

ఛైర్మన్ :— ప్రకటిస్తాము.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఎడ్యుకేషన్ మినిస్టర్ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ వారు ఈ సభకు సమాచారం ఇవ్వడానికి కాన్వొకేషన్ అడ్డం వచ్చిందని అన్నారు - ఇది చాలా సీరియస్‌గా తీసుకొంటున్నాను. శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ఈజ్ ఎ క్రియేచర్ ఆఫ్ దిస్ అసెంబ్లీ - ఒక లెజిస్లేషన్ పాస్ చేసి సృష్టించిన అటానమస్ ఇనిస్టిట్యూషన్ అది - వారు అసెంబ్లీకి సమాచారం ఇవ్వకుంటే— Sri Venkateswara University was created by this Assembly. ఎందుకు సమాచారం తెప్పించి లేకపోయారు ? అక్కడ కాన్వొకేషన్ జరిగింది- అందువల్ల సమాచారం ఇవ్వలేకపోయారు అనడాన్ని ఈ సభ క్షమించకూడదు. They must be hauled up and reprimanded; and the Minister for Education should also be hauled up and reprimanded.

ఛైర్మన్ :— రిపోర్టు ఇప్పుడు ఇవ్వడం జరిగింది.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— నా నియోజకవర్గంలో శక్తి ఫైనాన్స్ కంపెనీ అని ఒక బోగస్ కంపెనీ పెట్టి, ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దోపిడీ చేస్తున్నారు - జి. సుందరయ్య అనే ఆయన నుంచి 40 వేల రూపాయలు తీసుకున్నారు - ఆయనకు ఉద్యోగం ఇవ్వలేదు - కంపెనీ మూసివేశారు. అక్కడ ఉన్న పోలీసులకు కంప్లెయింట్ చేసినా ఏక్షను తీసుకోవడం లేదు. హోమ్ మంత్రిగారు ఇక్కడ ఉన్నారు - అతని డబ్బు అతనికి ఇప్పించి, వారిని అరెస్టు చేయాలని హోమ్ మంత్రిగారిని కోరుతున్నాను.

Chairman :— Home Minister may please take note of it.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— అది నోట్ చేసుకుని తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

డా॥ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) :— జౌళి కార్మికులు 14వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు – ప్రభుత్వం ఏ. పి. టెక్స్టైల్ రికమండ్ చేసినా జి. ఒ. 563 డేటెడ్ 13-6-1981 అమలు జరగడం లేదు. అందువల్ల 14వ తేదీ నుంచి కార్మికులు రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు.
10.20 దీని గురించి సంబంధిత లేబరు కమీషనరుగారికి వినతి పత్రము ఇచ్చినా చర్యలు తీసుకోవడం లేదు. మీకు కూడా వినతి పత్రము ఇవ్వడం జరిగింది. దయచేసి దీని మీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ హెచ్. బి. నర్సేగౌడు :— ఈ నెల 15వ తేదీన పడిన వడగళ్ల వర్షము వలన అనంతపురంలో కొన్ని వేల గుడిసెలు, కొన్ని వేల ఇండ్లు, భవనాలు, కార్యాలయములు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయములు పాడైపోయి కోట్ల కొలది రూపాయలు నష్టము కలిగినది.......

ఛైర్మను :— మీరు ఇచ్చిన నోటీసు ఎడ్మిట్ చేయడం జరిగింది. రేపు డిస్కషన్‌కు వస్తున్నది.

శ్రీ కె. ఆదెన్న :— ప్రకాశం జిల్లాలో అనేక గ్రామాలలో తీవ్ర అనావృష్టి పరిస్థితుల వలన మంచినీటి కొరత ఏర్పడినది. దాని గురించి నేను 304 రూలు క్రింద నోటీసు ఇచ్చాను. దానిని అనుమతించవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా నా నియోజకవర్గంలో ఒక హరిజన లేడీని రేప్ చేసి మర్డరు చేశారు........

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— రాష్ట్రములో చాలా జిల్లాలలో ఇంటర్మీడియేట్, డిగ్రీకోర్సులు చదువుచున్న బి.సి., యస్.సి. విద్యార్థులకు యివ్వవలసిన మెస్ చార్జెస్, స్కాలర్‌షిప్స్ విషయంలో యింతవరకు పే చేయవలసిందిగా ఆదేశాలు యివ్వలేదు. యిదివరకు మంత్రిగారు కూడా చెప్పారు. కరీంనగరు జిల్లాకు సంబంధించి యింతవరకు ఎటువంటి ఆదేశాలు యివ్వలేదు. సోషల్ వెల్ఫేరు బడ్జెట్ అయిన తరువాత – యిందులో ఎవరో అధికారులు దుర్వినియోగం చేశారని అంటూ అందుకు విద్యార్థులను బలి పశువులను చేయడం మంచిది కాదు. వారు ఎగ్జామినేషన్సుకూడా వ్రాయలేకుండా వున్నారు. మెస్ ఛార్జెస్, స్కాలర్‌షిప్స్ రాలేదు అని, మీరు యిప్పుడైనా వెంటనే వారికి మెస్ ఛార్జెస్, స్కాలర్‌షిప్స్ పే చేయాలని ఆదేశిస్తూ అన్ని జిల్లాలకు ఆదేశాలు మంత్రిగారు పంపించుతారా ?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— యిస్తాను ........ నేను చెక్అప్ చేస్తాను.

ఛైర్మన్ :— చెకప్ చేయండి.

డాక్టర్ యస్. వేణుగోపాలాచారి :— అధ్యక్షా ! నేను యిందాక రైజ్ చేసిన ఇస్యూ మీద మంత్రిగారిని సమాధానం చెప్పమనండి. మంత్రిగారు యిక్కడే ఉన్నారు.

ఛైర్మన్ :— జీరో హవర్‌లో మీరు మాట్లాడి అప్పడికప్పుడే సమాధానం కావాలంటే ఎట్లాగండి ........ మంత్రిగారు నోట్ చేసుకుంటారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— పార్లమెంటులో 18 సంవత్సరముల వయస్సు కలిగిన వారికి ఓటింగు హక్కు కలిగిస్తూ ఒక చట్టము తీసుకుని వచ్చారు. ఆ ఏక్టులో రాష్ట్ర శాసన సభలు కూడా పాసు చేయాలని ఒక క్లాజు పెట్టారు. మనం కూడా పాసు చేసినాము. కాని అది ఇంప్లిమెంటేషనుకు వచ్చేటప్పటికి సక్రమంగా ఇంప్లిమెంటు కావడం లేదు. దానికి ఫిబ్రవరి 28 తేది ఆఖరు అని పెట్టారు. తేది అయిపోయినాక కూడా ఇంప్లిమెంటు చేయుడం జరగడం లేదు. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్సును యిస్తామని చెప్పినారు. కాని యింతవరకు యివ్వలేదు. దీని విషయం గురించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :— శ్రీకాకుళం జిల్లాలో మట్టవలస రిజర్వాయరు విషయంలో ల్యాండు సర్వేలో అవకతవకలు జరుగుతున్నవి అని అక్కడ దురుద్దేశ పూర్వకంగా, రాజకీయ ప్రేరణతో జరుగుతున్నాయని దాని మీద కాలింగ్ ఎటెన్షను నోటీసు యిచ్చాను. యిది చాలా సీరియస్ విషయం.....

ఛైర్మన్ :— అది పరిశీలించడం జరుగుతున్నది. మీరు ఛాంబరులో కలవండి.

శ్రీ టి. సీతారాం :— మంత్రిగారు యిక్కడే ఉన్నారు. వారు చెప్పవచ్చు. దీని మీద రిపోర్టు ఈ శాసన సభ సమావేశాలు ముగిసే లోపల తెప్పించుతారా? అక్కడ ల్యాండు సర్వేలో చాలా అవకతవకలు జరుగుచున్న వని రాజకీయ నాయకులు కొంతమంది ప్రేరేపణతో దురుద్దేశ పూర్వకంగా జరుగుతున్నట్లు తెలుస్తున్నది. దీని మీద సమగ్రమైన రిపోర్టు సభాముఖంగా యిప్పించాలి. ఆ విధంగా మంత్రిగారికి తమరు ఆదేశాలు యివ్వండి. వంశధార మీద 304 రూలు క్రింద నోటీసు యిచ్చాను........

ఛైర్మను :— దీని పరిస్థితి హౌస్‌లో తెలుసుకోవాలంటే ఎట్లాగు ? మీరు ఛాంబరుకు రండి.

శ్రీ సి. ఆనందరావు :— జీరో అవర్‌లో ఏదో ఒకటి రెండు నిమిషాలు ఏమైనా విషయాలు సభ్యులు సభ దృష్టికి తీసుకుని వస్తే అధ్యక్షా ! ప్రతి విషయానికి తమరు జవాబు చెప్పనక్కరలేదు. కన్‌సర్న్డ్ మినిష్టరు గారు నోట్ చేసుకుని చర్యలు తీసుకునే పద్ధతి ఉంది. దానికి వెంటనే సమాధానం కావాలనే పద్ధతి మంచిది కాదు. మీరు చెప్పండి. మంత్రులు నోట్ చేసుకుంటారు.

శ్రీ జి. నాగిరెడ్డి :— గౌరవ సభ్యులు శ్రీ సీతారాం గారు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. వివరాలు తెప్పించుకొని సభ ముందు పెడతాను.

శ్రీ డాక్టరు యస్. వేణుగోపాలాచారి .— అధ్యక్షా! నేను యిందాక రైజ్ చేసిన విషయంలో అక్కడ జి. ఒ. ఇంప్లిమెంటు చేయడం లేదు. మంత్రిగారు యిక్కడనే ఉన్నారు. దయచేసి వారిని జవాబు యివ్వమనండి.

శ్రీ టి. సీతారాం :— శ్రీకాకుళం జిల్లాలో వంశధార గురించి వంశధార పోరాట సమితి అని ఒక సమితిని ఏర్పాటు చేశారు. ప్రజలు ఆందోళన చేస్తున్నారు. పార్లమెంటులో కూడా చేస్తున్నారు. దీని గురించి శాసనసభలో చర్చించి దీనికి ఒక పరిష్కార మార్గము కనుక్కునేందుకు ప్రభుత్వం చేయాలని దీని గురించి చర్చించాలని కోరుతున్నాను.

ఛైర్మను :— మీరు చెప్పింది మంత్రిగారు విన్నారు. యిప్పుడే ఆన్సరు కావాలంటే ఎట్లాగు. టేబుల్ మీద పెడతామన్నారు, మీరు కంపెల్ చేయడం మంచిది కాదు.

శ్రీ బి. జనార్ధన్ :— వేణుగోపాలాచారి గారు కార్మికులకు జి. ఒ. ఇంప్లిమెంటు చేయడం లేదని చెబుతున్నారు. నేను నోట్ చేసుకొని ప్రభుత్వ పరంగా దీని మీద తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డాక్టరు కె. వీరయ్య :— స్పీకరు గారి విధేయత అని కాంగ్రెసు పార్టీ వారు గవర్నరు గారిని కలిసినప్పుడు తెలుగుదేశం పార్టీ వారికి విధేయత ప్రకటిస్తున్నారని వారు వ్యంగ్యంగా ఒక బాణము లాంటిది వదిలారు.........

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అది చర్చించకూడదు. గవర్నరు గారి గురించి ........

Dr. K. Veeraiah (Vemuru) :— Sir, She cannot insult the House and must have respect for this House.

## ప్రకటన

### వాయిదా ప్రతిపాదనకు అవసరమైన సమయం, సందర్భం, విషయం గురించి.

Chairman :— Placing the Enquiry Report on the Table of the House cannot be a subject matter of Adjournment Motion. Adjournment Motions are intended for raising a matter of grave public importance of very recent occurance. This is neither a matter of

recent occurance nor a matter of urgent public importance warranting the Adjournment of the House. The Members can avail from other opportunities to raise this issue.

The Adjournment Motion given by Sri K. Yanadi Reddy and Sri N. Srinivasul Reddy is disallowed.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అయితే ప్రివిలేజ్ మోషన్ మీద ఇచ్చిన రూలింగ్ కాపీని టేబుల్ మీద పెట్టించండి.

ఛైర్మన్ :— అలాగే టేబుల్ మీద పెట్టిస్తాను.

## రూలు-304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన విషయములు

### (1) నెల్లూరు జిల్లా కనిగిరి మండలంలోని బక్క మాలకొండయ్య హత్యను గూర్చి

హోం శాఖా మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి) :— వీరనకొల్లు గ్రామస్థ పెద్దయ్య కుమారుడు, చనిపోయిన బక్క మాలకొండయ్య మేనల్లుడు అయిన నెమ్మికంటి మస్తాన్ అనే ఆయన 19-1-1989 తేదీ రాత్రి 11-30 గంటలపుడు వ్రాతపూర్వకంగా ఇలా రిపోర్టు చేశారు. 19-1-1989 తేదీ ఉదయం బక్క మాలకొండయ్య తన మిరప తోటకు నీరు పెట్టడానికై పొలానికి వెళ్లి రాత్రి 7 గంటల వరకు ఇంటికి తిరిగి రాలేదని ఆయన పేర్కొన్నారు. బక్క మాలకొండయ్యను వెదకడానికి ఇతరులతో పాటు తాను మిరపతోట వద్దకు వెళ్లగా అక్కడ సాగునీటి కాలువ గట్టున ఆయన మృత దేహాన్ని కనుగొన్నామని, ఆయన ఎడమ చేతిలో విద్యుత్ తీగ ఉన్నదని, ఆ తీగ సమీప విద్యుత్ స్థంభం నుండి వ్రేలాడుతున్నదని ఆయన చెప్పారు. కనిగిరి సబ్ ఇన్‌స్పెక్టరు, క్రిమినలు ప్రొసీజరు కోడులోని 174వ సెక్షను క్రింద కేసును రిజిష్టరుచేసి, దర్యాప్తు చేపట్టారు. ఆయన మరుసటి రోజు ఉదయం మృతుని భార్య, తదితర బంధువుల సమక్షంలో మృత దేహానికి శవ పంచాయతీ నిర్వహించారు. వారు ఎట్టి అనుమానాన్ని వ్యక్తపరచలేదు. శవ పంచాయతీ నిర్వహించే సమయంలో మండల రెవిన్యూ అధికారి, కనిగిరిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ అసిస్టెంటు ఇంజనీరు కూడా హాజరయినారు. విద్యుత్ ఘాతంవల్ల మరణం సంభవించి ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. సబ్ ఇన్‌స్పెక్టరు శవ పరీక్ష కోసం మృతదేహాన్ని కావలిలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. డాక్టరు సుమతి అదే రోజున కావలిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించారు. 10-30

అదే రోజున ఇతరులతోపాటుగా మృతుని భార్య నెల్లూరులోని పోలీసు సూపరింటెండెంటుకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. మరణం విద్యుత్ ఘాతం కారణంగా సంభవించినది కాదని, అది హత్యకేసు అని వారు పేర్కొన్నారు. మరణం కారణం గురించి తెలుసుకోవడానికై పోలీసు సూపరింటెండెంటు కావలిలోని వైద్య అధికారికి టెలిఫోను చేయగా గొంతు నులిమినందువల్ల మరణం సంభవించినట్లు ఆయనకు తెలియచేయడమయింది. వైద్యుల అభిప్రాయాన్ని కనుగొని ఐ.పి.సి. 302 సెక్షనుకు మార్చవలసిందిగా కనిగిరి పోలీసు స్టేషను సబ్ ఇన్‌స్పెక్టరుకు పోలీసు సూపరింటెండెంటు వెంటనే తెలియజేసారు.

పోలీసు సూపరింటెండెంటు ఆత్మకూరు డి.ఎస్.పి.ని వెంటనే గ్రామానికి వెళ్లి, దర్యాప్తు చేపట్టవలసిందిగా ఆదేశించి, పటిష్టవంతమైన పర్యవేక్షణ కోసం అదనపు పోలీసు సూపరింటెండెంటును కూడా పంపారు. అదనపు పోలీసు సూపరింటెండెంటు సంఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించి కేసును దర్యాప్తు చేశారు. విద్యుత్ ఘాతంవల్ల మరణం సంభవించిందని ఈ విషయంలో ఎటువంటి అక్రమ చర్యకు తావులేదని ఆయన పోలీసు సూపరింటెండెంటుకు తెలియజేశారు.

ఈ మరణం విషయంలో స్పష్టమైన అభిప్రాయానికి వచ్చేందుకువీలుగా రెండోసారి శవపరీక్ష నిర్వహించడానికి వీలుగా గ్రామాన్ని సందర్శించవలసిందిగా తిరుపతిలోని ఎస్. వి. వైద్య కళాశాల ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసరును కోరుతూ ఒక లేఖను కనిగిరి పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు ద్వారా పోలీసు సూపరింటెండెంటు పంపారు.

ఫోరెన్సిక్ నిపుణుడు గ్రామాన్ని 31-1-1989వ తేదీన సందర్శించారు. కనిగిరి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు శవాన్ని త్రవ్వి తీయించారు. ఫోరెన్సిక్ నిపుణుడు రెండవసారి శవపరీక్షను జరిపి, మృతుడు విద్యుత్‌ఘాతం వల్ల మరణించాడని, గొంతుక ఎముక మరణం తర్వాత విరిగిందని అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి దర్యాప్తు జరుగుతున్నది.

**(2) 1988 సెప్టెంబరులో వచ్చిన వరదలవల్ల వరాహనదికి యస్. రాయ వరం మండలంలోని పెద ఉప్పలం గ్రామంవద్ద పడిన గండ్లను గూర్చి.**

శ్రీ కె. సూరరాజు (పాయకరావుపేట) :— అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లా, యస్. రాయవరం మండలం, పెద్ద ఉప్పలం గ్రామం వద్ద గత సంవత్సరము సెప్టెంబరులో వచ్చిన వర్షాలవల్ల వరాహనదికి వరదలువచ్చి మూడు చోట్ల గండ్లుపడి 100 మీటర్లు, 180 మీటర్లు, 20 మీటర్లు వరకు

1988 సెప్టెంబరులో వచ్చిన వరదలవల్ల వరాహనదికి
యస్. రాయవరం మండలంలోని పెద ఉప్పలం
గ్రామంవద్ద పడిన గండ్లను గూర్చి

గండ్లుపడి పంటలకు విపరీతంగా నష్టము కలిగింది. దాదాపు 10 వేల ఎకరాలలోని పంట కొట్టుకొని పోవడమే కాకుండా, పరిసర గ్రామాల జనాభా ఎంతో నష్టాలకు గురయిన ప్రాంతమది. అయితే ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రిగారికి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. వెంటనేవారు సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చి, తక్షణమే గండ్లను పూడ్చమని ఆదేశాలిచ్చారు. వెంటనే కలెక్టరు వీటికై 60 వేల రూపాయులు గ్రాంటు మంజూరుచేసి, గండ్లను తాత్కాలికంగా పూడ్చడం జరిగింది. అది ఇంతవరకు కంప్లీటుగా పూడ్చలేదు. వచ్చే వర్షాకాలంలో తిరిగి 10 వేల ఎకరాలలోని పంట కొట్టుకొని పోవడమే కాకుండా, పరిసర గ్రామాలకు ముంపు ఏర్పతుంది. ఇర్రిగేషన్ మంత్రిగారు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి :— 1988వ సంవత్సరము సెప్టెంబరు నెల 3వ వారములో వరాహనది పరివాహక ప్రాంతములో కురిసిన అతివృష్టి వలన వరాహనదికి ఆకస్మిక వరదలు సంభవించిన మాట వాస్తవము. దీని ప్రభావముచే వరాహ నది శాఖయైన పెద్ద ఉప్పలాం నది కుడిగట్టునకు మూడు పెద్ద గండ్లు సర్వసిద్ధి రాయవరం మండలములోని పెద్ద ఉప్పలాం గ్రామంవద్ద పడినవి. ఈ గండ్లు వరుసగా 105 మీటర్లు, 22 మీటర్లు మరియు 185 మీటర్లు పొడవున ఏర్పడినవి. వీటివలన సుమారుగా 800 ఎకరములు పంట భూములు మూడు, నాలుగు రోజుల వ్యవధి వరకు ముంపునకు గురియైనవి. తద్వారా 200 ఎకరములలో నున్న సశ్యములు పాక్షికముగా దెబ్బ తిన్నవి.

యుద్ధ ప్రాతిపదికపైన అక్టోబరు 1988లో తాత్కాలికముగా పై మూడు గండ్లు పూడ్చడమైనది. తదుపరి శాశ్వత ప్రాతిపదికపై పై మూడు గండ్లు మంజూరు చేయబడి ఫిబ్రవరి 1989లో చేపట్టబడి ఏప్రియల్ 1989 జూన్ మాసాంతమునకు పూర్తి గావించు ప్రయత్నములు కొనసాగుచున్నవి.

శాశ్వత ప్రాతిపదికపై, పై మూడు గండ్లు పూడ్చుటకు టెండర్లు కోరబడి పనులు చేపట్టబడినవి. ఇప్పటి వరకు రూ. 1,00,000 గండ్లు పూడ్చుటకై ఖర్చు చేయుడమైనది.

పై పనులను రాష్ట్ర వరద కంట్రోలు నిధుల నుండి ఇచ్చుటకు, ఈ పనులు అట్టి వరద కంట్రోలు బోర్డు అనుమతి ముందుగా పొందవలసిన అగత్యము వున్నది. అయిననూ ఇట్టి అత్యవసర పరిస్థితులలో వరద కంట్రోలు బోర్డు యొక్క పూర్వామోదమును పొందనందున, అత్యవసర పరిస్థితి వివరిస్తూ వెంటనే వరద కంట్రోలు నిధుల నుండి నిధులు విడుదల చేయుటకు

భారీ చీఫ్ ఇంజనీరుగారు ప్రతిపాదనలు త్వరలో పంపుచున్నారు. అవి వచ్చిన వెను వెంటనే పరిశీలించి తగు ఉత్తర్వులు డైరెక్టుగా జారీ చేయబడును.

శ్రీ కె. నూకరాజు :— అక్కడ కొట్టుకొని పోయిన భూములున్నాయి. ఆ రైతాంగానికి ఏరకమైన ఆర్థిక సహాయం చేయలేదు. మంత్రిగారు చొరవ తీసుకొని వారికి ఆర్థిక సహాయం కలుగజేస్తారా? ఈ వరాహ నదికి తరచు వరదలు వచ్చి, ప్రజలకు ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నవి. వరాహనది దగ్గరున్న ఇందేసం వాగువద్ద ఒక రిజర్వాయర్ కట్టినట్లయితే సముద్రములోకి నీరు వృధా పోకుండా, పంట భూములకు ఎలాటి నష్టము కలుగకుండా అనుకూలంగా వుంటుంది. కనుక, ఈ ఇందేశం వాగువద్ద రిజర్వాయర్‌ను ఏర్పాటుచేస్తే, నక్కపల్లి మండలం, ఎస్. రాయవరం మండలం, ఎలమంచిలి మండలం, కోటవురట్ల మండలంలలోవున్న నాలుగు ప్రదేశాల రైతాంగానికి వ్యవసాయానికి అనుకూలంగా వుంటుంది. గౌరవనీయ ముఖ్యమంత్రిగారు, గౌరవనీయ మంత్రిగారు స్టేట్‌లో ఎన్నో చెక్ డ్యామ్స్, రిజర్వాయర్స్ శాంక్షన్ చేశారు. మా ప్రాంతము చాలా వెనుకబడిన ప్రాంతము, పాయకరావుపేట అనావృష్టి పీడిత ప్రాంతము, కనుక, వెంటనే చొరవ తీసుకొని, సానుభూతితో పరిశీలనచేసి, ఇందేశం వాగువద్ద రిజర్వాయర్‌కు అనుకూలంగా వుంటుంది, కాబట్టి వెంటనే తగు చర్యలు గైకొనవలెనని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి :— ఇందేశం వాగువద్ద వరాహ నది మీద రిజర్వాయర్ కట్టే అంశం ఇంతకు ముందే ప్రభుత్వము పరిశీలన చేసింది. దీనిమీద అప్పుడు సర్వే జరిపితే, ఇది అత్యంత సారవంతమైన భూమి, ఎక్కువగా ఇక్కడ ముంపుకు గురవుతూ వుంటుందనే ఉద్దేశము సర్వే రిపోర్టు వెల్లడించడంవల్ల ఇది ఫీజిబుల్ కాదని అప్పట్లో అభిప్రాయం పడడం జరిగింది. గౌరవ సభ్యులు ఇపుడు సభ దృష్టికి తీసుకొని వచ్చారు. కనుక దానిపై సబ్‌మర్జిబుల్ ఏరియాను తగ్గించి, రీసర్వే చేసి, ఏమయినా ఫీజిబులిటీని తీసుకొని రావడానికి అవకాశం వుంటుందేమో ప్రభుత్వము పరిశీలన చేస్తుందని మనవి చేస్తున్నాను.

ఇసుక మేట విషయం— అక్కడ వుప్పెనగాని, వరదలుగాని వస్తే వీటికి ఇచ్చే కాంపెన్‌సేషన్ వుంది. కాని ఎక్కువగా వర్షాలు రావడంవల్ల వచ్చే ఇసుక మేటలకు సంబంధించి, ఈ ఇసుక మేటలకు ప్రభుత్వము బాధ్యత వహించడం సాధ్యము కాదని మనవి చేస్తున్నాను.

# ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన ప్రజాప్రాముఖ్యతగల విషయము

## కృష్ణా జిల్లాలో టాక్సీ డ్రైవర్ల హత్యను గూర్చి

శ్రీ ఎ. మాధవరెడ్డి :— అధ్యక్షా! కృష్ణా జిల్లాలో టాక్సీలు డ్రైవర్లతో సహా కనిపించకుండా పోవటానికి టాక్సీ డ్రైవర్లు దారుణంగా హత్య కావింప బడటానికి సంబంధించిన నాలుగు కేసులు నమోదు అయ్యాయి. నలుగురు టాక్సీ డ్రైవర్లు కార్లతో సహా కనిపించటం లేదని నాలుగు కేసులు నమోదు అయ్యాయి. మొత్తం 8 కేసులు నమోదు అయినాయి.

టాక్సీ డ్రైవర్ల దారుణ హత్యకు సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:—

1. తూర్పు గోదావరిజిల్లా కుమ్మరిపాలెం నివాసితుడు శ్రీ వి. అప్పారావు నెం. ఎ.ఐ.జె. 2223 అంబాసిడరు కారు డ్రైవరు. ఆయన మృత దేహం కారు ముందు, వెనుక సీట్ల మధ్యన పడివుంది. కృష్ణా జిల్లా పునాదిపాడువద్ద బొప్పన ఆయిల్ మిల్సు దగ్గర మురుగు కాల్వలో కారు పడివుండగా కనుగొనటం జరిగింది. కంకిపాడు పోలీసు స్టేషనులో నేరం నెం. 156/88 గా కేసు నమోదు చేసారు. దర్యాప్తు కొనసాగుతున్నది.

2. హైదరాబాదు, అఫ్జల్‌గంజ్ నివాసితుడు నెం. ఎ.డి.టి. 2603 కారు డ్రైవరు శ్రీ రియాజ్ మృతదేహాన్ని 20-11-1988న నందిగామ పొలిమేరలవద్ద మున్నేరు నదీ జలాల్లో తేలుతూ వుండగా కనుగొనడం జరిగింది. నందిగామ పోలీసు స్టేషనులో నేరం నెం. 199/88గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

3. విజయవాడకు చెందిన నెం. ఎ.ఎ.కె. 9798 టాక్సీ డ్రైవరు శ్రీ వీరరాఘవయ్య మృతదేహాన్ని 4-2-1989న నిజామాబాదు జిల్లా దోమకొండ పోలీసు స్టేషను హద్దులలో నెం. 7 జాతీయ రహదారి ప్రక్కన 57 కి. మీ. రాయి దగ్గర పొలాల్లో కనుగొనడం జరిగింది. దోమకొండ పోలీసుస్టేషనులో నేరం నెం. 20/89గా కేసును నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

4. 28-1-1989న పునాదిపాడు, ఉప్పలూరుల మధ్య నెం. ఎ.హెచ్.జె. 2270 అంబాసిడరు కారు డ్రైవరు, నూజివీడు గ్రామానికి చెందిన కె. శ్రీనివాసరావు మృతదేహం రోడ్డు ప్రక్కన పడివుండడం, తలుపులు తెరచి వున్నట్టి కారును కనుగొనడం జరిగింది. కంకిపాడు పోలీసు స్టేషనులో నేరం నెం. 20/89గా కేసును నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో దర్యాప్తు జరుగుతున్నది.

కృష్ణా జిల్లాకు చెందిన ఈ క్రింది నలుగురు టాక్సీ డ్రైవర్లు కనిపించడం లేదు:—

1. తెప్పల్లి నివాసి శ్రీ ఖాషా నెం. ఎ.ఇ.కె. 2747 కారు డ్రైవరు. 23-2-1989 నుండి కారుతో సహా కనిపించకుండా పోయినట్లు తెలియ వచ్చింది.
2. శ్రీ హమీద్ ఖాన్ నెం. ఎ.ఐ.సి. 2258 కారు డ్రైవరు 29-5-1988 నుండి కారుతో సహా కనిపించడంలేదు.
3. ఉయ్యూరు వాస్తవ్యుడు, శ్రీ ఇబ్రహీం. నెం. ఎ.ఇ.కె. 5369 టాక్సీ డ్రైవరు 15-1-1989 నుండి కారుతో సహా కనిపించడం లేదు.
4. శ్రీ బి. మల్లేశ్వరరావు టాక్సీ నెం. 3415 డ్రైవరు 22-12-1988 నుండి కారుతో సహా కనిపించడంలేదు.

నేరస్థులను కనుగొనడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

కృష్ణా జిల్లాలో ఫిర్యాదుచేసిన ఏ సంఘటనలోనూ ఇంతవరకు నేరస్థులు ఎవ్వరూ అరెస్టు కాలేదు. ఇది చాలా తీవ్రమయిన విషయం గనుక ఆ కేసులన్నింటిని సి.ఐ.డి.చే దర్యాప్తు చేయించటానికి అప్పజెప్పబడి, నివేదికను ప్రభుత్వానికి అందజేయుమని కోరడం జరిగింది.

ఉ. 10-40 శ్రీ ఎం. బాలకృష్ణారావు (గన్నవరం) :— అధ్యక్షా ! ఇవి చాలా తీవ్రమైనటువంటి మిస్టీరియస్ ఇన్‌స్టెన్‌సెస్‌తో కూడినవి, చాలా ప్రాణ సంకటమైనవి, ఒక్క కృష్ణా జిల్లాలోనే సుమారుగా ఇటువంటివి పది జరిగాయి. ఉయ్యూరు, విజయవాడ, నూజివీడు, బందరులలో. ఈ డ్రయివర్లలో కొంత మంది పెళ్ళిళ్ళు కూడా నిశ్చయమయి పెళ్ళి కాబోయే సమయంలో వారు హత్య చేయబడ్డారు. ఇవి చేసిన వారి వేష భాషలను బట్టి చూస్తే వారు అంతర్ రాష్ట్రీయ ముఠాకు సంబంధించిన వారు అయి ఉంటారని అనిపిస్తున్నది. ప్రత్యేకించి క్రీమ్ కలర్ కారులను తెల్లకారులను వీరు ఇట్లా చేయడం జరిగింది. ఆ వచ్చిన వారిలో ముఖ్యంగా గమనించవలసినది ఏమిటంటే వారిలో ఒక బురఖా స్త్రీ, ఇద్దరు వ్యక్తులు వచ్చి కారును అపహరించడం జరిగింది. డ్రయివర్లను హత్య చేయడం జరిగింది. ఇవి ఎందుకు జరిగాయి? వీటి వెనుక ఏదో ప్రచ్ఛన్న హస్తం ఉందా? ఇది ఒక అంతర్ రాష్ట్రీయ ముఠాలా ఉంది. ఈ డ్రయివర్సు అందరు కూడా అమాయకులైనటువంటి బీద కుటుంబాలకు చెందిన వారు. వీరి నుండి ఏమి ఆశించి చంపుతున్నారు? పోలీసు డిపార్టుమెంటు ఎందుకు సీరియస్‌గా ఎఫర్టు చేయడంలేదు? హతుల కుటుంబాలకు, నష్టపోయిన కుటుంబాలకు పిల్ల జెల్ల బ్రతకడానికి పది వేల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని సి. బి. సి. ఐ .డి. అవసరమైతే ఇంకా ఏమైనా సీరియస్‌గా ఎన్‌ఫోర్సుమెంటుని ఉపయోగించి దర్యాప్తు చేయించి దీనికి కారకులైన వారిని నిర్ధారించి పట్టు కోడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఆదెన్న :— ఇది ఒక కృష్ణా జిల్లాలోనే ఎక్కువ జరగడం ప్రత్యేకించి తెల్లకారులను క్రీము కలర్ కారులను నడిపిన డ్రయివర్స్ హత్యకు గురికావడం గమనించవల్సిన విషయం. మొట్టమొదట ఈ టాక్సీ డ్రయివర్లు హత్యలు ఎప్పుడు పోలీసుల దృష్టికి వచ్చింది? నిఘా అధికారులు వీటిని అన్నింటిని అరికట్టడానికి ఎలాంటి చర్యలు ఆ జిల్లాలో తీసుకుంటున్నారు? ఈ హత్యలు ఏ సెక్షను క్రింద నమోదు చేస్తున్నారు? వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా తప్పనిసరిగా ఇస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి :— అధ్యక్షా! గౌరవ సభ్యులు ఎంతో ఆవేదనతో చెప్పినట్లుగా ఈ సంఘటనలను అన్నింటిని చాలా తీవ్రమైనదిగా ప్రభుత్వం గుర్తించి వెంటనే సి. ఐ. డి. చే దర్యాప్తు చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇవి ఇతర రాష్ట్రాలకు సంబంధించినవా, ఈ రాష్ట్రానికి సంబంధించినవా, తెలుసుకోవడానికి ప్రక్క రాష్ట్రాలకు కూడ టీములను పంపించి సాధ్యమైనంత త్వరలో నిందితులను పట్టుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తున్నది. అదే కాకుండా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఆ రోజు జరిగిన ఇన్‌స్టెన్సెస్ డేటులతో సహా చాలా వివరీతముగా చెప్పడం జరిగింది. పి. పి. సి. 302, 378 క్రింద ఈ కేసులను రిజిష్టరు చేయుటం జరిగింది. ఎక్స్‌గ్రేషియా విషయంలో అడగడం జరిగింది. మరి ఇంతవరకు ఎక్కడా కూడా ఇవ్వలేదు. దీని విషయంలో ఇంతవరకు ఆ ఆలోచన లేదు. గౌరవ సభ్యులు చెప్పారు కాబట్టి పరిశీలించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. బాలకృష్ణారావు :— 1988 ఫిబ్రవరి నుంచి కూడా జరుగుతూ ఉన్నాయి. దీని గురించి ఒక సీరియస్ ఎఫర్టు ఇవ్వడంలేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— అధ్యక్షా! ఈ టాక్సీ డ్రైవర్ల హత్య విషయంలో చూసినట్లయితే టాక్సీ డ్రైవర్లు చాల ఆందోళన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాదు నగరము, గుంటూరు, విజయవాడ, కృష్ణా జిల్లాలలో బందుకు కాల్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ ముఠాలు కొన్ని అంతరాష్ట్రములో ఉన్నటువంటివారు ఒక పద్ధతి ప్రకారంగా ఈ హత్యలు చేస్తున్నారు. మద్రాసులో పట్టుబడిన ముఠాను ఇంటరాగేట్ చేస్తే వారంతా హిందీ, మరాఠీ, తమిళం మాట్లాడినమాట వాస్తవమేనా? ఎంత మందిని అరెస్టు చేశారు? ఎన్ని టాక్సీలు అపహరించబడినవి? ఎంత మంది డ్రయివర్లను హత్య చేశారు? పోయిన ఆ టాక్సీలను స్వాధీనం చేసుకున్నారా? లేదా? టాక్సీలు కోల్పోయిన వారికి టాక్సీలను కల్పించడానికి ప్రభుత్వం ఏమైనా ముందుకు వచ్చిందా? ఈ టాక్సీ డ్రయివర్లు ఎవరు అయితే చనిపోయిన వారు ఉన్నారో వారికి ఈ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా యిస్తుందా? అని అడుగుతున్నాను. ఉ. 10-50

శ్రీ ఏ. మాధవరెడ్డి :— గౌరవ సభ్యులకు నేను ఇదివరకే వివరాలు చెప్పాను. ఇప్పటి 8 కేసులలో కూడా నిందితులను పట్టుకోవడం జరుగలేదు. దీనికొరకు ఈ కేసులను సి. ఐ. డి. వారికి అప్పగించడం జరిగింది. వీటికి సంబంధించిన నిందితులు ఎక్కడ ఉన్నా వారిని పట్టుకోవడం జరుగుతుంది. ఇక చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా యివ్వడం విషయంలో అటువంటి ఆలోచన ఏమీ ప్రభుత్వమునకు లేదు. అయినా గౌరవసభ్యులు అడిగారు కాబట్టి దాని విషయం ఆలోచన చేస్తాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— తమిళనాడులో సి. బి. సి. ఐ. డి. వారు ఒకరిని పట్టుకొని ఇంటరాగేట్ చేసినారు. మద్రాసులో పట్టుకోబడిన వారు ఇక్కడ టాక్సీ డ్రయివరును హత్యచేసినవారు ఒకే వ్యక్తి అవునో, కాదో చెప్పాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— దీని విషయంలో పరిశీలన చేయడానికి మద్రాసుకు వివరాలకోసం పంపడం జరిగింది. మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు కూడా ఈ నిందితులను పట్టుకోవడానికి ఎంక్వయిరీ కోసం పంపడం జరిగింది.

## సభా సమక్షములో వుంచిన పత్రములు

Chairman :— All the Papers to be laid are deemed to have been laid on the table of the House.

### PAPERS LAID

1. Report of the Commission of Inquiry on the death of Bala Veera Reddy of Vallur Police Station, Cuddapah District on 26-11-87.
2. 11th Annual Report of Andhra Pradesh State Civil Supplies Corporation Limited for 1985-86.

## అనుసూచిత కులాల సంక్షేమ సమితి నివేదిక సమర్పణ

Chairman :— The Report of the Committee on welfare of S.Cs., is deemed to have been presented.

1. Sixth Report of the Committee on Welfare of Scheduled Castes (1987-88) on implementation of Rules of Reservation in Services for Scheduled Castes in (1) Sri Venkateswara University, Tirupathi (2) Sri Padmavathi Mahila Viswa vidyalayam, Tirupathi and (3) Tirumala Tirupathi Devasthanams, Tirupathi

# 1989-90 సంవత్సరమునకు బడ్జెట్

## గ్రాంట్ల కొరకు అభ్యర్థన :

అభ్యర్థన నెం. XXIV — సాంఘిక సంక్షేమం
అభ్యర్థన నెం. XXVII — మహిళా శిశు సంక్షేమం
అభ్యర్థన నెం. XXV — గిరిజన సంక్షేమం
అభ్యర్థన నెం. XXVI — గిరిజన ఉప ప్రణాళిక

Minister for Social Welfare (Shri G. Appala Suryanarayana) Sir, I beg to move:—

"That the Government be granted a sum not exceeding Rs. 329,27, 26,000 under Demand No. xxiv - Social Welfare"

"That the Government be granted a sum not exceeding Rs. 42,02, 05,000 under Demand No. xxvii - Women & Child Welfare".

Minister for Tribal Welfare (Shri A. Chandulal) :— Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 75,51,41,000 under Demand No. xxv - Tribal Welfare"

"That the Government be granted a sum not exceeding Rs 60,81,98,000 under demand No. xxvi - Tribal Sub-Plan".

Chairman :— Demands are moved. All the cut-motions are deemed to have been moved.

DEMAND NO. XXIV - SOCIAL WELFARE Rs. 329,27,26,000

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

For poor maintanance of Government Hostels run by Social Welfare Department and also for maltreatment of inmates by the authorities.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని హరిజన బస్తీలలో, స్లమ్‌లలో వారికి ఉద్యోగరీత్యా నిరుద్యోగమును తొలగించుటకై ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా కాంప్లెక్స్‌లను, కమ్యూనిటీ హాళ్ళను గ్రంథాలయములను యింత వరకు అన్ని హరిజన బస్తీలలో ఉచితముగా స్థలం యిప్పించినప్పటికి పూర్తి చేయనందులకు నిరసనగా,

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

హరిజనులు తదితర బలహీనవర్గాల వారికి ఇళ్ల స్థలాలు సేకరించుటకు నిధులను చాలినంతగా కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Sociall Welfare by Rs. 100

వృద్ధాప్య వ్యవసాయ పెన్షన్లకు 1989-90 కేటాయింపును తగ్గించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

ప్రభుత్వం నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు రూ॥ 2-00 రేటుకు బియ్యం సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

బి. సి. విద్యార్థులకు యివ్వవలసిన రీ-ఇంబర్స్‌మెంట్లు చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Soci l Welfare by Rs. 100

హరిజనవాడల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులను కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

For reducing the quota of houses for Weaker Sections under permanent Housing Scheme.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

For not providing House site pattas for Weaker Sections.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

పశ్చిమ గోదావరి జిల్లాలో వృద్ధాప్య, వితంతు, వ్యవసాయకార్మిక, వికలాంగులకు పెన్షన్లు సకాలంలో చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

వృద్ధాప్య, వితంతు, వ్యవసాయ కార్మిక, వికలాంగులకు పెన్షన్ అర్హులైన వారందరికి యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

ఎర్రుపాలెం మండల కేంద్రంలో బలహీన వర్గాల వారికి యిండ్ల స్థలాల కొరకు గ్రామ ఉమ్మడి భూమిని స్వాధీన పరచుకొని పట్టాలు యిచ్చిన సందర్భంలో హైకోర్టులో రిట్ వేయబడి స్వాధీనం యివ్వనప్పటికి రిట్ కొట్టివేసినతరువాత నాలుగు నెలలు గడిచిన సదరు భూమిని స్వాధీన పరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

తల్లాడ, గూడూరు (వెంగన్న పేట), రావినూతల, వైరా, సిరిపురం (గనకగిరి) వగైరా గ్రామాలలో హరిజన, బలహీనవర్గాలవారికి యిళ్ల స్థలాల సేకరణ ఫార్మాలిటీస్ అన్ని పూర్తి చేసి డబ్బులు లేవనే కారణంతో స్థలాలకు పట్టా యిచ్చి స్వాధీన పరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

బి. సి. విద్యార్థులకు ఖమ్మం జిల్లాలో వైరా, వగైరా అనేక పాఠశాలలో స్కాలర్‌షిప్పులు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

పెరిగిన ధరలకు అనుగుణంగా గృహనిర్మాణమునకు యిచ్చే డబ్బు మొత్తం పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

గత సంవత్సరము పాక్షికముగా నిర్మాణం జరిగిన గృహాల నిర్మాణం పూర్తి చేయుటకు నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

బలహీన వర్గాల గృహనిర్మాణంలో పేదలలో కెల్ల కడు బీదవారికి గృహ వసతికి అవకాశం లేకుండా చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

వృద్ధుల, వ్యవసాయ కార్మికుల, వికలాంగుల, వితంతువుల నిల్వ యున్న పెన్షన్ దరఖాస్తులు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

గుంటూరు జిల్లా చిలువూరు, గొడవర్రు, చినపులివర్రు, మొసలిపాడు, యాపూరు గ్రామముల పేదలకు యిండ్ల స్థలాలు యివ్వటంలో జరుగుతున్న జాప్యమునకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

పేదల యిండ్ల స్థలాల మంజూరుకు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

1985 ఆఖరులో ఫౌండేషన్ వేయబడి, ఎక్కువ భాగము పూర్తి కాబడిన షెడ్యూల్డు కులాల బాలికల రెసిడెన్షియల్ హైస్కూలు భవనాలు సత్తెనపల్లి వద్ద పూర్తిచేసి అందులో స్కూలు ప్రవేశపెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 329,27,26,000 for Social Welfare by Rs. 100

కృష్ణాజిల్లా, ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామస్థులు శ్రీ తిరుమల శెట్టి ఆంజనేయరావు, కంద్రి రామస్వామి అను 75 సంవత్సరముల వృద్ధుడు మరియు శ్రీ తిరుమలశెట్టి కృష్ణయ్య భార్య శ్రీమతి గోవిందమ్మ అను 63 సంవత్సరముల విధవరాలు పెన్షన్లకు అనేక పర్యాయములు విన్నపములు పంపుకొన్నప్పటికీ వారికి పెన్షన్లు మంజూరు చేసి అందజేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

పశ్చిమగోదావరి జిల్లా, ఆచంట మండలం, ఆచంట భీమపరం గ్రామములో హరిజన బాలల హాస్టలు భవనం విద్యార్థులకు సరిఅయిన సౌకర్యములు లేనందున భవనం మార్చవలసినదిగా గత రెండు సంవత్సరాలుగా డిప్యూటీ డైరెక్టరు దృష్టికి తీసుకువెళ్లిన పిదప వేరొక భవనములోనికి మార్చుటకు లిఖితపూర్వకముగా ఆదేశము ఇచ్చి సదరు ప్రస్తుతం తీసుకోదలచిన భవన యాజమానులు రూ. 1000 అద్దెకు యిస్తామని వ్రాసియిచ్చినప్పటికీ ప్రస్తుతమున్న హాస్టలు భవనమునకు రూ. 2,200 లు అద్దె చెల్లిస్తూ అద్దె తక్కువ యిస్తామన్న వారి భవనం తీసుకోకుండా విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కల్గిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

రాష్ట్రంలో వున్న బి. సి. విద్యార్థులందరికి ఫీజు రీఎంబర్స్ స్కాలర్‌షిప్పులు యింతవరకు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

విద్యా సంవత్సరము ముగుస్తున్నప్పటికి విద్యార్థులకు యింతవరకు స్కాలర్‌షిప్పులు యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

వెనుకబడిన తరగతుల విద్యార్థులకు అవసరానికి కావలసిన కొత్త హాస్టల్స్ తెరచుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

హాస్టలు విద్యార్థులకు పౌరసరఫరాల ద్వారా సరఫరా చేస్తున్న బియ్యం నిలిపి వేయుటవలన బయట మార్కెట్‌లో బియ్యం కొనుగోలుచేయుటవలన భోజన ఖర్చులకు రూ. 100 నుండి 120 కి పెంచినప్పటికి పెరిగిన ధర మూలంగా రూ. 120 సరిపోనందున భోజన ఖర్చులకు సరిపడ సొమ్ము పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

ఇందుర్తి నియోజకవర్గం సెంటర్లో బి. సి. లేదా యస్. సి. హాస్టలు ఏదో ఒకటి యివ్వాలని నాలుగు సంవత్సరములుగా కోరుతున్నప్పటికి శాసనసభ వినతిని గమనించలేని చర్యకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 of Social Welfare by Rs. 100

బి. సి మరియు యస్. సి. జూనియర్ కాలేజి విద్యార్థులకు ఉపకార వేతనములు సరిగ్గా సంవత్సరము గడచినా యివ్వలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

బి. సి., యస్. సి. యిండ్ల స్థలాలకు యింతవరకే సేకరించిన పట్టాదారులకు కరీంనగర్ జిల్లాలో 2 కోట్ల 50 లక్షల రూపాయలు బాకీ ఉంది. చెల్లించలేనందుకు కొత్తగా యిండ్ల స్థలాలు యివ్వలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

వెనుకబడిన తరగతుల యిండ్ల కిస్తీలు వసూలు పేరుతో వెనుకబడిన తరగతులవారిని యిబ్బందులు కలిగించబూనుకొన్నందుకు, వెనుకబడిన ప్రాంతాలు, కరువుప్రాంతాల ప్రజలు భయాందోళన చెందుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs, 329,27,26,000 for Social Welfare by Rs. 100

ప్రతి మండలానికొక బి. సి. మరియు ఎస్. సి. హాస్టలు యిస్తానని హామీ యిచ్చి నేటివరకు అనేక మండలాలలో హాస్టలు యివ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 329,27,26,000 for Social Welfare by Rs. 100

రాష్ట్రంలో బి. సి. మరియు ఎస్. సి. హాస్టల్స్‌లో బియ్యం సరఫరా చేయనందువలన పిల్లలు తిండి లేక హాస్టలు నుండి యిళ్లకు వెళ్లి పోవుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

కరీంనగర్ జిల్లాలో వ్యవసాయ కార్మికుల వృద్ధాప్య పెన్షన్లను ప్రభుత్వం 57 లక్షల రూపాయలకు తక్కువ పంపినందున బాకీపడి చెల్లించ లేనందున వృద్ధులు పడుతున్న బాధలకు నిరసనగా.

To reduce the allotment of Rs 329,27,26,000 for Social Welfare by Rs 100

Criminal neglect of the burning need for aquisition of house-sites to the eligible weaker sections in the State. Failure of the Government since two years to release grants for aquisition of house-sites in Mahaboobnagar District.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

Callous indifference of the department to pass final amount in house-sites acquisition cases of Paspal, Muthireddipally, Valin Naik Tonda of Koder Mandal, Mahaboobnagar District

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ మంజూరు చేయుటకు కొత్త లిస్టులు తయారుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 329,27,26,000 for Social Welfare by Rs. 100

నా నియోజకవర్గంలో వృద్ధాప్య పెన్షన్ మరియు వితంతువులకు పెన్షన్ యివ్వనందుకు నిరసనగా.

DEMAND NO. XXV - TRIBAL WELFARE Rs. 75,51,41,000

To reduce the allotment of Rs 75,51,41,000 for Tribal Welfare by Rs. 100

యస్. టీల వ్యవసాయపు బావులకు కరెంటు మంజూరి యివ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 75,51,41,000 of Tribal Welfare by Rs. 100

యస్. టీలకు యిండ్ల నిర్మాణము అవసరమున్నన్ని నిర్మించే అవకాశము లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 75,51,41,000 for Tribal Welfare by Rs. 100

యస్. టీల తండలన్నింటికి రోడ్లు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 75,51,41,000 for Tribal Welfare by Rs. 100

అక్షన్నపాట్న, రామవరం, బస్టాపురంలలో యస్. టి. హాస్టళ్లు మంజూరు చేయునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 75,51,41,000 for Tribal Welfare by Rs. 100

ట్రైబల్ గ్రామాలలో ముఖ్యముగా కొన్ని గ్రామ మండలాలలో పంగవీటిలాంటి అనేక గ్రామాల గ్రామస్తులే చదువుకొన్నప్పటికి సింగల్ టీచర్ స్కూళ్లను ఏర్పాటు చేయునందుకు నిరసనగా.

## DEMAND NO. XXVII - WOMEN AND CHILD WELFARE Rs. 42,02,05,000

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

నెల్లూరు జిల్లా, అల్లూరు మండలం, ఇసుకపల్లి గ్రామంలో స్త్రీలకు యింటింట లెట్రిన్లు ఏర్పాటుచేయుమని కోరిన కోర్కెను గత మూడు సంవత్సరములలో మన్నించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

నెల్లూరు జిల్లా, అల్లూరు మండలం, అల్లూరు పట్టణంలో ముస్లిం స్త్రీలకు యింటింట లెట్రిన్లు కట్టించమని కోరిన కోర్కెను గత మూడు సంవత్సరముల నుండి మన్నించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

గ్రామాలలో స్త్రీలకు, యింటింట లెట్రిన్లు ఏర్పాటు చేయుడంలో నిధులను కేటాయించలేకపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

పౌష్టిక ఆహారానికి కేటాయింపును తగ్గించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

బాల్వాడి కేంద్రాలలో నియమించిన బాల్వాడి శిక్షకురాండ్ర సర్వీసును రెగ్యులరైజ్ను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

అనధికారులకు ఉన్నత పదవులు కల్పించి నిధులు దుబార చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

మహిళలకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు నిలుపుటకు చర్యలు తీసుకొనటంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

అనాధ పిల్లలకు, వికలాంగలైన వారికి సరిఅయిన వసతులు కల్గించలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

స్త్రీలపై జరిగే అత్యాచారాల విచారణలోని జాప్యాలను తొలగించుటకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

స్త్రీలకు 30 శాతం ఉద్యోగాలు యివ్వలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

For not extending I. C. D. S. to Kollapur Assembly Constituency.

To reduce the allotment of Rs. 42,02,05,000 for Women and Child Welfare by Rs. 100

వితంతువులకు పెన్షన్ మంజూరు చేయుటలో ఖమ్మం జిల్లాలో 1988-89 లో బ్యాంకులు మంజూరు చేయునందుకు నిరసనగా.

Chairman :—Now I adjourn the House for Tea-break.
(The House then adjourned at 10-53 a. m.)

సభ తిరిగి ఉదయం 11-18 గంటలకు సమావేశమైనది.
ఉప సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు.

## 1989-90 సంవత్సరమునకు బడ్జెట్టు గ్రాంట్ల కొరకు అభ్యర్థన

1. అభ్యర్థన నెం. XXXVII సాగునీటి శాఖ
2. అభ్యర్థన నెం. XLV శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, పరిసరాలు
3. అభ్యర్థన నెం. XXXVIII చిన్న తరహా సాగు నీరు
4. అభ్యర్థన నెం. XXXIX విద్యుచ్ఛక్తి అభివృద్ధి

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్షా! మంత్రిగారు నీటి పారుదల పద్దులను ప్రవేశపెట్టారు. దీనిపై కొన్ని విషయాలు మీ దృష్టికి తేదలచు

కొన్నాను. పెద్ద తరహా నీటి పారుదల ప్రాజెక్టులు, చిన్న తరహా ప్రాజెక్టులు మురుగునీటి పారుదల, వరద నివారణ మొదలైన పద్దుల క్రింద 308 కోట్ల 75 లక్షల రూపాయల వరకు మనం ఆమోదం తెలుపవలసి వున్నది. కాని మధ్యతరహా ప్రాజెక్టులు 34 వున్నాయి. అందులో 9 పథకాలు పరిశోధనలో ఉన్నాయి, మిగతావి అంచనాలు సిద్ధమైనాయి. ఈ 9 పథకాలుకాక మధ్య తరహా నీటిపారుదల పథకాల అంచనాలు రు. 437 కోట్ల 29 లక్షలు. ఇక 1988-89 లో ఈ మధ్య తరహా ప్రాజెక్టులకు రు. 23 కోట్ల 50 లక్షలు మాత్రం కేటాయించారు. ఇప్పుడు రు. 30 కోట్లు కేటాయించబోతున్నారు. ఈ విధంగా మన కార్యక్రమాలు ఉన్నాయి. నేను 2, 3 విషయాలు ప్రస్తావించదలచు కున్నాను. శ్రీరామసాగర్ ప్రాజెక్టు చాలా ప్రధానమైనది. 4,5 జిల్లాలలోని భూమి సేద్యమవుతున్నది. నిజామాబాదు, కరీంనగర్, ఖమ్మం, నల్గొండలో కొంత భాగం భూమి సేద్యమవుతుంది. కాని ఎస్టిమేట్ మొదటి దశలో రు. 870 కోట్లు ఉంటుంది. రెండవ దశలో రు. 450 కోట్లు ఉంటుంది. మొదటిదశలో సుమారు 4 లక్షల 11 వేల ఎకరాల భూమి సేద్యం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. కాని, నిర్వహించింది ఇప్పటికి 2 లక్షల 57 వేల ఎకరాలు మాత్రమే. ప్రపంచ బ్యాంకు నుంచి దీనికి అప్పు తీసుకుంటున్నాము. ఈ బృహత్తర ప్రాజెక్టు నిర్వహణ కార్యక్రమాలు చూసినట్లయితే, ఈ ప్రాజెక్టు పూర్తికావాలంటే, మనం అనుసరించిన పద్ధతులు. విధానాలు చూసినట్లయితే ఇంకా 15, 20 సంవత్సరాలు కావాలి. ఏదో రిపేర్లకు సరిపోయే విధంగా డబ్బులు కొద్దిగా విడుదల చేయడం జరుగుతున్నది. కాని స్పీడ్‌గా నిర్మాణం చేపట్టడం లేదు. విరివిగా డబ్బులు విడుదల చేయడంలేదు. విడుదల చేసిన డబ్బు ఖర్చు అవుతుందా? లేదా అని చెకప్ లేకుండా ఉన్నది. ఇంత పెద్ద ప్రాజెక్టు 4,5 జిల్లాలకు వర్తించే ప్రాజెక్టు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య భావంతో ఉన్నది. దానిని నిర్వహించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదు. సుమారు 5,6 లక్షల హెక్టార్ల భూమికి సేద్యపు నీరు అందించే ప్రాజెక్టుకు ప్రాముఖ్యత ఇవ్వకపోవడం గమనించవలసిన విషయం. దానికి అదనంగా నిధులు విడుదల చేయవలసిన అవసరం ఉన్నది. స్పీడ్ చేయవలసిన అవసరం ఉన్నది. తెలుగు గంగ ప్రాజెక్టును ప్రారంభించాము- ఇది రాయలసీమలో, ఎక్కడ అయితే కరువుకాటకాలకు గురిఅవున్నారో, బాధలకు గురి అవుతున్నారో, ఆ ప్రాంతం సస్యశ్యామలం చేయాలని, బచావత్ అవార్డు ప్రకారం మనకు వచ్చే నీటి భాగాన్ని ఆధారం చేసుకుని తెలుగు గంగను నిర్వహించ బోతున్నాము. 7 వ ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం రు. 115 కోట్లు ఈ ప్రాజెక్టుకు వ్యయం చేయవలసి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రు. 400 కోట్లు, మొత్తం 515 కోట్లు ఈ 7 వ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు చేయాలని ధ్యేయం పెట్టుకున్నాము. ఈ ధ్యేయం పూర్తికావడం లేదు. 7 వ ప్రణాళిక పూర్తి కాబోతున్నది. మీరు ఖర్చు చేసింది చూస్తే ఇప్పటికి 1988-89 మార్చి వరకు రు. 203 కోట్ల 29 లక్షలు ఉన్నది. దీనిలో సిబ్బంది వగైరా ఖర్చులు ఇమిడి ఉన్నాయి. 1988-89 లో రు. 42 కోట్ల 77 లక్షలు మనం కేటాయిస్తే, జనవరి

ఉ॥ 11 20

నాటికి రు. 23 కోట్ల 95 లక్షలు మాత్రమే ఖర్చు చేయగలిగాము. తమిళనాడు ఇచ్చింది 47 కోట్లు, వారు ఇవ్వవలసింది రు. 180 కోట్లు. కాని ఈ ప్రాజెక్టుకు రు. 42 కోట్లు కేటాయించడం, ఈ విధంగా కార్యక్రమం జరిగితే ఏమి చెప్పాలో నాకు అర్థం కావడంలేదు. ఈ ప్రాజెక్టు యొక్క ఎస్టిమేట్ ఖర్చు రు. 843 కోట్లు ఉంటే ఇప్పుడున్న అంచనాల ప్రకారం, ధరలు పెరగడంవల్ల ఖర్చు రెట్టింపు అవుతుంది. వెయ్యి కోట్లకు పెరుగుతుంది. ఈ ప్రాజెక్టును ఎన్ని సంవత్సరాలలో కట్టగలుగుతారు? దీన్ని ఎట్లా సాధించగలుగుతారు? దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమకు నీరు ఎప్పుడు ఇస్తారు? ఈ తెలుగు గంగ ప్రాజెక్టుకు అస్తవ్యస్థ పరిస్థితి ఏర్పడింది. దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. మీరు ఈ ప్రాజెక్టును నిర్వహించే పరిస్థితిలో లేరు. 20 సంవత్సరాలు అయినా యీ ప్రాజెక్టును నిర్వహించే పరిస్థితిలో ఉన్నారనే విశ్వాసం మాకు లేదు. అదేవిధంగా జూరాల ప్రాజెక్టు- మహబూబ్‌నగర్ జిల్లా చాలా వెనుకబడిన ఏరియా. మనకు తెలుసు, రాయలసీమ కన్నా ఎక్కువ వెనుకబడిన ప్రాంతం. జూరాల పాజెక్టువల్ల మహబూబ్‌నగర్ జిల్లాలో 4, 5 తాలూకాలు సస్యశ్యామలం అయ్యే పరిస్థితి ఉన్నది. చాలా ముఖ్యమైన ప్రాజెక్టు. దీనికి రు. 244 కోట్ల 75 లక్షల ఎస్టిమేట్ ఉన్నది. దీనికి పోయిన బడ్జెట్‌లో రు. 48 కోట్ల 73 లక్షలు కేటాయిస్తే జనవరి వరకు ఖర్చు చేసినది రు. 13 కోట్ల 40 లక్షలు మాత్రమే. ఈ విధంగా అయితే జూరాల ప్రాజెక్టు ఎప్పుడు పూర్తిచేయ గలుగుతారు? 1988-89 లో రు. 20 కోట్లు మాత్రమే కేటాయించారు ఎందుకు ఖర్చు చేయలేకపోతున్నారు. కారణం తెలియడంలేదు. ఇంజనీర్ల అసమర్థతా, అక్కడ పని చేసేవారి అసమర్థతా? ప్రభుత్వం నామమాత్రంగా బడ్జెట్‌ను కేటాయించి విడుదల చేయలేకపోవడమా? నేను ఇదే కారణమనుకుంటాను. కాబట్టి ఎఫిషియెన్సీగల వారిని, ఇంజనీర్లను నియమించాలి. సామర్థ్యంగల ఇంజనీర్లు, స్టాపు ఉన్నది. కాని బడ్జెట్‌లో కేటాయించిన దాన్ని విడుదల చేయడంలేదు. దాని పర్యవసానంగా ప్రాజెక్టులు పూర్తి కావడం లేదు. కృష్ణా నదిపైన ఉన్న నాగార్జునసాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు గురించి చెప్తాను. దీన్ని మొదట రు. 683 కోట్లు 75 లక్షల అంచనా క్రింద ఖర్చు చేశాము. 1982లో అంతకు ముందు ఖర్చు చేశాము. కాని 7 ప్రణాళికలో ఈ ప్రాజెక్టు మీద రు. 80 కోట్లు ఖర్చు చేయవలసిన అవసరం ఉన్నది. కాని, 1988-89లో రు. 19 కోట్ల 30 లక్షలు ఖర్చు చేశాము. దీనికి ఇప్పుడు మళ్ళీ రు. 20 కోట్లు ఈ బడ్జెట్‌లో పెట్టారు. ప్రస్తుతం 7వ ప్రణాళిక కూడా పూర్తి

ఉ॥ 11-30 కాబోతున్నది. ఈ ప్రాజెక్టు కూడా మనం నిర్మించే పరిస్థితిలో లేము. అదే విధంగా నల్గొండ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. ఇప్పటికీ దుర్భిక్షానికి, కరువులకూ గురి అవుతూ వున్న ప్రాంతం అది. శ్రీశైలం ఎడమ కాల్వ వుంది. దాని ద్వారా 4 లక్షల ఎకరాలకు నీరు యివ్వాలని ధ్యేయం, ఆశయం పెట్టుకున్నాము. దీని ఎస్టిమేషన్ రూ. 800 కోట్లు. ఇది రెండు రకాలుగా వుంది. ఒకటి సొరంగం, రెండు లిఫ్టు యిరిగేషన్. నాగార్జునసాగర్ రిజర్వాయరు నుండి సొరంగం నిర్మించవలసి వున్నది. సొరంగం కార్యక్రమం స్థంభించి

పోయింపనీ, దాన్ని తీసివేశారనీ నేను అనుకుంటున్నాను లిఫ్టు యిరిగేషన్ విషయంలో మార్చి 1988 వరకు ఖర్చు చేసింది రూ. 24 కోట్లు మాత్రమే. ఇది సంచిత వ్యయం, స్టాఫు ఖర్చు ఇతర ఖర్చులు కూడా యిందులో కలసి వుంటాయి. 1989 జనవరి నాటికి రూ. 7 కోట్ల 94 లక్షలు మాత్రమే ఖర్చు చేయగలిగాము. 1989-90 సంవత్సరం నాటికి రూ. 20 కోట్లు మాత్రమే కేటాయించబడింది. ఈయొక్క కార్యక్రమాన్ని కూడా నిర్వహించే పరిస్థితిలో లేరని చెప్పకతప్పదు. శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు వుంది. ఇది వెనుక బడినప్రాంతం. అక్కడ చూసినట్లయితే ఏ విధంగా వున్నది మన కార్యక్రమం? ఒరిస్సా నుండి మనకు ఏర్పడిన వివాదాన్ని పరిష్కారం చేయడంలో మనం సంపూర్ణంగా విఫలమౌతున్నాము. ఆ ప్రభుత్వం, మన ప్రభుత్వం యిద్దరం కూర్చొని ఆ ప్రాజెక్టుకు అవరోధం కలుగుతున్నప్పుడు, వారితో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కారంచేసి ప్రాజెక్టును పూర్తి చేసే పరిస్థితిలో కూడా మనం లేము. 1.33 లక్షల ఎకరాలకు సేద్యపు నీరు అందించే ప్రాజెక్టు ఇది. అసలు ధ్యేయం 5.99 లక్షల ఎకరాలకు నీరుఇవ్వాలనేదే. ఈ కార్యక్రమం ఈ విధంగా వున్నది. ఏలేరు ప్రాజెక్టు ఒకటి వుంది. ఇది చాలా ప్రధానమైన, ఆదాయాన్ని తెచ్చిపెట్టే ప్రాజెక్టు. కేంద్ర ప్రభుత్వం మనకు డబ్బు కూడా యిచ్చింది. మనకు ఆర్థిక స్తోమత లేక నిర్మించే పరిస్థితి లేనప్పుడు కేంద్ర ప్రభుత్వం నిధులను సమకూర్చినా, దాన్ని కూడా సక్రమంగా ఉపయోగించడంలేదు. విశాఖపట్నం స్టీలు ప్లాంటుకు నీరు యివ్వవలసిన ప్రాజెక్టు యిది. ఆ ప్రాజెక్టు పూర్తి కావడం లేదు. అందువల్ల మన రాష్ట్రానికి రావలసిన ఆదాయాన్ని పోగొట్టుకుంటున్నాము. ఇది అసమర్థత, చాలా దురదృష్టకరం. ఈ ప్రాజెక్టును పూర్తిచేయడంలేదనీ, దీని కొరకు కేటాయించిన డబ్బును కూడా వ్యయం చేయడంలేదనీ మీద్వారా మనవి చేస్తున్నాను. ఈ సందర్భంగా నేను ఒక చిన్న విషయం చెప్పదలచు కున్నాను. కరీంనగర్ జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం. అక్కడ 20 మండలాలలో మెట్ట భూమి వున్నది. అక్కడ నీటి వసతి లేదు. అక్కడ పన్నెండున్నర కోట్ల రూపాయల ఖర్చుతో లోయర్ మానేరు డ్యాంకు లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టినట్లయితే దాదాపుగా 40,50 చెరువులు నిండుతాయి. వర్షాలు వచ్చినప్పుడు. మన ముఖ్య మంత్రిగారు అక్కడకు వెళ్ళినప్పుడు వాగ్దానం కూడా చేశారు. "నేను లిఫ్ట్ యిరిగేషన్ పెడతాను" అని వారు వాగ్దానం కూడా చేశారు. తద్వారా సుమారు 2 లక్షల ఎకరాల భూమికి సేద్యపు నీరు లభిస్తుంది. మన ముఖ్యమంత్రిగారు ఎక్కడికి వెళ్ళినా వాగ్దానాలు చేయడం తప్ప వాటిని నిర్వర్తించడంలేదు. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు ఏ జిల్లాకు పోయినా ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లుగా పత్రికల్లో చూస్తున్నాము. ఆ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను పూర్తి చేయాలంటే రూ. 1000 కోట్లయినా కావలసి వుంటుంది. కాంగ్రెస్ హయాంలో కూడా ముఖ్యమంత్రులు ఎంతో మంది ఫౌండేషన్ స్టోన్‌లు వేశారు. కానీ ఆ ఫౌండేషన్ స్టోన్సే మిగిలి వున్నాయి. ప్రాజెక్టులను కట్టలేదు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి కూడా చిత్తూరు

వెళ్ళినా, మరే ప్రాంతం వెళ్ళినా ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తున్నట్లుగా పత్రికల ద్వారా చదువుతున్నాము వీటన్నింటినీ అమలు చేయాలంటే రూ. 1000 కోట్లు కావలసి వుంటే, కేటాయించేది మాత్రం రూ. 25 కోట్లు లేదా రూ. 10 కోట్లు మాత్రమే. ఏ విధంగా నిర్మించగలరు ? ఇది మనం గమనించ వలసిన విషయం.

చిన్న నీటిపారుదల వనరుల విషయంలో మంత్రిగారు వున్నారు. రూ. 41 కోట్లు మాత్రమే బడ్జెటులో కేటాయించారు. ఈనాడు చిన్న నీటి పారుదల వనరులు జిల్లా ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో వుంటున్నాయి. ఈనాడు ఎన్నో కుంటలు గండ్లు పడి వున్నా, వాటిని పూడ్చడానికి పైసలు లేవు. ఉదాహరణకు మెదక్ జిల్లాలో ఒక్క వర్షానికే 28 కుంటలు గండ్లు పడ్డాయి. వాటిని పూడ్చాలంటే కనీసం రూ. 50 లక్షలు కావలసి వుంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల పరిస్థితి అదే విధంగా వుందనేది మనందరికీ తెలుసు. మీరు కేటాయించిన రూ. 41 కోట్లు గండ్లు పూడ్చడానికి కూడా సరిపోదు. ఇంత నిర్లక్ష్య వైఖరిని అవలంభించడం నిజంగా దురదృష్టకరం. చిన్న నీటి వనరులకు కూడా డబ్బు కేటాయించకపోవడం అనే దౌర్భాగ్య పరిస్థితి నేడు ఏర్పడింది. ఏ ప్రాంతంలో కరువు పరిస్థితులు వుంటాయో ఆయా ప్రాంతాల లోని కుంటలు, చెరువులను రిపెయిర్స్ చేయించడం అత్యవసరం అని మనవి చేస్తున్నాను. ఈ డబ్బు చాలనందున, అధికంగా యింకొక రూ. 50 కోట్లు కేటాయించినట్లయితే, మన రాష్ట్రంలోని గండ్లు పడిన చెరువులు, కుంటలు, రిపెయిర్స్ చేయ గలుగుతాము. కరువు ప్రాంతాలలో నీరు యివ్వగలుగు తామనే విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను.

విద్యుచ్ఛక్తి విషయానికి వచ్చినప్పుడు, ఇది అంకెల గారడీనా, లేక వాస్తవమా అనే అనుమానం కలుగుతుంది. మన ఆర్థికమంత్రిగారే, విద్యుచ్ఛక్తి శాఖను కూడా చేపట్టారు. ఒక విషయం చదవి వినిపిస్తాను, "6 సంవత్సరాల్లో లభ్యంగా వున్న నికర ఉత్పాదక శక్తి 55.5 శాతం పెరిగిందని గౌరవనీయులైన సభ్యులు గమనించగలరు. ఏది ఏమైనప్పటికీ గిరాకీ కూడా 70.1 శాతం పెరిగింది. దీనికి కారణం పంప్ సెట్లు విద్యుద్దీకరించడం, అధికం చేయడం 98.3 శాతం పెరుగుదల చూపిస్తుంది." ఇది మొత్తం కలిపితే 127 శాతం

ఉ॥ 11:40 అవుతుంది. మనం ఉత్పత్తి చేసేది 50 శాతం. వ్యయం చేసేది 132 శాతం. కాబట్టి పెరిగింది, పెరిగింది అని మనం సంతృప్తి పడ్డట్లయితే ఏవిధంగా సాధ్యం అవుతుంది? కాబట్టి ఇది తప్పు లెక్కలు చూపించే పద్ధతి అనుకొంటు న్నాను. విద్యుచ్ఛక్తి రంగంలో మనం ఖర్చు పెట్టేది రు. 175 కోట్లు మాత్రమే. కానీ విద్యుత్ రంగం చాలా ప్రధానమయినది. మన యొక్క పరిశ్రమలు నడవాలన్నా, పరిశ్రమలు అభివృద్ధి కావాలన్నా, వ్యవసాయ రంగం అభివృద్ధి కావాలన్నా విద్యుత్తు కీలకమయిన పాత్ర వహిస్తుంది. కానీ దీనికి కేటాయించేది కేవలం రు. 175 కోట్లు మాత్రమే. ఈ విధంగా బృహత్తర కార్యక్రమాలకు, దాని కేటాయింపులు ఏవిధంగా ఉండాలి అని

చెప్పాలంటే చాలా టైం పడుతుంది. ఈ సంవత్సరం పుష్కలంగా వర్షాలు పడ్డాయన్నారు. విద్యుత్ లభించే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు. కానీ ఈ మధ్యలో 20 శాతం నుంచీ 40 శాతం కట్ చేసారు. గత సంవత్సరం 80 శాతం కట్ చేసారు. ఎన్నో పరిశ్రమలు మూత పడ్డాయి. ఎంతో మంది నిరుద్యోగులయ్యారు. ఉత్పత్తి పడిపోయింది. దానివల్ల ఆదాయం పోయింది. మన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో రూ. 500 కోట్లు పోగొట్టుకొన్నాము. పరిశ్రమల నుంచి వచ్చే ఆదాయం రూ. 500 కోట్లు పోయింది. అదే విధంగా వ్యవసాయ రంగంలో ఎంతో ఉత్పత్తి దెబ్బతింది. గ్రామీణ ప్రాంతాలలో చెరువుల క్రింద బావుల క్రింద సేద్యం చేసే రైతుల ఉత్పత్తి ఎంతో దెబ్బతింది. పంటలు ఎండిపోయాయి. సుమారు రూ. 800, 900 కోట్లు వాళ్ళు నష్టపోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చేఆదాయం రు.900కోట్లు కోల్పోవడం జరిగింది. ఇంత పెద్ద ఆదాయం కోల్పోవడం పరిశ్రమలు నష్టం కావడం, వ్యవసాయ రంగంలో నష్టం రావడం వల్లనే. మన యొక్క ఆర్థిక సంక్షోభానికి కారణం ఈ ప్రభుత్వం అనుసరించే విధానాలే. అభివృద్ధి నిరోధక విధానాలవల్ల ఈనాడు ఇంత ఆదాయం పోగొట్టుకోవలసి వచ్చింది. మన అంచనాలు కూడా అదే విధంగా ఉన్నాయి. ఈనాడు పరిస్థితి చూసినట్లయితే సంవత్సరానికి ఇంత ఆదాయం మనం పోగొట్టుకొంటున్న విధంగా మన కార్యక్రమం ఉంది. నేను మీతో మనవి చేసేది ఏమంటే పేద వారికి కూడా విద్యుత్ ఉచితంగా లభించడం లేదు. మంత్రిగారు ఈ విషయం నోట్ చేసుకోవాలి. పేదవారికి ఉచితంగా విద్యుత్ ఇవ్వగలుగుతున్నారా? బావులకు ఉచితంగా ఇవ్వగలరా? వీధి దీపాలకు ఉచితంగా ఇస్తారా? మీ దగ్గర లెక్కలు ఉన్నాయి కానీ అమలులోలేదు. ఒక స్థంభం తీసుకోవాలంటే వెయ్యి రూపాయలు చెల్లించవలసి ఉంటోంది. అవినీతి పద్ధతులు అవలంభిస్తున్నారు. ఒక రైతుకు రెండు స్థంభాలు బావి వేసుకోవడానికి అవసరం ఉంటే అధికారు లకు రెండువేలు సమర్పించుకోవలసివస్తోంది. అప్పుడే వారికి కావలసిన రెండు స్థంభాలు దొరుకుతున్నాయి. మెటీరియల్ దొరుకుతోంది. ఈ లంచ గొండి తనాన్ని రూపుమాపే వరకూ, నిర్మూలించే వరకూ, ఎన్ని ప్రణాళికలు వేసుకొన్నా, బృహత్తర కార్యక్రమాలు నిర్మించుకోవాలని ఆశయం పెట్టుకొన్నా ఇది సాధ్యం అయ్యేది కాదు. ఈ అవినీతిని నిర్మూలించడానికి సమైక్యంగా పోరాటం చేయవలసిన అవసరం కూడా ఉంది. ముద్దనూరు థర్మల్ స్టేషన్‌కు ప్రపంచ బ్యాంకు, ఆసియా బ్యాంకు అంటున్నారు. ఎప్పుడు లోను వస్తుంది? ఆ స్టేషన్ ఎప్పుడు నిర్మిస్తారు? ఆ థర్మల్ స్టేషన్ ఎప్పుడు స్థాపించాలి? మీ హయాములో సాధ్యం అవుతుందా? మీకు సమయం సమీపిస్తోంది. కాంగ్రెసు వాళ్లు కూడా ఈ విధంగానే ఆశ పెట్టారు. ఆశలు మునిగిపోయే పరిస్థితులు కూడా వస్తున్నాయి. ప్రజలు అనుమానిస్తున్నారు. మీరు కూడా దృష్టిలో ఉంచుకోవాలి. మన దగ్గర సహజ వాయువు చాలా ఉత్పత్తి అవుతోంది. దీనిని సక్రమంగా ఉపయోగించుకోవాలి? మీ ప్రణాళిక ఎంత? లక్ష్యం ఏమిటి? బడ్జెటులో మీ ప్రొవిజన్ ఎంత? పైప్ లైన్స్ వేస్తున్నామన్నారు.

విద్యుచ్ఛక్తికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఇచ్చింది అన్నారు. నర్సాపూర్ ప్రాంతంలో పైప్ లైన్స్ వేస్తున్నారు అంటున్నారు. ఏ విధంగా సహజ వాయువును ఉపయోగించుకొంటున్నారు? పరిశ్రమలకు విద్యుత్‌ను ఉపయోగించుకోవచ్చు. విజయవాడ రెండవ థర్మల్ స్టేషన్‌కుకూడా మనం ఈ సహజ వాయువును ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది. ఇంత పెద్ద కార్యక్రమాలున్నాయి. విద్యుచ్ఛక్తి విధానంలో, లక్ష్యంలో ఒక బృహత్తర మయిన మార్పులు, విప్లవాత్మకమయిన మార్పులు తీసుకురావాలి. అప్పుడే మనం ముందంజ వేసి, సస్యశ్యామలంగా ఉత్పత్తి చేసుకొని మనం ముందుకు పోతాము. ఈనాడు ఈ విద్యుచ్ఛక్తి శాఖలో ఉన్న అవినీతిని, దుర్వినియోగాన్ని, పక్షపాత వైఖరిని అన్నిటినీ మనం తీసి వేసినట్లయితే, విద్యుత్ యొక్క బృహత్తర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించ గలను. నాకు ఈ అవకాశం ఇచ్చి నందులకు మీకు ధన్యవాదాలు తెలుపుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగర రావు :—అధ్యక్షా, ఈ మూడు డిమాండ్సులో మొదలు ఇరిగేషన్, పవర్ డెవలప్‌మెంటు వీటి గురించి మాట్లాడేముందు సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్విరాన్‌మెంట్‌లో దీనికి కూడా ఒక డిమాండు పెట్టారు. అసలు ఈ డిమాండు ఎందుకు? దీని అవసరాలు ఏమిటి? ఈ డిమాండులో రూపొందించిన కార్యక్రమాలు ఇతర డిపార్టుమెంటులతో చేపట్టలేనిది చేపట్టబోతున్నారా? లేక కొంతమందిని రీహాబిలిటేట్ చేయడానికో లేక ఎవరికీ అర్థం కాని ఏదో ఆలోచనతో ఇది పెట్టారని నా అభిప్రాయం. కాబట్టి అసలు ఈ డిమాండు పాస్ చేయకుండా ప్రభుత్వం దీనిని విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది.

ఇరిగేషన్, పవర్ డెవలప్‌మెంటు గురించి వచ్చినప్పుడు అధ్యక్షా! ప్రభుత్వాలు ఏవి ఉన్నప్పటికీ ప్రజలు ఉంటారు. జాతి జీవనం ఎప్పటికీ ఉంటుంది. స్వతంత్రభారత దేశంలో, భారత దేశం మొత్తం దేశాలతోబాటు ఫెడరల్ వ్యవస్థలో ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది. దానిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయవలసిన అవసరం, ప్రజలు ఎన్నుకొన్న దానిని బట్టి ఉంటుంది. రాష్ట్రంలోని వివిధ రంగాలు పుష్పాలుగా పుష్పించినప్పుడే, అభివృద్ధి వచ్చినప్పుడే భారతదేశం బాగుంటుంది. మన రాష్ట్రానికి వస్తే ఒకటి స్పష్టంగా చెప్పక తప్పదు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరివల్ల ఈ రెండు శాఖలూ అభివృద్ధికి నోచుకోలేదు. ముఖ్యంగా రాష్ట్ర జీవితాల్లో, ప్రతి వ్యక్తి జీవితం ఈ రెండు శాఖలతో ముడిపడి ఉంది. అభివృద్ధితోబాటు మొత్తం జీవన విధానం ఈ రెండు శాఖలతో ముడిపడి ఉంది. అయితే డిమాండ్సులో ఏలొకేషన్స్ చూసినప్పుడు ముఖ్యంగా పవర్ అండ్ ఇరిగేషన్‌లో ఈ మధ్యన ముఖ్యమంత్రిగారు చేసిన ఉద్రేకమయిన ప్రసంగాలు, వారు చాలా ఉత్సాహంగా వేసిన పునాదిరాళ్లు రాష్ట్ర ప్రజలలో ఎన్నో క్రొత్త కోర్కెలను రేకెత్తించింది. కానీ బడ్జెటులో ప్రతిపాదించిన ఏలొకేషన్స్ మాత్రం చాలా నిరుత్సాహంగా ఉన్నాయి. ఈ రాష్ట్రం కోలుకోలేని పరిస్థితులు

విద్యుత్ రంగంలో, నీటిపారుదల రంగంలో ఉన్నాయి. ఏ విధంగా కోలుకొంటుంది అని ఆలోచించినట్లయిదే నిస్సహాయ పరిస్థితిలో ఉన్నట్లుగా ఉంది. ముఖ్యమంత్రిగారు నిధులయితే కేటాయిస్తున్నామన్నారు. అవన్నీ నీటి మూటలుగా మిగిలిపోయాయి వారి పలుకులు తేనెపూసిన పలుకులుగానే ఉన్నాయి. ఆ విధంగా ఉండడానికి వీలులేదు. ముఖ్యమంత్రిగారు వేసిన ఫౌండేషన్ స్టోన్స్ గురించి మొదలు మాట్లాడవలసిన అవసరంలేదు. అసలు బడ్జెటు కేటాయింపులో కూడా సూత్రప్రాయంగా చేసినవి కూడా ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్స్ వేయడానికి సిబ్బంది ఖర్చుకి సరిపోయాయి తప్ప ఏ విధమయిన కేటాయింపులు లేవు కాబట్టి మాట్లాడడం వ్యర్థం. మొదలు విద్యుత్ రంగానికి వస్తే మనకున్న అవసరాలు ఏమిటి? మన ఉత్పత్తి ఏమిటి? ఏవిధంగా ఉంది? జరుగుతున్న ఉత్పత్తివల్ల మన అవసరాలు తీరుతున్నాయా? పెరుగుతున్న అవసరాలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఏవిధంగా చేయవలసి ఉంటుంది అన్న అంశాలు చెప్పలేదు. విద్యుచ్ఛక్తి రంగంలో ఎలక్ట్రిసిటీ అధికారులకు ధన్యవాదాలు చెప్పాలి. ఛైర్మన్ శంకర్ గారికి స్పెషల్‌గా చెప్పాలి. విద్యుత్ కోత తప్పకుండా ఉంటుంది వర్షాలు పడినా రాష్ట్రంలో కొరత పోదు, వర్షాలు పడితే రాష్ట్రంలో కొరత పోతుంది అని చెప్పేమాట అజ్ఞానమయిన వాదన-హైటెన్షన్ కట్ 20 శాతం ఉంటుంది భవిష్యత్తులో కూడా అన్నారు. మేము ఒక సజెషన్ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము, రాష్ట్రంలో ఇప్పుడున్నటువంటి థర్మల్ హైడల్ కానీ, సహజ వాయువు ఎలక్ట్రిసిటీ తీసుకోవాలంటే, ఈ మూడు రంగాలు పరిశీలించినప్పుడు ఈ కేటాయింపులు చూస్తే మన రాష్ట్రం అధోగతి పాలుకాక తప్పదు. స్పష్టంగా ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్లు చెప్పడం జరిగింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏవిధంగా ఈ రాష్ట్రాభివృద్ధికి ఆటంకంగా ఉన్నాయో, ఈ రెండు పద్దులూ ఎలా తయారయ్యాయో ఆలోచించాలి. దాని మీద మూడు ప్రాంతాలు ఉన్నాయి ఈ రాష్ట్రంలో. ప్రాంతీయ విభేదాలు రేకెత్తించే విధంగా ఉండడం చాలా దురదృష్టం. ఎలక్ట్రిసిటీ పద్దు మీద మనం చర్చించదలచు కొన్నప్పుడు మన అవసరాలు ఏమిటి? వాటిని ఏవిధంగా తీర్చుకొంటాము అన్న అంశానికి వస్తే—మనం ఈ సంవత్సరం మన రాష్ట్రంలో వివిధ రంగాలలో ఉత్పత్తి చూసుకొన్నట్లయితే, విద్యుచ్ఛక్తి చూసినట్లయితే మొత్తం హైడల్ రిజర్వాయర్స్ జనరేషన్ నుంచి వచ్చే ఉత్పత్తి 13.3 మిలియన్ యూనిట్స్ పర్ డే అని చెప్పారు థర్మల్ స్టేషన్స్ నుంచీ మన రాష్ట్రంలో వస్తున్న విద్యుచ్ఛక్తి 24 మిలియన్ యూనిట్స్ పర్ డే గా ఉంది. మూడవది సెంట్రల్ ప్రాజెక్ట్స్, రామగుండం, నైవేలీ, కల్పాక్కమ్ ఆటమిక్ పవర్ స్టేషన్స్ మన రాష్ట్రానికి వచ్చేది 5.3 మిలియన్ యూనిట్స్ పర్ డే. 42.6 మిలియన్ యూనిట్లు పర్ డే ఎలక్ట్రిసిటీ మన రాష్ట్రంలో ఎవైలబిలిటీ ఉంది. 42.6 మిలియన్ యూనిట్స్ పర్ డే మనం ఇవ్వవలసి ఉంది. మనకు ఉన్నటువంటి అవసరాలలో 10 లక్షల పైగా ఉన్న కరెంటు మోటార్స్, ఇండస్ట్రీస్, మిగతా అన్ని రంగాలలో ఇది సరిపోతుందా? సరిపోకపోతే

ప్రత్యామ్నాయ మార్గం ఏమిటి? 1986-87లో ఎలక్ట్రిసిటీ పవర్‌కి కూడా కొంత ఎలాకేట్ చేసారు. రివైజ్డ్ ఎస్టిమేట్‌లో 40 శాతం తగ్గించారు. మరి ఈనాడు ప్రతి రోజూ 42.6 మిలియన్ యూనిట్లు పర్ డే ఉంటే ఏవిధంగా అధిగమించాలి? అన్న సమస్య వచ్చినప్పుడు డిమాండు ఎంత ఉంది? మనకు 55 మిలియన్ యూనిట్లు పర్ డే ఉంది. ఎన్నో హైడల్స్, ఇండస్ట్రీస్ పెట్టబోతున్నాము. ఏది చేయుకపోయినా రాష్ట్రంలో భవిష్యత్తులో జీరో బేస్డ్ అభివృద్ధి ఉన్నప్పటికీ కూడా మనకున్న డిమాండ్సు మీట్ కావాలంటే 55 మిలియన్ యూనిట్లు పర్ డే విద్యుచ్ఛక్తి కావాలి. మనకు ఉన్నది 42.6 మిలియన్ యూనిట్లు పర్ డే కాబట్టి చెబుతున్నాను. అందుకోసం అధికారులు ఈనాడు 30 శాతం పవర్ హై టెన్షన్ ఇండస్ట్రీస్‌పై కట్ పెట్టారు. దాని ద్వారా 7 మిలియన్ యూనిట్స్ పర్ డే విద్యుచ్ఛక్తి ఆదా చేస్తున్నాము. 55 మిలియన్ యూనిట్లలో నుంచి 7 మిలియన్ యూనిట్లు తీసివేస్తే ఇంకా సుమారు 5.4 మిలియన్ యూనిట్లు కావలసి ఉంటుంది. మనం ఇతర రాష్ట్రాల మీద ఆధారపడే సమస్య ఉంది. నిత్యావసరాలు తీరడం లేదు. 5.4 మిలియన్ యూనిట్లు ఎలక్ట్రిసిటీ తీసుకురావడానికి మధ్యప్రదేశ్, తమిళనాడు మీద ఆధారపడి తీసుకుంటున్నాము. ఇప్పుడు తమిళనాడు థర్మల్ స్టేషన్స్ మూతపడ్డాయి కాబట్టి అక్కడి నుంచి మనకు ఎలక్ట్రిసిటీ వచ్చే అవకాశం లేదు. కేవలం మధ్యప్రదేశ్ మీద ఆధారపడాలి. 4.4 మిలియన్ యూనిట్లు మధ్యప్రదేశ్ నుంచి ఇవ్వడానికి ఒప్పుకొన్నారు. అయితే మనకున్న పాత ట్రాన్సుమిషన్ లైన్స్ మధ్యప్రదేశ్, తమిళనాడు నుంచి ఆంధ్ర రాష్ట్రానికి ఉన్న కనెక్షన్ ఎవైలబిలిటీ లో యిరు సీలేరు. ఇది 220 కె.వి. లైను. అక్కడ మధ్యప్రదేశ్‌లో 6 నుంచీ 9 గంటల వరకూ సాయంత్రం పూట పీక్ అవర్స్. అప్పుడు మనం కరెంటు తీసుకొనే అవకాశం లేదు. ఆ లైను ద్వారా 4.4 మిలియన్ల యూనిట్లు ఎలక్ట్రిసిటీ మన రాష్ట్రానికి తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. మధ్యప్రదేశ్ నుంచీ మన రాష్ట్రానికి తెచ్చుకోవడానికి అక్కడ మనం 80 పైసలు ఖర్చుపెడితే మన రాష్ట్రానికి వచ్చేసరికి 95 పైసలు ఖర్చవుతుంది. రూ. 14.25 కోట్లు దీనివల్ల మన రాష్ట్రానికి ఎక్స్‌చక్కర్ భారం పడుతుంది. ట్రాన్స్‌మిషన్స్ ఒక్కటే కాకుండా చంద్రాపూర్-రామగుండం 400 కె. వి. లైన్ ఎన్.టి.పి.సి. అధికారులు అది తీసుకోవడం లేదు. పర్లి-నిజామాబాద్ కనెక్షన్ చేసినట్లయితే బాగుంటుంది. సెంట్రల్ గవర్నమెంటులో ఎలక్ట్రిసిటీకి సంబంధించినది అంతా పెండింగ్ ఉంది కాబట్టి ట్రాన్స్‌మిషన్ లైన్ల వినియోగం కూడా చాలా ఉంది. ఇతర రాష్ట్రాల నుంచీ విద్యుత్ తేవాలన్నప్పుడు చాలా బాధలకు గురి కావలసి వస్తుంది. ఇటువంటి పరిస్థితిలో రాష్ట్రమూ, కేంద్రమూ ఏ విధంగా ఈ విద్యుచ్ఛక్తి మన రాష్ట్రంలో ఉత్పత్తి గణనీయంగా పెరగకుండా అడ్డుకొంటున్నాయో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ సంక్షోభానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించక తప్పదు. అతి ముఖ్యమయిన విషయం ఒకటి చెప్పదలచుకొన్నాను. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా సందర్భాలలో మనం రిజల్యూషన్స్ పాస్ చేసాము.

కేంద్ర ప్రభుత్వం పట్ల, కేంద్ర ప్రభుత్వం చూపుతున్న విచక్షణా వైఖరిపట్ల వ్యతిరేకంగా అనేక రిజల్యూషన్స్ పాస్ చేసుకొన్నాము. అయితే కేవలం తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాతే కాదు ఈ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది. 1965లో 200 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాన్ని రామగుండంలో నిర్మించడానికి అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి గారు ఫౌండేషన్ వేసారు. రామగుండంలో ఒరిజినల్‌గా 200 మెగావాట్లకు ప్లాన్ చేసినా 1000 మెగావాట్లు ఉత్పత్తి చేయాలి మొత్తం భారత దేశానికి మాంచెస్టర్‌గా వ్యవహరించాలి అన్నారు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీగారు కూడా రామగుండం మాంచెస్టర్‌గా అభివర్ణించారు. రామగుండంలో కోల్ అవైలబిలిటీ ఎక్కువ. తాతారావుగారే రికమెండు చేసింది. ఎక్కడ కోల్ ఎవైలబిలిటీ ఉంటుందో అక్కడ థర్మల్ స్టేషన్స్ పెట్టాలని వారు రికమెండ్‌చేసారు. ప్రభుత్వాల మంత్రుల ఆదేశాల ప్రకారం అధికారుల నుంచి రిపోర్ట్సు రాబడుతున్నాయి కానీ అవి ఏర్పడడం లేవు. అది వేరే విషయం. మన రాష్ట్రాభివృద్ధిని కుంటుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా చేసిందీ అనే దానికి ది ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు. 200 మెగావాట్ల విద్యుచ్ఛక్తికి ఫౌండేషన్ స్టోన్ 19 జులై, 1965లో వేసారు. దానికి జవహర్‌లాల్ నెహ్రూ విద్యుత్ ఉత్పాదక కేంద్రం అని పేరు పెట్టారు. భారత దేశంలో ఎక్కడా ఇటువంటి విద్యుత్ కేంద్రం లేదు. మొట్టమొదటగా రామగుండంలో పెట్టారు. ఫౌండేషన్ వేసారు. ఆనాడు సభలో ఎ.సి. సుబ్బారెడ్డిగారు ప్రసంగిస్తూ, ఈ మ॥ 12.00

రాష్ట్రముపై కేంద్రము వివక్షత చూపుతున్నదని, రాష్ట్రాన్ని కోడలుగా, కేంద్రాన్ని అత్తగా వారు అభివర్ణించి, అత్తసరిగా వుండకపోతే అత్తను పార దోలుతామని వారు చెప్పడం జరిగింది. అంతేకాకుండా, రాష్ట్ర అవసరాలను తగిన విధంగా కేంద్ర ప్రభుత్వము తీర్చకపోతే, రాష్ట్రాలు తమ అధికారాలను తాము వహిస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. ఆనాడు 1965లో హెచ్చరిస్తే, 1983లో కాంగ్రెస్ పార్టీని ఆంధ్ర దేశం నుండి పంపడం జరిగింది. ఈ హెచ్చరికలు తెలుగు దేశం ప్రభుత్వము వచ్చిన తరువాతనే కాదు, అంతకు ముందు కూడా మన రాష్ట్ర అభివృద్ధిపై కేంద్రము స్టెప్‌మదర్లీ యాటిట్యూడ్‌తో వుందని ఇదొక ఉదాహరణ చెప్పాను. రామగుండంలో కోల్ వుంది. ట్రాన్స్ పోర్టేషన్ వుంది. 1965లో 200 మెగావాట్స్ ఉత్పత్తిచేసే విద్యుత్ కేంద్రము మూతపడి పోయింది. బహుశా మంత్రిగారి దృష్టిలోనూ, ప్రభుత్వ దృష్టిలోనూ ఇదిలేదని అనుకొంటాను. అప్పుడు దానికి పర్మిషన్ ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము చేపట్టలేదు. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ చేపట్టారు. కాని బేసిక్ పాయింట్ ఏమిటంటే, రాష్ట్ర ప్రభుత్వాల అవగాహన లోపంవల్లనేమో, లేక పరిపాలనలోని కొందరు వ్యక్తుల యొక్క చెడు ఆలోచనలవల్లనో రామగుండం వెయ్యి మెగావాట్స్ ఉత్పత్తి చేసే థర్మల్ పవర్ స్టేషన్ మూత పడింది. ఎందుకు మీరు ఆలోచించలేదు. ఎక్కడెక్కడో కొన్ని మైల్స్ దూరము కోల్ ట్రాన్స్‌పోర్ట్‌చేసి, కొన్ని కోట్ల రూపాయలు వ్యయం చేసి దాన్ని ప్రజల మీద రుద్దుతూ, అక్కడ పెట్టడానికి ఆలోచిస్తున్నారు.

ఈ విషయం ఎందుకు మరచారు? దీన్ని మంత్రిగారు నోట్‌చేసుకొనవలెనని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వము చేసిన మొదటి తప్పు—1983-87లో సంవత్సర కాలంలో ఇంధనం క్రింద మొత్తం బడ్జెటులో 30.37 శాతం ఖర్చు చేస్తే, 1987-88లో కేవలం 17.1 శాతానికి తగ్గించారు. ఈ 17 అనేది ఒక ఆస్పిషస్ సంఖ్యనా? ఎప్పుడు కూడా 17 నే వస్తున్నది. దీనివల్ల ఉత్పత్తి కాకుండా పోతున్నది. విజయవాడలో వున్న రెండవ థర్మల్ యూనిట్‌ను ప్రారంభించారు. ప్రారంభం కావడం మంచిదే. దీనికి తగినంత నిధులు ఇవ్వకపోవడంవల్ల, 90 లక్షల మెగావాట్స్ ఉత్పత్తిచేసే థర్మల్ స్టేషన్ ఉపయోగపడక పోవడంవల్ల, కొన్ని నష్టాలకు గురికావలసి వస్తున్నది. సెకండ్ విజయవాడ యూనిట్‌కు 200 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అనుకుంటే, ఇపుడు రూ. 450 కోట్లకు పెరిగింది. ఎంత ఆలస్యమైతే అంత పెరిగిపోయే అవకాశముంది. ఈ సెకండ్ యూనిట్‌కు తగినంత నిధులు కేటాయించకపోవడంవల్ల, ప్రభుత్వ పొరపాట్లలో ఇదొక పొరపాటని ఇది ముఖ్యమైన పొరపాటని మనవి చేస్తున్నాను. జల విద్యుచ్ఛక్తికి కేటాయింపు చేయడంలో ప్రాధాన్యత ఇవ్వడంవల్ల - రైతులకు నాగార్జునసాగర్ నుండి, శ్రీశైలం నుండి నీరు విడుదల చేస్తున్నాము. వ్యవసాయదారులకు నీరు ఇవ్వాలని అన్నప్పుడు, జల విద్యుచ్ఛక్తి తక్కువ అయ్యే ప్రమాదం వుంది. ప్రభుత్వానికి ఆలోచన లేకుండా, జల విద్యుత్ మీద ఖర్చు పెడుతూ పోతున్నది. జల విద్యుత్ పైన ఎందుకు దృష్టిని కేంద్రీకరిస్తున్నారు? అది ఖర్చుతో కూడిన పని. చాలా డబ్బు ఖర్చు చేయడం జరిగింది. సాధారణంగా థర్మల్, జల విద్యుత్ యొక్క రేషియో వరుసగా 3 : 1 వుండాలని, అది లేదని ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది. ఇది ప్రభుత్వము యొక్క పొరపాటని మనవి చేస్తున్నాను. థర్మల్ ఉత్పత్తి 1980-81లో 55 శాతం వుంటే ఇపుడు 33 శాతానికి తగ్గించారు జల విద్యుత్ ఉత్పత్తి 55 శాతం నుండి 67 శాతానికి పెరిగింది. 67 శాతం పెరిగింది కాబట్టి వర్షము పడితే విద్యుచ్ఛక్తి వస్తుంది లేకపోతే విద్యుచ్ఛక్తి రాదనే వితండ వాదాన్ని మంత్రులు చెబుతున్నారు. రాష్ట్రములో ఇటువంటి పొరపాట్లను రెక్టిఫయి చేయవలసి వుంది. ఎక్కడయితే బొగ్గు వుంటుందో అక్కడ థర్మల్ పవర్ స్టేషన్స్‌ను త్వరలో పూర్తి చేయాలి. విద్యుచ్ఛక్తిని ఎక్కువ ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వము ఎక్కువ కృషి చేయాలి.

కేంద్రము వివక్షత వచ్చినప్పుడు, థర్మల్ పవర్ స్టేషన్స్ ఎక్కడున్నాయో, వాటి నుండి మనకు వచ్చే వాటా కేంద్రము సరిగ్గా యివ్వడం లేదు. చాలాసార్లు కేంద్రానికి వ్రాసినప్పటికీ ఫలితం లేదు. సూపర్ పవర్ థర్మల్ కేంద్రము వున్నటువంటి తమిళనాడులో అక్కడ నుండి మనకు రావలసిన న్యాయమైన వాటా కూడా రావడం లేదు, గ్యాస్ థర్మల్ హైడలే కాదు, సహజ వాయువు ఇపుడు బాగా వచ్చింది. దాన్ని ఉపయోగించుకొని, విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవలెను. దానికి రాష్ట్ర ప్రభుత్వము కేంద్రానికి నివేదికను కూడా పంపింది. ఒ.యన్.జి.సి. దానికి క్లియరెన్స్ ఇవ్వకపోవడం

వల్ల,—మనము కేవలం భూసేకరణ చేసుకొన్నాము గాని, ప్రాజెక్టు స్థాపన చేసుకొనే అవకాశం లేదు. క్లియరెన్స్ రాకపోవడంవల్ల, కేంద్రం వైఖరిని ఖండించక తప్పదు. మనపట్ల కేంద్రము వివక్షత చూపుతున్నదని చెప్పడానికి ఇదొక ఉదాహరణ.

తమిళనాడులోని కల్పాకం నైవేలి సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ నుండి మనకు రావలసిన వాటా లభించడం లేదు. 500 మెగావాట్స్ ఉత్పత్తిచేసే ఎన్.టి.పి.సి. నుండివిద్యుత్ కన్యాకుమారి నుండి గోదావరకు వెళ్లుతున్నది. మన రాష్ట్రానికి రావలసిన వాటా రావడం లేదు. 27.8 శాతం మాత్రమే మనకు ఎన్.టి.పి.సి. నుండి వస్తున్నది. ఇది చాలా తక్కువ. దీనిని గురించి కేంద్రానికి చాలాసార్లు వ్రాయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పొరపాటువల్ల రాష్ట్ర వైతాంగము సఫర్ అవుతున్నది.

కల్పాకం అణు విద్యుత్ కేంద్రము నెంబర్ వన్ స్టేజిలో 235 మెగావాట్స్ విద్యుదుత్పత్తి వున్నప్పటికీ, దానిలో నుండి మొత్తం తమిళనాడుకే పోతుంది. మనకు రావడం లేదు. మొత్తం తమిళనాడే ఉపయోగిస్తున్నది. దానిలో రెండవ స్టేజిలో సగం ఉపయోగిస్తున్నది. మిగతా సగం ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నది. కల్పాకం రెండవ భాగము నుండి మన రాష్ట్రానికి కేవలం 40 మెగావాట్స్ మాత్రమే వస్తున్నది. తరువాత నైవేలి మొదటి స్టేజిలో 600 మెగావాట్స్ విద్యుచ్ఛక్తి తమిళనాడుకే పోతున్నది. అందులో సెకండ్ స్టేజిలో 630 మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తికాగా, 97 మెగావాట్స్ మాత్రమే ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నది. ఈ విధంగా కల్పాకంలోకాని, నైవేలిలో గాని, ఎన్. టి. పి. సి.లో గాని మ॥ 12-10
మనకు రావలసిన వాటా రావడం లేదు. 400 మెగావాట్లు ఉత్పత్తి కావాలనుకున్న ముద్దనూరు థర్మల్ స్టేషన్‌కు పది సంవత్సరాల నుండి పర్మిషన్ ఇవ్వలేదు. మణుగూరు విద్యుత్ ప్రాజెక్టును ఎన్. టి. పి. సి. అధికారంలోకి తీసుకుంటే మనకు వచ్చే అవకాశం వుంది కాని అది కూడా యాడ్ చేయలేదు. సహజవాయువుతో 99 మెగావాట్స్‌ను మనం ఉత్పత్తి చేయాలనుకుంటున్నాము దానికి ఓ. ఎన్. జి. సి. పర్మిషన్ కావాలి. దానికి కేంద్రప్రభుత్వం ముందుకు రావాలని మనవి చేస్తున్నాను. ఇంకా వివిధ జలవిద్యుత్ కేంద్రాలు మనం స్థాపించుకునే అవకాశాలు వున్నాయి. శ్రీరామ సాగర్ క్రింద కాని, నాగార్జునసాగర్ క్రిందకాని, ఇంకా మిగిలిన ప్రాజెక్టుల క్రింద కాని మనం పెట్టుకోవచ్చు. ప్రపంచంలోని విదేశీ బ్యాంకులు ఇచ్చే ఫండ్స్‌ను కేంద్రం శ్రద్ధ తీసుకుని మనకు ఇవ్వవలసివుంది. కేంద్రం ముందు మన నివేదికలు వున్నప్పటికీ కేంద్రం సహకరించకపోవడం వల్ల మనం ఇరిగేషన్, విద్యుత్ రంగాలలో చాలా వెనుకబడి వున్నామని మనవి చేస్తున్నాను.

ఇక, థర్మల్ వద్దు తరువాత ఇరిగేషన్ వద్దు వుంది. ఇరిగేషన్‌కు సంబంధించి రుసుంజీగారి రిపోర్టు వుంది. దేశం మొత్తంలో 70 శాతం నీరు

వృథాగా పోతున్నది దానిని ఏవిధంగా అరికట్టి సద్వినియోగం చేసుకోవాలో ఆలోచించవలసివుంది. ఒక ఉదాహరణ చెబుతాను. మహారాష్ట్రలో కొయినా ప్రాజెక్టును చూడటానికి ఒక విదేశీ ఇంజనీరు వెళ్లినప్పుడు దారిలో ఒక పైప్ నుండి నీరు లీక్ కావడం చూశాడట. వెంటనే కారు ఆపి దానిని రిపేరు చేసి నీరు లీక్ కాకుండా చేశాడట. దానిని బట్టి వాళ్లు నీటికి ఎంత విలువ ఇస్తారో ఎంత ప్రాధాన్యత ఇస్తారో తెలుస్తుంది. మనం ఇరిగేషన్‌కు మన బడ్జెటులో 50 పర్సెంట్ కేటాయించుకున్నా వున్న వనరులను ఉపయోగించుకునే స్థోమత మనకు లేదు. ప్రతి సంవత్సరం వరదల వల్ల కృష్ణ, గోదావరి నదులలోని నీరు ఎంతో వృథా అవుతున్నది. ఆ నీటిని సక్రమంగా వినియోగించుకుంటే మన రాష్ట్రంలో లక్షల ఎకరాలు ఇరిగేట్ చేసుకునే అవకాశం వుంది. మన ఇరిగేషన్ డిమాండులో అక్కంపల్లి రిజర్వాయరుకు రూ. 20 కోట్లు, శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్‌కు రూ. 32 కోట్లు, ఎస్. ఆర్. ఎస్. పి. కి 40 కోట్లు, తెలుగుగంగకు రూ. 40 కోట్లు, జూరాలకు రూ. 20 కోట్లు చూపారు. శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచి కెనాల్‌కు ఏమీ చూపలేదు, మనకు ఇచ్చిన డిమాండులో వున్న కేటాయింపులు చూస్తే కేవలం అధికారుల జీతబత్యాలకు కాంపెన్సేషన్‌కు తప్ప మరో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోలేని పరిస్థితి కన్పిస్తున్నది. ఈ డిమాండ్ పాస్ చేసినా వందల ఎకరాలు సాగులోనికి వచ్చే ఆశ కన్పించడం లేదు. మన రాష్ట్రంలో సమర్థులైన ఇంజనీర్స్ వున్నారు. లక్షల ఎకరాలను సాగులోనికి తీసుకువచ్చే శక్తిగల ఇంజనీర్స్ వున్నారు. కాని వారికి సరైన ఆదేశాలు ఇవ్వకపోవడం వల్ల వారు చేతులు ముడుచుకు కూర్చుంటున్నారు. వారి శక్తిని, వారి నైపుణ్యాన్ని చూపించుకునే అవకాశం వారికి కల్గించడం లేదు. ఇచ్చంపల్లి గురించి ముఖ్యమంత్రిగారు అనేకసార్లు చెప్పారు. అది మల్టిపర్పస్ ప్రాజెక్టు, గోదావరి మీద ఇచ్చంపల్లి కడితే వరదలను కంట్రోలు చెయ్యవచ్చు. దీనిని గురించి ముఖ్యమంత్రి గారు ఆలోచించకపోవడం విచారకరం. రిపోర్టు తయారైనా ఇంతవరకూ దానిపై ఎలాటి చర్య తీసుకోకపోవడం వల్ల మా ప్రాంతం వారిని ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదనే భావం అక్కడి వారికి కలగటానికి ఆస్కారం వుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం క్రాంతి పథకాన్ని అమలు చేయడం జరిగింది. ఈ పథకం క్రింద చిన్న చిన్న నీటి వనరులకు, మెయిన్‌స్ట్రీమ్స్‌కు చెక్ డ్యామ్స్ కట్టి వందల ఎకరాలు సాగులోనికి తెచ్చే అవకాశం వుంది. ఈ విషయాన్ని కూడా సమావేశంలో చెప్పడం జరిగింది. ఈ చెక్ డ్యామ్ ద్వారా వృథాగా పోయే నీటిని సద్వినియోగపర్చుకోవచ్చు. అటువంటి సప్లిమెంటరీ స్కీమ్స్‌ను తీసుకోటానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతున్నదో అర్థం కావడం లేదు. ఒక విధానపరమైన నిర్ణయం మనరాష్ట్రంలో తీసుకోవలసిన అవసరం వుందని ఇరిగేషన్ మంత్రి, ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ సందర్భంలో తీసుకువస్తున్నాను. ఒక గ్రామం మధ్య ఒక స్ట్రీమ్ పోతున్నప్పుడు దానికి అడ్డంగా ఒక చెక్ డ్యామ్ కట్టి వందల ఎకరాలు సాగు చేసుకోటానికి అవకాశం వున్నప్పుడు అది కట్టడానికి ప్రభుత్వం ముందుకు

రాకపోయినా ప్రజలే ముందుకు వచ్చి తామే కట్టుకుంటామంటే దానికి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చే విధాన నిర్ణయం తీసుకుంటారా అని అడుగుతున్నాను. కర్నాటకలో బిజాపూర్ దగ్గర చిక్కపడనాంగె అనే గ్రామం వుంది. అక్కడ కృష్ణ మీద ఒక బ్యారేజ్ కడితే 25 వేల ఎకరాలు సాగు అయ్యే అవకాశం వుంది. అప్పటి ముఖ్యమంత్రి హెగ్డేగారిని ఆ గ్రామస్థులు కలిసి ప్రభుత్వపరంగా కట్టాలంటే కోటి రూపాయలు అవుతుంది. రూ. 50 లక్షలతో ఒక చెక్ డ్యామ్ కడితే 26 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది అని చెబితే హెగ్డేగారు మీరు కొంత డబ్బు వసూలు చేయండి, మిగిలింది మేము ఇస్తాము అని చెప్పగా ఆ గ్రామస్తులు ఆన్ ది స్పాట్ రూ. 5 లక్షలు వసూలు చేశారు. వసూలు చేసి మేము అయిదు లక్షల వసూలు చేశాము. మీరు మిగిలిన డబ్బు ఇవ్వండి అని హెగ్డేగారిని అడిగినప్పుడు వారు సాంకేతికపరంగా ఇబ్బంది వుంది అని చెప్పినప్పుడు ఆ ప్రజలే మొత్తం ఖర్చు మేమే భరించి కట్టుకుంటాము, మీరు పర్మిషన్ ఇవ్వండి చాలు అని అడిగారు. ఆ డబ్బు మా చేతికి ఇవ్వండి, మేము ప్రభుత్వపరంగా కడతాము అని హెగ్డేగారు అంటే ప్రభుత్వం కట్టే ప్రాజెక్టులు సరిగా వుండటం లేదు. మా డబ్బుతో మేమే కట్టుకుంటాము, మాకు పర్మిషన్ ఇవ్వండి అని కోరడం జరిగింది. వారు ఆ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించడం కూడా జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన వాలంటరి ఏజన్సి ఒకటి వుంది. కాపర్ట్ అని కౌన్సిల్ ఫర్ ఎడ్వాన్స్‌మెంట్ ఆఫ్ పీపుల్స్ యాక్షన్ అండ్ రూరల్ టెక్నాలజి అనే సంస్థ వుంది. ఈ రైతుల ఉత్సాహం చూచి ఆ ఏజన్సీవారు 50 లక్షల రూపాయలు ఎడ్వాన్స్ ఇవ్వడానికి మ॥ 12-20 సిద్ధపడ్డారు. ఈనాడు అక్కడ ఆ ప్రాజక్టు దాదాపు పూర్తిఅయింది. మొన్న ఇండియా టు-డే లో ఫోటోలతో సహా వచ్చింది. ఏ ప్రభుత్వమైనా రైతులకు వున్నటువంటి బాధను అవగాహన చేసుకొని దానికనుగుణంగా స్పందించకపోవడం వల్ల రైతులు ముందుకు వస్తున్నారు. ఆ విధంగా రైతులు, నాగార్జునసాగరు క్రిందగాని పోచంపాడు క్రింద గాని సప్లి మెంటరీ స్కీమ్సు గాని యితర స్కీమ్సు గాని తీసుకొనివస్తే - ముందుకు వస్తే-మీరు ఏమి సహాయం చేస్తారు? అసలు ఆ సెంట్రల్ గవర్నమెంటు ఏజన్సి వుందని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన వుందా? ఆ ఏజన్సీ ద్వారా మన రాష్ట్రంలో ఎక్కడైనా ఫండ్సు అందాయా? దానికి మంత్రిగారు జవాబు చెబితే సంతోషిస్తాను. శ్రీరాంసాగర్ ప్రాజక్టు ఒక కరీంనగర్ జిల్లాకే గాకుండా వరంగల్ పోయి, నల్లగొండలో మూసీవరకు పోవాలని రెండు స్టేజిలు పెట్టాము. ఎప్పుడో పోవలసి వుండెను. ఇంతవరకు ఆ ప్రాజక్టు పూర్తి కాలేదు. దానికి వున్న కారణాలు అందరికీ తెలిసిన కారణాలే. ఈ సంవత్సరం కూడ శ్రీరాంసాగర్ ప్రాజక్టుకు 40 కోట్లు మాత్రమే కేటాయించారు. వరల్డ్ బ్యాంకు 60 కోట్లు యివ్వడానికి సిద్ధపడితే మన రాష్ట్ర ప్రభుత్వం కేవలం రు. 40 కోట్లు మన బడ్జెటులో పెట్టడం అవమానకరము కాదా అని అడుగుతున్నాను. మీరు యిచ్చే రు. 40 కోట్లు కాంపన్సేషను, జీతాలకు సరిపోనప్పుడు 40 కోట్లు

పెట్టామని ఎవరిని మోసం చేయదలచుకున్నారు? ఈ విషయం ప్రతిసారి చెప్పడం జరుగుతున్నది. కృష్ణమూర్తిగారు వున్నప్పుడు చెప్పడం జరిగింది. నామినల్‌గా 40 కోట్లు యిస్తున్నారు. రు. 40 కోట్లు రీయింబర్స్‌మెంటు అవుతుంది, మీ చేతినుండి పడడం లేదు. ప్రపంచ బ్యాంకు రు. 60 కోట్లు యివ్వడానికి సిద్ధంగా వున్నప్పటికీ మీరు చేయడం లేదు. అదే విధంగా శ్రీశైలం రైటు కెనాల్‌కు వరల్డ్ బ్యాంకు యిచ్చినప్పటికీ మీ కేటాయింపులు తక్కువ చేశారు. ఈ విధంగా పోతే శ్రీరాంసాగర్ ప్రాజక్టు నీరు సూర్యాపేటకి ఎప్పుడు చేరుతుంది? ఆ నీరు అక్కడికి చేరేవరకు శ్రీరాంసాగర్ ప్రాజక్టు సిల్ట్‌తో పూడుకుపోయే ప్రమాదం వుందని మనవి చేస్తున్నాను. అందుకని శ్రీరాంసాగర్ కేటాయింపులను రివైజ్ చేసి అత్యధిక కేటాయింపులు చేయాలని మనవి చేస్తున్నాను. ఆ శ్రీరాంసాగర్ ప్రాజక్టు ఇంజనీర్లు 30 వ తేదీ రావడముతో హైదరాబాదుకు పరుగెత్తుకొని వస్తున్నారు, ఎందుకంటే వారు జీతాలు ఇచ్చే పరిస్థితిలో లేరు. అంత దయనీయమైన పరిస్థితిలో ఆ ప్రాజక్టు వుంది. అంతేగాకుండా ఆ ప్రాజక్టు మెయింటెన్ చేయడానికి, డిస్ట్రిబ్యూటరీస్ మెయింటైన్ చేయడానికి ఎంత ఎమౌంట్ ఇస్తున్నారు? నామ మాత్రంగాకూడ లేదు. ఏ మాత్రం మెయింటైన్ చేయడానికి సాధ్యపడని పరిస్థితిలో బడ్జెట్ ఎలోకేషన్స్ ఇస్తున్నారు. దాని ఫలితంగా కెనాల్స్ చిన్నాభిన్నమైపోయి కొన్ని రోజుల తరువాత పూడిపోయి కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా రిపేర్ కానటువంటి దుస్థితిలో యినాడు శ్రీరాంసాగర్ ప్రాజక్టు పరిస్థితి వుంది. కాబట్టి దానిగురించి ఆలోచించండి. శ్రీరాంసాగర్ ప్రాజక్టుకు ఒక కన్సల్టేటివ్ కమిటీని వేసి, సప్లిమెంటరీ స్కీమ్సు ఏ విధంగా తీసుకుంటాం, ఏ విధంగా ఆ ప్రాజక్టును అభివృద్ధి చేస్తాం అని ఆలోచించడం లేదు. ఒకసారి మంత్రిగారు చెప్పారు కమిటీని వేశాము గాని అది ఒకసారి కూడ కూర్చోలేదని - అసలు శాసనసభ్యులతో కూడిన కన్సల్టేటివ్ కమిటీని వేశారా? వేస్తే ఏ విధంగా పని చేయిస్తున్నారనేది చెప్పాలి. అంతేగాకుండా శ్రీరాంసాగర్ ప్రాజక్టు క్రింద సప్లిమెంటరీ స్కీమ్సును చేపట్టడానికి విధానపరమైనటువంటి నిర్ణయం చేశారా లేకపోతే మంత్రిగారు సంబంధిత అధికారులకు ఆదేశాలు యిస్తేనే సరిపోతుందా అనే విషయం తేల్చి చెప్పాలి. దాని గురించి చాలా రోజుల నుండి తాత్సారం చేస్తున్నారు, వెంటనే చెప్పాలి. శ్రీరాంసాగర్ ప్రాజక్టులోని వేస్ట్ వాటర్ తిరిగి గోదావరిలో పడుతుంది, దానికి సంబంధించి యింతవరకు అయిదారు స్కీములను ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఒక్కొక్క స్కీముకు కేవలం అయిదు, పది లక్షల రూపాయలు ఖర్చు పెడితే వేల ఎకరాలు సాగు చేసే అవకాశం వుంది. ఈ 10, 20 సంవత్సరాల నుండి మనం ఏమీ చేయడం లేదు. అదే విధంగా నాగార్జునసాగరు కూడ, సప్లిమెంటరీ స్కీమ్సు చేపడుతామని సంబంధిత అధికారులతో జిల్లా ఎం.ఎల్.ఎ. ల మీటింగ్సు పెట్టినప్పుడు ఒప్పుకోవడం జరిగింది. కాని ఈనాటివరకు ఒక పాలసీ నిర్ణయం తీసుకోలేదు, అది స్పష్టం చేయాలి. ముఖ్యంగా ఈనాడు ప్రాంతీయ వివక్షత, ప్రాంతీయ తత్వాలు, ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టే విధంగా

ప్రభుత్వం ఇరిగేషను శాఖలో చేస్తుందనే అంశానికి వచ్చినప్పుడు-ముఖ్యంగా రాయలసీమ విషయం చాలాసార్లు వచ్చింది. రాయలసీమకు, మహబూబ్ నగర్‌కు ముఖ్యంగా ఇరిగేషనుకు సంబంధించి అత్యధిక నిధులను ఇవ్వవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు ఎన్నో ప్రకటనలు చేశారు. బేసిక్ క్వశ్చన్ ఏమంటే-శ్రీశైలం ప్రాజెక్టు నుండి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరు ద్వారా ఏ నీరు అయితే రాయలసీమకు పోతుందో, దాని కెపాసిటి ఎంత? ముఖ్యమంత్రిగారు రాయలసీమ రైతాంగానికి చేసిన వాగ్దానాల యొక్క టి.యం.సి. నీరు ఎంత అనేది ఆలోచించాలి. 19 టి.యం.సి. వాటరు రైట్ బ్రాంచ్ కెనాల్‌కు ఇచ్చాము, 29 టి.యం.సి. తెలుగు గంగకు ఇచ్చాము, 15 టి. యం. సి. మద్రాసు వాటర్ సప్లయికి పోతుంది. గాలేరు-నగరి అని క్రొత్తగా ముఖ్యమంత్రిగారు ఏదైతే ప్రతిపాదన చేశారో, దానికి 30టి.యం.సి. వాటరు కావాలి. ఈ మొత్తం కలుపుకుంటే 90 టి. యం. సి. వాటరు పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరు ద్వారా పోవాలి. అది సాధ్యమవుతుందా? పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరు కెపాసిటిని ఎక్కువ చేస్తారా లేకపోతే ఇంకొక హెడ్ రెగ్యులేటరును కడుతారా? అసలు 90 టి.యం.సి. వాటరు ఏ విధంగా పోతుంది? ఎక్కడి నుండి వస్తుందనే అవగాహన లేకుండా ఈ ప్రకటనలు చేయడం వల్ల కన్ఫ్యూజన్ క్రియేట్ చేయడమే గాకుండా, మిగతా ప్రాంతాల వారిని రెచ్చగొట్టే విధంగా వుందని మనవి చేస్తున్నాను. అన్నింటి కంటే ముఖ్యమైనది-శ్రీశైలం కుడివైపు వున్న రైతుల అభివృద్ధి గురించి ప్రభుత్వం ఏ విధంగా అయితే ఆలోచన చేస్తున్నదో, ఆ విధంగానే ఆలోచించకుండా, ఎడమవైపు వున్న నల్లగొండ జిల్లా రైతుల విషయం మరచిపోతున్నారు. శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్‌కు 19 టి.యం.సి. కి సెంట్రల్ వాటరు పవర్ కమీషను పర్మిషను ఇచ్చింది. ఆ క్లియరెన్సు రావడానికి మనము నానా బాధలు పడ్డాము. ఆ 19 టి.యం.సి. లో 11 టి.యం.సి. రిజనరేటెడ్ వాటరు అని, 8 టి.యం.సి. తుంగభద్ర రీకెనలైజేషన్ అండ్ రిపేర్స్ వల్ల మనకు ఆదా అవుతుందని అన్నారు. ఒకవేళ అది రాకపోతే 45 టి.యం.సి. పోలవరం డైవర్షన్ ద్వారా ఏదైతే మనకు సంక్రమిస్తుందో ఆ 45 నుండి 8 టి.యం.సి. కలుపుతామని సెంట్రల్ వాటరు పవర్ కమీషన్‌ను ఒప్పించి ఆనాడు ఆర్.బి.సి. ని తీసుకున్నారు. ఆర్.బి.సి. కి 19 టి.యం.సి. సెంట్రల్ వాటరు పవరు కమీషను క్లియరెన్సు మీరు పొందినప్పుడు లెఫ్ట్ కెనాల్ గురించి ఎందుకు మరచిపోయినారు? నల్లగొండ గురించి ఎందుకు మరచి పోయినారు? మూడు లక్షల ఎకరాలు నల్లగొండ జిల్లాలో సాగు చేయవలసి వుంది. ఆనాడు ధ్యానం ఎందుకు లేదు? అప్పుడు లేదు. అప్పుడు లేనప్పుడు యిప్పుడు ఎందుకు ఆలోచించడం లేదు? శ్రీశైలం హెడ్ రెగ్యులేటర్‌కు ఫౌండేషను స్టోన్ వేశారు అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు. అప్పుడు ఫౌండేషను వేసిన తరువాత కట్టే అవకాశం వుండెను. శ్రీశైలం హెడ్ రెగ్యులేటర్ టన్నల్ ద్వారా నల్లగొండ జిల్లాలో లక్షల ఎకరాలు సాగుచేయడానికి ఏదైతే ప్రతిపాదన చేశారో ఆ టన్నల్ నిర్మాణం చేయవలసి

వుండెను. కాని టన్నల్ నిర్మాణం చేయలేదు. డెలిబరేట్‌గా చేయలేదని మనవి చేస్తున్నాను. ఇది అధికారుల తప్పు కాదు. కేవలం ప్రభుత్వం అధికారులను ఏదో విధంగా కన్విన్స్ చేసి దానిని ప్రక్కకు నెట్టే విధంగా చెబుతున్నారు. ఎందుకంటే, స్పీకరుగారు దయతో అంగీకరించి మమ్ములను శ్రీశైలం, నాగార్జునసాగరు తీసుకువెళ్ళారు. మేము అక్కడ పరిశీలన చేసిన విషయాలు చూస్తే కావాలని అనుకొని చేయకపోవడం తప్ప మరేమి లేదని మనవి చేస్తున్నాను. ఆసియాలోనే పెద్దగా వుండేటటువంటి శ్రీశైలంకు 12 గేట్లు పెట్టారు. శ్రీశైలంకు క్రెస్ట్ గేట్స్ పెట్టడం వల్ల ఈనాడు 200 టి.యం.సి. వాటరు నిలిచిపోతుంది. 200 టి.యం.సి. అందులో నిలవడం వల్ల ఈనాడు హెడ్ రెగ్యులేటర్ దగ్గర కేవలం రెండు నెలలు వర్కు చేయగలుగుతాము. కాని సంవత్సరం అంతా అక్కడ పని చేయలేని పరిస్థితి వుంది. నల్లగొండ జిల్లాకు శ్రీశైలం లెఫ్ట్‌కెనాల్ నుండి టన్నల్ ద్వారానా లిఫ్ట్ ద్వారానా అన్న అంశం వున్నప్పుడు, టన్నల్ ద్వారా తీసుకుపోదలచు కుంటే ఈ హెడ్ రెగ్యులేటర్‌ను ఏ విధంగా నిర్మాణం చేస్తారు? సంవత్సరమంతా నీటితో మునిగివుంటుంది. ఒక నెలలో మీరు ఏ విధంగా హెడ్ రెగ్యులేటర్‌ను కడుతారు? దానికి మీ అవగాహన ఏమిటి, మీ ప్లాన్ ఏమిటి, మీ బడ్జెటు ఎలొకేషన్ ఏమిటి, మీ అభిప్రాయం ఏమిటి అనేది ఈనాడు

మ॥ 12-30 బడ్జెటులో చూపకపోవడం అతి దారుణం అని మనవి చేస్తున్నాను. దీనికి శ్రీశైలం లెఫ్ట్ కెనాలుకు 30 టి.ఎమ్.సి.ల నీరు కావాలి. ఎస్.ఆర్.బి.సి. కి 19 టి.ఎమ్.సి. ఎస్యూర్డు వాటరు ఇచ్చారు. 30 టి.ఎమ్.సి. లకు ఎస్యూర్డు వాటరు ఏది అని అడుగుతున్నాను? ఎస్యూర్డు వాటరు ఇవ్వడానికి ఆలోచన ఎందుకు చేయలేదని అడుగుతున్నాను? ఈనాడు 3 లక్షల ఎకరాలకు నీరు

పారవలసిన నల్గొండ రైతాంగం రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగితే మీ జవాబు ఏమిటని అడుగుతున్నాను ప్రభుత్వాన్ని. ఈ నల్గొండ జిల్లా లెఫ్ట్ కెనాల్ ద్వారా నీరు ఇవ్వడానికి లిఫ్ట్ టన్నెల్ అని అన్నారు. లిఫ్ట్ గురించి మీకు తెలుసు. అక్కంపల్లి రిజర్వాయరు ప్రారంభం అయింది. అక్కడ ముఖ్యమంత్రిగారు ఫౌండేషను వేసారు. నేను దానిని గురించి చెబుతాను. లిఫ్ట్ ద్వారా నీరు తీసుకొనిపోతే ఒక అంశం ఉంటుంది. ఒకవేళ మీరు టన్నల్ ద్వారా నీరు తీసుకొని పోవాలని అనుకుంటే తప్పకుండా వాటరు ఎస్యూర్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కేంద్ర ప్రభుత్వానికి రెండు నివేదికలు పెట్టారు. సెంటరు వాటరు కమీషను ముందు రెండు ప్రతిపాదనలు పెట్టారు, 1. లిఫ్ట్, 2. టన్నెల్. ఈనాడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని విమర్శించే అవకాశాన్ని మీరే కొని తెచ్చుకున్నారు. మీరు మొదట ఒక రిపోర్టు పైనలైజుచేసి టన్నెల్, పని ప్రారంభించబోతున్నారా లేకపోతే లిఫ్ట్ ద్వారా చేస్తున్నారా అనే అవగాహన మీకు లేకపోతే మేము ఎలాగ పర్మిషను ఇస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పడానికి అవకాశం ఉంటుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వానిదే పొరపాటు అవుతుంది. రైట్ బ్యాంకు ద్వారా ఏదైతే నీరు రాయలసీమకు తీసుకునిపోతున్నామో - పోతిరెడ్డిపాడు

హెడ్ రెగ్యులేటరు ద్వారా - అది కేవలం ఫ్లడ్ డేస్‌లో తీసుకొనిపోయి అక్కడున్నటువంటి రిజర్వాయర్లు నింపుకొని తద్వారా వ్యవసాయానికి ఉపయోగించుకొంటున్నాము. కనుక దీనికి ఎస్యూర్డు వాటరు అవసరం లేదు. అది ఫ్లడ్ వాటరు మీద ఆధారపడి ఉన్నాము. మీరు టన్నెల్ ద్వారా 30 టి.ఎమ్.సి. వాటరు ఏదైతే మీరు తీసుకుని పోవాలని అనుకొంటున్నారో దానికి ఎస్యూర్డు వాటరు కావాలి. ఎస్యూర్డు వాటరు కాకపోతే కేంద్ర ప్రభుత్వం పర్మిషను ఇచ్చే అవకాశములేదు. మీరు ఆకాశంలో రిజర్వాయర్లు పెట్టుకొని లిఫ్ట్ ద్వారా తీసుకొనిపోలేరు. రాయలసీమ ప్రాంతంలో రిజర్వాయర్లు ఉన్నాయి కనుక వాటరు తీసుకొనిపోయి వాటిని నింపుకొని ఆ నీరు ఉపయోగించుకొనడానికి అవకాశం ఉంది. కాని నల్గొండ జిల్లాకు లిఫ్ట్ ద్వారా, టన్నెల్ ద్వారా తీసుకొనిపోయినా మొదట 30 టి.ఎమ్.సి. వాటరు ఎస్యూర్ చేయవలసిన అవసరం ఉంది. 30 టి.ఎమ్.సి. వాటరు మీరు ఎస్యూర్ చేయాలంటే ఎక్కడనుంచి చేస్తారు? మీరు ఎస్.ఆర్.బి.సి. కి 8 టి.ఎమ్.సి. ఏదైతే ఎస్యూర్ చేసారో 45 టి.ఎమ్.సి. పోలవరం డైవర్షను నుంచి - మీరు అందులో నుంచి 30 టి.ఎమ్.సి. తీయండి. ఇంకా 2 టి.ఎమ్.సి. మిగులుతుంది. మేము 30 టి.ఎమ్.సి. వాటరును ఎస్యూరు చేస్తున్నాము. మేము టన్నెల్ స్కీమునే చేపడతాము అని సెంట్రల్ వాటరు కమీషను ముందు ప్లీడ్ చేస్తే సెంట్రల్ వాటరు కమీషను తప్పకుండా పర్మిషను ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. మీరు కావాలని డెలిబరేట్‌గా నల్గొండ జిల్లా ప్రజలకు అన్యాయం చేయాలని అనుకొని, వారు మాట్లాడటం లేదు కనుక, వారు చూసి చూడనట్లు ఊరుకొంటున్నారు కనుక - మీరు ఏదో చేసుకొని పోతున్నారని ఈ సభా ముఖంగా తెలియజేయడానికి విచారిస్తున్నాను. అధ్యక్షా! శ్రీకాకుళంలో వంశధార ప్రాజెక్టు కేవలం కన్నీటిధార అయింది. దానికి ఇచ్చిన ఎలొకేషన్సు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయి. అది జీతాలకు కూడా చాలదు. జూరాల ప్రోజక్టులో 17.5 టి.ఎమ్.సి. ఎస్యూర్డు వాటరు ఇచ్చారు తాతలనాడు. అప్పటినుండి వృథాగా పోతున్నది. జూరాల ప్రాజెక్టుకు 17.5 టి.ఎమ్.సి. ఎస్యూర్డు వాటరు ఉన్నప్పటికి 10 టి.ఎమ్.సి. కే మీరు రిజర్వాయరు డిజైన్ చేసి పెట్టారు. 1990కి పూర్తి అవుతుంది. దీనిద్వారా రైతులు నీరు తీసుకోవచ్చునని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఈనాడు అక్కడ స్పిల్ వేకు టెండర్లు పిలవలేదు. 30 బ్లాక్సుకు ఫౌండేషను కూడా చేయలేదు. ఈ విధంగా చేస్తే జూరాల ప్రాజెక్టు ఎన్ని సంవత్సరాలకు పూర్తి చేస్తారు? రైతులకు ఎప్పటికి నీరు ఇవ్వబోతున్నారు? మీరు మహబూబ్‌నగర్ జిల్లాను ఏ విధంగా ఆదుకుంటున్నారని ప్రశ్నిస్తున్నాను. దీనికి కేటాయించిన రు.30 కోట్లు జీతభత్యాలకు కూడా సరిపోదు. భీమా ప్రాజెక్టు సర్వే అయింది. సెంట్రల్ వాటరు కమీషనుకు మీరు పంపించలేదు. తెలుగుగంగను యుద్ధప్రాతిపదికగా తీసుకొంటున్నారు. భీమా ప్రాజెక్టు విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. నట్టెంపేట ప్రాజక్టు విషయం ఉంది. ఇది ఫోర్‌షోర్ వాటరుది. జూరాల ప్రాజక్టుకు

మనం లిఫ్ట్ చేసుకుంటే అలంపూరు, గద్వాల్ ప్రాంతాలను మనం ఇరిగేట్ చేయడానికి అవకాశం ఉంది. ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషను అయింది. డిటెయిల్డు ఎంక్వయిరీచేసి మీరు వెంటనే ఈ రిపోర్టుకూడా పంపించాలని మనవి చేస్తున్నాను. ఇక ఆర్.డి.ఎస్. మొదలైనవన్నీ శ్రీ నర్సారెడ్డిగారు చెబుతారు కనుక నేను వాటి గురించి చెప్పవలసిన అవసరం లేదు. ఇందులో ఉన్నటువంటి ఎలొకేషన్సు చాలా తక్కువగా ఉన్నాయి. మనం అధికారుల నైపుణ్యాన్ని, చీఫ్ ఇంజనీర్ల నైపుణ్యాన్ని ఉపయోగించుకొనడం లేదు. ప్రాంతీయతత్వం ప్రజలలో రానీయకుండా ఇప్పటికైనా రీఎలొకేషను చేసి ఈ రాష్ట్రావసరాలను తీరుస్తారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. నర్సారెడ్డి (ముక్తల్):—అధ్యక్షా! చాలా ముఖ్యమైనటువంటి డిమాండ్సుపైన చర్చ జరుగుతూ ఉంది. గౌరవనీయులైన శాసనసభ్యులు చాలా అమూల్యమైన విషయాలు సెలవిచ్చారు. దురదృష్టం ఏమిటంటే ఈ ప్రభుత్వం ఏమీ చేయలేకపోయినా ఏమి చేయాలనే విషయం కూడా తెలుసుకునే ప్రయత్నం చేయలేకపోతున్నదనే విచారం వ్యక్తపరుస్తున్నాను. మేజరు ఇరిగేషను ముఖ్యమంత్రిగారికి సంబంధించిన డిమాండు. ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే ఈ సభలో సభ్యులు ఏమి చెబుతారు, ఈ రాష్ట్రం యొక్క అవసరాలు ఏమిటనే విషయాలు తెలుసుకొనుటకు వారు సభలో లేకపోవడం చాలా విచారకరమైన విషయం. ఒక దశకు వస్తే మేము చెప్పడం కూడా నిష్ప్రయోజనంగా ఉంటుందేమో. వినేవారు ఎవరూ లేరు. దానిని అమలుపరచేవారు లేరు, దీనిని పరిగణనలోకి తీసుకునేవారు లేరు, అటువంటప్పుడు మేము చెప్పడం దేనికని కూడా బాధ కలుగుతుంది. మేము పత్రికలు చూసుకొని సంతోషపడడమేనా? ప్రభుత్వం వాస్తవంగా మేము చెప్పే కారణాలు విని ఆలోచించి తగిన నిర్ణయాలు తీసుకొనడానికి సిద్ధంగా ఉందా, లేదా అనేది కూడా అగమ్యగోచరంగా ఉంది. అధ్యక్షా! చీఫ్ మినిష్టరుగారిని పిలవడానికి తమరైనా సాహసిస్తారా? ఎందుకంటే మేజర్ ఇరిగేషను వారి సబ్జక్టు కనుక.

ఛైర్మన్:—మైనర్ ఇరిగేషను మినిష్టరుగారు ఉన్నారు.

శ్రీ సి. నర్సారెడ్డి:—మైనర్ ఇరిగేషను మంత్రిగారు వేరు. మేజరు ఇరిగేషను సబ్జక్టు చీఫ్ మినిష్టరుగారిది. అందుచే వారు ఉండాలి. మేము చెప్పే మాటలు విని వారు మాకు సమాధానం చెప్పాలి. మేము చెప్పే మాటలకు ఏమైనా పరిష్కార మార్గాలు ఉంటే వారు ఆలోచించి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అప్పుడే అది డెమొక్రసీ అవుతుంది. వారు చెప్పుకొని, వాక్కొని పోతారులే అనే ధోరణి కనిపిస్తే మీకు ప్రజాస్వామ్యం మీద ఎంత విశ్వాసం ఉందో గోచరిస్తుంది. ఇది చాలా బాధాకరంగా ఉందని మనవి చేస్తున్నాను. ఇది మంచి పద్ధతి కాదు.

శ్రీ జి. నాగిరెడ్డి:—గౌరవ సభ్యులు శ్రీ నర్సిరెడ్డిగారికి ఒక విన్నపం. కొన్ని సబ్జక్ట్సు ముఖ్యమంత్రిగారు కొంతనుంచి మినిష్టర్స్‌కు ఎలోకేట్ చేసారు ఆన్సరు చేయడానికి. ఒకసారి శాసనసభలో క్యాబినెట్ మినిష్టరు ఎవరైనా కమిట్ అయితే అది విధాన నిర్ణయం క్రిందకు వస్తుంది. వారు చెప్పే ఏ విషయం అయినా మేము పరిగణనలోకి తీసుకుంటాము. ముఖ్యమంత్రి గారు సభలో ఉండవలసిన అవసరం లేదు. మేము చెప్పే ఏ విషయమైనా ప్రభుత్వ విధానంగా ఉంటుందని గుర్తించవలసిందిగా, గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— మంత్రిగారు ముఖ్యమంత్రిగారిని ఆదుకునే ప్రయత్నం చేసారు. ఇది రివర్సుగా ఉంది. కొత్త మంత్రులు వచ్చారు. వారిని ముఖ్యమంత్రిగారు ఆదుకోవడం చూస్తున్నాము. ఇప్పుడు ముఖ్యమంత్రిగారిని ఆదుకోవడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు వారి సబ్జక్ట్సును మంత్రులకు అప్పగించడం, వాటికి ఈ సభలో జవాబులు చెప్పాలని కోరడం ఎంతవరకు న్యాయమనే విషయం ప్రక్కకు పెట్టి నేను మాట్లాడతాను. ఇప్పుడు వారి శాఖకు సంబంధించి నటువంటి డిమాండు. వారే స్వయంగా చూడవలసిన పని ఇది. ఇతరులకు అప్పగిస్తామని అంటే అది సరైన విధానం కాదు. సక్రమమైన విధానం కాదు. ఎప్పుడో అటువంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు ఒకరిని ఒకరు ఆదుకుంటామని అంటే ఫరవాలేదు. కాని ముఖ్యమంత్రి లేకపోయినా ఫరవాలేదు. మేము ఈ రాజ్యాన్ని ఏలుతామని చెప్పే ధైర్యం మీకు ఎక్కడిది ? ఎందుకు చెబుతారు ? దయచేసి చెప్పవద్దు. మీకు లేనటువంటి స్థోమతను మీరు తెచ్చుకొని ఎందుకు చెపుతారు ?

శ్రీ జి. నాగిరెడ్డి :—ఈరోజు కొత్త కాదు - ఎప్పటినుంచో ఉంది ఈ పద్ధతి. మ. 12-40

శ్రీ సి. నర్సిరెడ్డి :— నేను వ్యక్తంచేసే అధికారం నాకు ఉంది - ఆ హక్కు నాకు ఉంది కనుక - నా ఫీలింగ్స్ చెపుతున్నాను. డెమోక్రాటిక్ ఫంక్షనింగ్, డెమోక్రాటిక్ వేల్యూస్ ఎలా ఉండాలి అని చెప్పే అవసరం ప్రతిపక్షాలకు ఉంది - కనుక చెపుతున్నాను. మీరు ఇంకా ఎన్నో విషయాలు తెలుసుకోవలసిన అవసరం, నేర్చుకోవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం సక్రమంగా నడుస్తుందనే నమ్మకంతో మేము చెపుతున్నాము. ఇప్పుడైనా మీరు నేర్చుకునే ప్రయత్నం చేయండి. తప్పుడు విధానం ఎందుకు చేస్తారు ? ఇకముందు చేయమంటే బాగుంటుంది కదా ? ఏదో నెట్టివేస్తామంటే ఎలా ? హుందాతనం ఇకముందు జరగదంటే ఉంటుంది. అయినా మేము చెప్పక తప్పదు. ప్రజల కోర్కెలు, అవసరాలు ప్రభుత్వానికి చెప్పవలసిన అవసరం మాకు ఉంది కాబట్టి తప్పకుండా చెప్పవలసింది కాబట్టి చెపుతాను.

ఈ డిమాండ్సు చూస్తే అందించిన అంకెలు చూస్తే వాస్తవంగా ఈ ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, ఆ ప్రాంతాలలో ఉండే ప్రజానీకానికి సహాయం చేయాలనే ఉద్దేశం ఉందా లేదా అని అనుమానం కలుగుతున్నది. ఈ రెండూ ఎల్లా చేయాలనే విధానం ప్రభుత్వానికి తెలియనిదేమో అనే అనుమానం కలుగుతున్నది వీరు అందించిన అంకెలు చూస్తే - శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయం చూస్తే - ఇది చాలా పెద్ద ప్రాజెక్టు - ఇది ప్రారంభించి దశాబ్దాలు అయిపోతున్నాయి - ఇంతవరకు పూర్తి చేయలేదు. ఇది పూర్తి చేస్తే సుమారు ఆరు, ఏడు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది ఆర్థికంగా చాలా వెనుకబడిన ప్రాంతం. అయితే దీనికి డబ్బు కేటాయించడంలో ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారు చూస్తే - ఈ ప్రాజెక్టుకు మొత్తం 870 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అన్నారుగానీ ఈ రోజు వరకు ఖర్చుపెట్టింది 252 కోట్ల రూపాయలు మాత్రమే. అంటే దాదాపు వన్ థర్డ్ మాత్రమే ఖర్చుపెట్టారు. ఈ సంవత్సరం కేటాయించింది ఎంతంటే కేవలం 45 కోట్ల రూపాయలు మాత్రమే. ఎప్పటికి ఈ ప్రాజెక్టు పూర్తి అవ్వాలి, ఎప్పుడు ఆ ప్రాంత ప్రజలకు నీరు అందించాలి? ఎప్పుడు వారి ఆర్థిక పరిస్థితి బాగుపడాలి? ఆలోచించారా? మీకు తెలియకపోతే మమ్మల్ని పిలిచి, మాతో ఆలోచించండి - ఒక మీటింగు పెట్టి తెలుసుకోండి - మేము చెపుతాము - ఏ విధంగా కేటాయింపులు చేయాలి, ఏ విధంగా పథకాలు అమలు చేయాలి, ఏ విధంగా చేస్తే ప్రజలకు మేలు జరుగుతుంది, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది మేము చెపుతాం.

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. మహబూబ్ నగర్ జిల్లా ఎప్పుడూ కరువుకు గురిఅయ్యే జిల్లా - హార్డ్‌కోర్ ఏరియాగా సెంట్రల్ గవర్నమెంట్ గుర్తించిన ఏరియా - వర్షపాతం చాలా తక్కువగా ఉండే ఈ ప్రాంతాన్ని - దినదినానికి రాజస్థాన్‌గా, డిజర్ట్‌గా మారిపోతున్నదని రిపోర్ట్సు వస్తున్న ఆ ప్రాంతాన్ని బాగుపరచే బాధ్యత గానీ ఉద్దేశం గానీ మీకు ఉందా అని అడుగుతున్నాను. ఈ అంకెలు చూస్తే అది కూడా కనిపించడం లేదు. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం 204.75 కోట్ల రూపాయలు ఉంటే దానికి ఇప్పటివరకు ఖర్చుపెట్టింది కేవలం 48 కోట్ల రూపాయలు మాత్రమే ఆరు ఏడు సంవత్సరాలలో - అంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంన్నమాట. 1990లో నీరు అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. కానీ ఇది ఇంకా చాలా మొదట్లోనే ఉంది - ఇంకో పది సంవత్సరాలకు కూడా నీరు అందించే పరిస్థితి లేదని అనుమానంగా ఉంది. మాటలు చెబితే చాలదు - దానికి అనుకూలమైన ప్రయత్నం చేస్తేనే అది సాధ్యమవుతుంది లేకపోతే కాదు. ఈ సంవత్సరం ఈ ప్రాజెక్టుకు కేవలం 13 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టారు. కేటాయించింది 25 కోట్ల రూపాయలైతే కేవలం 13 కోట్ల రూపాయలు మాత్రమే ఎందుకు ఖర్చుపెట్టారు, మిగతాది ఎందుకు ఖర్చుపెట్టలేదు, ఈ ప్రభుత్వం చెపుతుందా అని

మహబూబ్‌నగర్ జిల్లా వాడిగా అడుగుతున్నాను. నత్త నడకన ఈ ప్రాజెక్టును ఎందుకు నడుపుతున్నారు, ఎందుకు ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టుగా దీనిని గుర్తించడం లేదని అడుగుతున్నాను. ఈ విధంగా చేస్తే మీరు ప్రజల విశ్వాసం కోల్పోరా? బాగుపడిన ప్రాంతాలనే - ఏ ప్రాంతాల నుంచి మీరు వస్తున్నారో ఆ ప్రాంతాలనే బాగుచేస్తున్నారు అని ప్రజలు అనుకునే అవకాశం లేదా?

చాలా వెనుకబడిన ప్రాంతం, బాధలు పడుతున్న ప్రాంతంలో భీమా ప్రాజెక్టు ఉంది - నిజాం కాలంలో ప్లాన్స్ తయారు చేసి దానిని నిర్మించాలని నిజాం తలపెట్టాడు. ఆ నిజాం ప్లాన్స్ ప్రకారం ఆ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఏడు లక్షల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంది నల్లగొండ జిల్లాలో. ఎన్నిసార్లు అడిగినా - ముఖ్యమంత్రి ఈ సభలో వాగ్దానం చేసినా - ఈ ప్రాజెక్టును ఒక్క రూపాయికూడా కేటాయించలేదు. పునాది రాయి వేయడం కూడా జరగడం లేదు. ఇదే ధోరణిలో మీరు వ్యవహరించినట్లయితే ప్రజలు సహించరు.

అప్పర్ కృష్ణా ప్రాజెక్టులో, కర్ణాటకలో నిర్మాణాలు జరిగాయి-నానియోజక వర్గం బోర్డరు వరకు వచ్చి ఆగిపోయాయి. ఆంధ్రప్రదేశ్ కాకుండా ఉంటే - హైదరాబాదు రాష్ట్రమే ఉండి ఉంటే - ఆ నీరు రాష్ట్రంలో ప్రవహించేదికదా, మాకు కూడా ఆ నీరు వచ్చేదికదా అని అక్కడి ప్రజలు అనుకొంటున్నారు. ఈ ప్రభుత్వ ధోరణిని చూసి - ఎందుకు ఆంధ్రప్రదేశ్‌లో చేరామా, కర్ణాటకలో ఉంటే ఈ రోజు మా పరిస్థితి బాగుండేదికదా అని అనుకొంటున్నారు. ఈ రోజు ఉద్యమం ప్రారంభిద్దాం, మహబూబ్‌నగర్ జిల్లా ఆంధ్రప్రదేశ్‌లో వద్దు, కర్ణాటకలో చేరిపోతామని ప్రజలు అనుకొంటున్న విషయాలు కూడా నా దృష్టికి వచ్చాయి - మీరు అర్థం చేసుకోవడం లేదు - ప్రజల ఇబ్బందులు ఇక్కట్లు అర్థం చేసుకోండి - పెడచెవిన పెడుతున్నారంటే సహించరాని విషయం.

నిజాంసాగర్ ప్రాజెక్టుకు 30 కోట్ల రూపాయలు అవసరమని చెప్పి డిమాండ్స్‌లో 50 వేల రూపాయలు మాత్రమే కేటాయించారు - ఇది ఏమి న్యాయం? - ఏమైనా పొంతన ఉందా? - అర్థం ఉందా? - ఇది నిర్లక్ష్యములో కూడా అతినిర్లక్ష్యము కాదా? సుంకేశుల బారేజికి 16 కోట్ల రూపాయలు అవసరం ఉంటే ఐదు కోట్ల రూపాయలు కేటాయించారు. 16 కోట్ల రూపాయలు అవసరం ఉన్నచోట అయిదు కోట్ల రూపాయలు కేటాయించారే - 30 కోట్ల రూపాయలు అవసరమున్నచోట 50 వేలు కేటాయించడం - ఎక్కడి న్యాయం? ఇదేనా మీ పరిపాలన? ఇదేనా మీరు ప్రజలను గుర్తించే పద్ధతి? ఈ విధమైన ధోరణులు ఉంటే మేము సహిస్తా మేమోగానీ మిత్రపక్షాలం కాబట్టి - ప్రజలు మాత్రం సహించరు. ప్రజలు ఎవరు వారి సమస్యలు పరిష్కరిస్తారో వారినే మిత్రులుగా భావిస్తారని తెలుసు కోవాలని హెచ్చరిస్తున్నాను.

మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్. డి. ఎస్. కాల్వ 20 సంవత్సరాల ముందు నీటిపారుదలకు అవకాశం కల్పిస్తూ నిర్మాణం జరిగింది. దాని క్రింద 85 వేల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పడం జరిగింది. కానీ 20 సంవత్సరాల నుంచి 50వేల ఎకరాల కంటే ఎక్కువ నీరు అందించే ప్రయత్నం చేయలేదు. ఎన్నిసార్లు సభలో చెప్పినా, ఏమి చేసినా ఎలాంటి ప్రయత్నం జరగడం గానీ దానికి ఒక్కపైసా అయినా కేటాయించినట్లు గానీ కనిపించడం లేదు. ఏమిటి ఈ దురదృష్టం - ఎంతకాలం సహించవలసిన అవసరం ఉంది ? మేము ఇక్కడ ఉండి ఏమీ చేయలేకపోతే ఇక్కడ ఉండడం అనవసరం అని కూడా అనిపిస్తున్నది. ప్రజల సమస్యలు గుర్తించి, అర్థం చేసుకొని, వాటి
మ, 12-50 పరిష్కారానికి పూనుకోవాలని ఈ ప్రభుత్వ మిత్రుణ్ణి కాబట్టి కోరుతున్నాను. రాష్ట్రములో కావలసినటువంటి పవరు అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఎలక్ట్రిసిటీ బోర్డుగాని, ప్రభుత్వము గాని, ప్రయత్నం చేస్తున్నారా అంటే మంత్రి పదవి నా పదవి పదిలంగా ఉందిలే అని మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు తన పదవి తనకు పదిలంగా ఉందనే ధోరణిలో ఉండి అదే రాజ్యము నడుస్తోంది. అదే నడచిపోతున్నదనే ధోరణిలో ఉండి ఈ విషయాన్ని పట్టించుకున్నట్లుగా కనబడడం లేదు అనే అనుమానం కలుగుతున్నది. ఆ ధోరణిలోనే ఉంటే రోజులు అన్నీ ఈ విధంగానే గడుస్తాయి. ఈ శాసనసభ ఉన్నంతకాలం మన పదవులు హాయిగా ఇట్లాగే ఉంటాయి అనే ధోరణిలో ఉంటే మాత్రము అది ప్రమాదకరం అని గ్రహించాలి అని యీ సందర్భంగా వారిని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి గురించి రాష్ట్రములో యింతకు ముందు గౌరవ సభ్యులు శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావుగారు చెప్పినట్లు జల విద్యుత్ శక్తి వుంటే థర్మల్ విద్యుత్ శక్తి ఉంది. మన రాష్ట్రములో. సాధారణంగా రాష్ట్రము అభివృద్ధి చెందాలంటే ప్రజలు బాగుపడాలి అంటే ఇరిగేషను అండ్ పవరు అందరికి అందుబాటులో ఉండి, కావలసినటువంటి అవసరాలను తీర్చే విధంగా ఉంటే అప్పుడు రాష్ట్రము అభివృద్ధి చెందుతుంది లేకపోతే డెవలప్‌మెంటు కాదని, ఉత్పత్తి పెరిగితేగాని డెవలప్ అయ్యే సమస్యే లేదు అని మనవి చేస్తున్నాను. ఉత్పత్తి పెరగాలంటే దీనికి వెనుక ఉన్న కారణాలు మనం చూసినట్లయితే జల విద్యుత్ తీసుకున్నప్పుడు రాష్ట్రములో వర్షాలు బాగా పడితే అప్పుడు రిజర్వాయర్సు బాగా నిండితే దానివలన జనరేషను పెరుగుతుంది. ఒక్కొక్కసారి ఈ నీళ్ళు అన్నీ కూడా సముద్రము లోనికి పోతూ ఉంటాయి. అటువంటప్పుడు ఉత్పత్తి ఆగిపోతుంది. రిజర్వాయర్సు బాగా నిండడము వలన మహావుంటే ఆరు నెలలు ఉత్పత్తి చేయగలుగుతాము. అప్పుడు మన రాష్ట్రములో విద్యుత్ కొరత లేదని ముఖ్యమంత్రిగారు అధికారులు చెప్పిన మాటల మీద ఒక స్టేటుమెంటు యిస్తారు. అధికారులు చెప్పిన మాటలతో వారు స్టేటుమెంట్సు యివ్వడం మంచిది కాదు. శాతారావుగారు అయిదు సంవత్సరాలు రామారావుగారి హయాములో ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మనుగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారు గాని, మంత్రిగారు గాని ఈ సమస్యకు పరిష్కారము ఏమిటని అడగలేదా ? అడిగితే వారు

పరిష్కారానికి మార్గము ఏమిటో చెప్పలేదా? నాగార్జున సాగర్లో రివర్సు టర్బైన్సు పెట్టారు. శ్రీశైలం ప్రాజెక్టులో కూడా పెట్టారు. వీటి వలన వరుసగా 700, 800 మెగావాట్స్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. యివి కేవలం రిజర్వాయర్సులో నీళ్ళు ఉన్నప్పుడే పని చేయడానికి వీలు ఉంటుంది. లేనప్పుడు అది పని చేయడానికి వీలు లేదు. జనరేషను వీటి వలన జరుగుతుందంటే రిజర్వాయర్సు ఉన్న నీరును వేరే రిజర్వాయర్సులోకి తోడుతాయి. తిరిగి రాత్రికి ఆ రిజర్వాయరు నుంచి తిరిగి ఈ రిజర్వాయరు నీరు తిరిగి తోడించాలి. ఇవి రెండు ప్రాజెక్టులకు ఏర్పాటు చేశారు. కాని ఇవి ఇప్పటికీ పని ప్రారంభించలేదు. పని ప్రారంభించడానికి ఆ అవకాశం కూడా లేదు. ముఖ్యంగా ఈ ప్రభుత్వ దృష్టిలో వాటిని నడిపించాలనే దృష్టి కాని ఆలోచన కాని ఈ ప్రభుత్వానికి వున్నట్లుగా కనపడడం లేదు. అవి పని చేయాలంటె ఆ రెండు ప్రాజెక్టుల దగ్గర రెండు మినీ రిజర్వాయర్సు కట్ట వలసిన అవసరం వుంది. కాని అవి కట్టించలేదు. రిజర్వాయరులో వున్న నీరు ఆ టర్బైన్స్ వేరే మిని రిజర్వాయరులోకి నీరు పంపు చేస్తాయి. తిరిగి ఆ నీరును రాత్రి పూట పెద్ద రిజర్వాయరుల్లోకి పంపుతూ వుంటారు. కాబట్టి ప్రాజెక్టులలో నీరు వుండే జల విద్యుత్ వలన జనరేషను పెరిగి మనకు పవరు కొరత తీరే అవకాశం వుంది. ఈ అవకాశాన్ని వుపయోగించుకోడానికి ప్రభుత్వము పూనుకొంటుందా? డిమాండ్సులో దీని గురించి ఒక్క మాట కూడా చెప్పరేమిటి? ఎందుకు చెప్పరు? మీకు ఈ విషయం జ్ఞప్తికి తీసుకుని వస్తున్నాను. ఇప్పుడైనా చెప్పండి. దీని గురించి మీరు ఏమి చర్యలు తీసు కుంటున్నారో చెప్పండి. దీని మీద ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా లేదా అని నేను ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాను. గడచిన నాలుగైదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రములో మనకు కావలసినంత పవరు వుందని స్టేట్‌మెంట్సు ఇస్తూ వచ్చారు. వారు చెప్పడం లేదు. అధికారులు చెప్పమంటే చెబుతున్నారు. కాని ఎప్పుడైనా ఎంత ఉత్పత్తి అవుతున్నదీ, ఏమిటీ అనే వివరాలు తెలుసుకున్నారా? వారు చెప్పమంటే వీరు చెబుతున్నారు. ఏదో వారు చెప్పమంటున్నారు, వీరు చెబుతున్నారు. ఈ విధంగా ముఖ్యమంత్రిగారు ప్రకటనలు చేస్తూ వుంటే ప్రభుత్వము ప్రజలు దృష్టిలో ముఖ్యమంత్రిగారు ఇంత దిగజారిపోయే ప్రకటనలు చేస్తున్నారేమిటి అనే భావము కలుగుతుంది. ఎన్. టి. పి. సి. రామగుండం లోనే థర్మల్ స్టేషనులో పవరు ఉత్పత్తి ప్రారంభమైనది. దీని నుంచి సరియైన లైన్సు వేరే రాష్ట్రాలకు లేకపోవడం వలన మొత్తం ఉత్పత్తి అంతా మన రాష్ట్రానికే గత నాలుగు సంవత్సరాలుగా యిస్తున్నట్లు తెలిసినది. అట్లాగు యిచ్చినప్పుడే మన రాష్ట్రములో పవరు సమస్య తీరక డిమాండు మీట్ కాలేక సతమతమవుతున్నాము. ఇక వేరే రాష్ట్రాలకు లైను వచ్చి ఇతర రాష్ట్రాలకు పోయినపుడు యింకా ఈ సమస్యను మనం అధికంగా ఎదు ర్కోవలసి వస్తుందని మనవి చేస్తున్నాను. డిమాండు పెరిగిపోతున్నది. కాని ఈ డిమాండుకు తగ్గట్లుగా ఉత్పత్తి పెంచడంలేదు. ఆ విధంగా ప్లాను

చేయుడంలేదు. ఒకవేళ ప్లాను చేసినా డబ్బు కేటాయించడం లేదు. కేటాయించాలని ప్రభుత్వము అనుకున్నా కేటాయించే పరిస్థితి ప్రభుత్వమునకు ఉందో లేదో తెలియదు. ప్రభుత్వము ఈ విషయాలన్నీ అర్థము చేసుకుని ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. గ్రామాలలో వ్యవసాయం చేసుకునేందుకు ఆరు లక్షల పంపు సెట్లు వాడుతున్నారు. వాటికి ఎలక్ట్రిసిటీ సప్లయి చేస్తారు. ముఖ్యంగా తెలంగాణా జిల్లాలో 100 కి 80 పంపు సెట్స్ వరకు కాలిపోతున్నవి. ఇట్లాగు కాలిపోవడానికి కారణం ఏమిటని ఆలోచించితే లోవోల్టేజి అని తేలింది. పవరు సప్లయి ఏ టైములో ఎన్ని గంటలకు ఉంటుందో సరిగా తెలియని పరిస్థితులలో ఆ పవరు వచ్చినప్పుడైనా లోవోల్టేజి వలన వారు జబర్దస్తీగా చేతులతో నొక్కడము వలన ఈ మొటార్లు కాలిపోతున్నవి. ఆ కాలిపోయిన మోటార్లు రైతుల ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోయిన కారణంగా వారు బాగు చేసుకోలేక పోతున్నారు. రైతాంగం ఆర్థిక పరిస్థితుల వలన ఈ సమస్యను తీర్చుకోలేక పోతున్నారు. ప్రభుత్వము దీనిని గమనించాలి. సిటీలలో ఉండే పరిశ్రమలకు కొంతకాలము ఎలక్ట్రిసిటీ సప్లయి కొంతకాలము ఆపు చేసి వ్యవసాయానికి సప్లయిచేసి నష్టము కలుగకుండా లోవోల్టేజి లేకుండా ఆ మోటార్లు కాలిపోకుండా చూడవలసిన బాధ్యత వారి మోటర్లు సక్రమంగా పని చేసేటట్లు చూడవలసిన అవసరం ప్రభుత్వానికి ఉందని ఈ విషయాన్ని ప్రభుత్వము గమనించాలని కోరుతున్నాను. కాలిపోయిన మోటార్లు బాగుచేసుకోవడానికి కొద్దో గొప్పో ఆర్థికంగా ప్రభుత్వం సహాయం చేసినట్లయితే వారి పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. కాబట్టి వారికి ఆర్థిక సహాయం చెసి వారిని దైన్య స్థితినుంచి తప్పించి కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం స్వీకరించవలసి ఉంటుందని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. యింకొక ముఖ్యమయిన విషయం ఎలక్ట్రిసిటీ బోర్డులో కోట్ల రూపాయలు మిస్సప్రోప్రియేషను జరిగినట్లు తెలిసినది. రంగాచారి ఎంక్వయిరీ రిపోర్టు ఉంది. ఈ రోజు వరకు దానిని అందించలేకపోయినారు. అందులో రకరకాల విషయాలున్నాయి. చాలా డబ్బును దుర్వినియోగం చేశారని చెప్పారు. సీలేరు నుంచి రాజమండ్రి వరకు హెచ్. టి. లైను తీసుకుని వచ్చినపుడు ఒక టవరు నిర్మాణానికి 80 లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టినట్లు తెలిసినది. చాలా డబ్బు దుర్వినియోగం జరిగినట్లు తెలిసినది. దీని గురించి ఎంక్వైరీ చేసి ఎంత డబ్బు దుర్వినియోగం జరిగిందనే విషయాలు ప్రత్యేకంగా మాకు చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలర్పిస్తూ — ఆఖరిలో ఒక మాట చెప్పక తప్పదు — నేను ఎన్నో సార్లు మందలించాను, హెచ్చరించాను. వారి బాధ్యతలను గుర్తించడానికి సిద్ధంగాలేరు. ఈ మధ్య కాలంలో కొన్ని సమస్యలు ఉత్పన్నమైనాయి. మాజీమంత్రులు — వారు బాధపడుతూ ఉంటే — మాకు బాగానే ఉందని కొత్త మంత్రులు చెబుతూ ఉంటే — మాకు పదవులు రాలేదని కొంతమంది బాధపడుతున్నారు ........ ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు, పాత మంత్రులను వారిని సమాధాన పరచడంవల్లను, కొత్త వాళ్లను ఆదుకోవడంలో

వాళ్లకు పదవులు లేసని మందలించడంవల్లను లేదా బుజ్జగించడంవల్లనూ, వారు ఆ ప్రయత్నాలలో వుండడంవల్ల ఈ సభా కార్యక్రమాలలో సక్రమంగా పాల్గొనక, మమ్ములను కించపరుస్తున్నారని బాధతో వ్యక్తముచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఇవి చాలా కీలకమైన పద్దులు. ఈ కీలకమైనవి ఎలాంటివి అంటే వాస్తవంగా మన రాష్ట్రాన్ని శాశ్వతంగా కరువు కాటకాల నుండి గాని, వరద ప్రమాదాల నుండి గాని రక్షించే ప్రధాన మయిన స్కీములు. అట్లాగే, ప్రాంతీయ అసమానతలను తొలగించి, ఎంతో ప్రముఖపాత్ర వహించేవి. నీటిపనరులు, విద్యుచ్ఛక్తికి సంబంధించిన బడ్జెటు చూస్తే, ఇది కరువు కాటకాల నుండి విముక్తి చేసేదిగా లేదు. వరదల నుండి నివారించలేదు. ప్రాంతీయ అసమానతలను తొలగించలేదు. ఒక విధంగా చూస్తే, దుర్గుణాలు, దుష్ట లక్షణాలు పెరిగేటట్లుగా ఉంది. కారణం ఒకటే. మనమేదయినా ఒక పథకాన్ని చేపట్టేటప్పుడు, దానికి ఒక సమగ్ర మయిన ఆలోచన పుండాలి. మొత్తంగా చూచినప్పుడు, నిజం చెప్పాలంటే శాఖలలో వున్న ఉద్యోగుల జీతాలు ఇవ్వడం కోసమే ఈ బడ్జెటును ఆమోదించడంతప్ప, మరొకటి ఇందులో కనిపించడంలేదు. అభివృద్ధి సాధించేది ఏమయినా వుందా అంటే అదేమీ లేదని చెప్పవలసి వస్తుంది. అటువంటి నిరుపయోగమైన పద్దు ఎందుకు వచ్చిందంటే ప్రభుత్వము దగ్గర డబ్బు లేదు. ఆర్థిక వనరులు లేకుండా, ఈ రకమైన స్కీములను ఆమోదించాలంటే, వాటిని ఇక్కడ ఆమోదించవలసిన అవసరం ఏముంది? మీరే డబ్బులను జీతాలుగానే తీసుకుంటే సరిపోతుంది. దీనికొక పెద్ద తతంగం, పెద్ద బడ్జెటు, పెద్దగా అచ్చు వేయడం వాటిమీద ఇక్కడ ఒక ఉపన్యాసం, ఇవన్నీ అనవసరం. ఇప్పటికే చెబుతున్నాను. పదే పదే చెబుతున్నాను. మీకొక సమగ్రమైన అవగాహన వుండాలి. నీటి వనరులు గాని, విద్యుత్‌శక్తి గాని, థర్మల్ విద్యుత్ గాని, గ్యాస్ బేస్డ్ విద్యుత్ గాని, అణు విద్యుత్ గాని, వీటన్నింటిని గురించి సమగ్రమైన ఆలోచన వుండేదానికి ఎంత ఖర్చు అవుతుందో కూడా అంచనా వేసుకోండి. 20 వేల కోట్ల రూపాయలు అవసరమవుతుందని చెబుతున్నాను. ఈ 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి వచ్చిన, ఎన్ని సంవత్సరాలలో దీన్ని రాబట్టాలి. ఎన్ని సంవత్సరాలలో ఖర్చు చేస్తామనేది ప్రభుత్వము దగ్గర ఒక అంచనా వుండాలి. 15 సంవత్సరములు వ్యవధి కావాలా, లేక 20 సంవత్సరములు వ్యవధి తీసుకుంటారా అని అడుగుతూ వచ్చాము. దానిని గురించి వారికి ఆలోచనే లేదు. అట్లాగే డబ్బు కేంద్రాన్ని గాని, ప్రపంచ బ్యాంకును గాని అడుగుతాము. అంటే మీరు అడగండి, వచ్చిన కాడికి తీసుకొని రండి, వద్దని అనడం లేదు. ఇతర దేశాల నుండి కేంద్రము నుండి వచ్చే డబ్బుతో మన ప్రణాళికలను పూర్తి చేయలేము. అది సరిపోదు. అంతర్గతంగా వనరులను సమీకరించుకోండని చెబుతున్నాను. అందుకు మార్గాలు చెబుతున్నాను. (1) రూ. 5 లక్షలు

అంతకన్నా ఎక్కువ ఆస్థి వున్నచో, ప్రకృతి విపత్తు పన్ను రూపంలో వెయ్యి కోట్లు సంవత్సరానికి వచ్చేటట్లు ప్లాన్ వేసుకొంటే, 10-15 సంవత్సరాలలో 10-20 కోట్లు వస్తుంది. (2) ప్రజలు ఇపుడు ఇండ్ల స్థలాలను, వ్యవసాయ భూములను గాని అమ్ముతున్నారు, కొంటున్నారు. ధరలు బాగా పెరుగుతున్నాయి. రిజిష్టరు చేసుకొంటున్నారు. అట్లా కాకుండా, అమ్మకాల మీద 10 శాతం లేదా 5 శాతం అయినా పన్ను వేయండి. సంవత్సరానికి వెయ్యి కోట్లు ఆదాయం వస్తుంది. ఆ డబ్బును తీసుకొని వచ్చి, ప్రాజెక్టులమీద, విద్యుచ్ఛక్తి మీద పెట్టండి. గౌరవనీయ ముఖ్యమంత్రి గారు అమ్మకం పన్ను ఎగవేతను అరికట్టడానికి ఒక కమిటీని వేస్తామని అన్నారు. వేయండి. దాని ద్వారా కూడా రూ. 2,400 కోట్లు ప్రతి సంవత్సరం వస్తుంది. లేదా రూ. 1,012 కోట్లు అయినా వస్తుంది.

కాబట్టి ఇటువంటి దీర్ఘకాలిక ఆలోచనలతో స్వంత వనరులను సమీకరించుకోడానికి ఆలోచించకుండా చేస్తే, బడ్జెటు నిరర్థకమని మరొకసారి మనవి చేస్తున్నాను. పట్టణ ఆస్థుల మీద గరిష్ట పరిమితి విధించడం అది తరువాత విషయం. ప్రధానంగా నీటి వనరులు, విద్యుచ్ఛక్తి ఈ కార్యక్రమం తీసుకోవలసి వుంటుంది. వాటి అభివృద్ధి కోసము ఈ కార్యక్రమం తీసుకోవలెను. అప్పటిదాకా వున్నటువంటి డబ్బులతో, పులిచింతల ప్రాజెక్టును లాస్ట్ ప్రయారిటీగా తీసుకోండి. అన్ని ప్రాజెక్టులు పూర్తి అయిన తరువాత, గోదావరి నీరు కృష్ణాలోకి మలపగలిగిన స్కీములన్నీ పూర్తి అయిన తరువాత, పులిచింతల ప్రాజెక్టును చేపట్టండి. అంతవరకు పులిచింతల ప్రాజెక్టును ఆలోచించవద్దు. దానిపై ఒక పైసా కూడా ఖర్చు పెట్టవద్దు. ఈ బడ్జెటులో చేసిన దాన్ని ఉపసంహరించుకోండి. మిగతా ప్రాజెక్టులమీద, అక్కడ కోటి, అక్కడ రు. 5 లక్షలు, అక్కడ రూ. 10 కోట్లు,అక్కడ రు. 20 కోట్లు ఆ విధంగా ఖర్చు పెట్టినట్లయితే ఏ ప్రాజెక్టు కూడా పూర్తికాదు. 2-3 సంవత్సరాలలో పూర్తి అయి, అత్యధిక ప్రాధాన్యతగల, వెంటనేఫలితాలు వచ్చేవి, వాటిని తీసుకోండి. ఉదాహరణకు శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు డ్యాము కట్టవలసిన పని లేదు. కాలువలు త్రవ్వితే సరిపోతుంది. అక్కడ తక్షణమే ఫలితాలు వచ్చే అవకాశముంది. దానిలో డబ్బును ఖర్చు చేయండి. మిగతావి ఆలస్యంగా చేయడానికి పూనుకోండి. దీనికి రాజకీయమైన విల్ కావలసి వుంటుంది. ఆ దీక్ష గనుక లేకపోతే, ఇపుడున్న పద్ధతి ప్రకారం పోతే ఏ పనీ పూర్తి కాదు. ప్రభుత్వ ఖజానా ఖాళీ అవుతుంది. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు విషయంలో రెండవ దశకు ఈ సంవత్సరం బడ్జెటు కేటాయింపు రూ. 2 కోట్లు. ఈ రెండు కోట్లతో ఏమి చేస్తారు ? దేనికండి అది ? ఇంతకన్నా నవ్వుల బడ్జెటు ఏమీ వుండదు ? శ్రీరాం సాగర్ ప్రాజెక్టు పూడి పోతున్నది. దాన్ని ఇంజనీర్లు చేపట్టాలని అనేకసార్లు సూచించడం జరిగింది. కె. ఇ. కృష్ణమూర్తి గారు ఇరిగేషన్ మంత్రిగా వున్నప్పుడు పొలిటికల్ పార్టీ నాయకులతో మీటింగు పెట్టినప్పుడు సంతానం

గారు ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీగా, రాజకుమార్‌గారు ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ మీటింగులో వున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోతే మన ప్లాన్ అంతా చెడిపోతుందని అనడం జరిగింది. అప్పుడు వారు నోట్ కూడా చేసుకొన్నారు. అది మీ దృష్టిలో వుందా ? మంత్రిగారి ఆలోచనలో వుందా ? ఆ మీటింగునకు హాజరయిన చీఫ్ ఇంజినీర్స్, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ రిటైర్ అవుతున్నారు. కొందరు రిటైర్ అయ్యారు కూడా. ఈ రకంగా ఎక్కడో ఒకచోట పోవడమే తప్ప, మిగిలేది లేదు. గోదావరి నది మీద ఇచ్ఛంపల్లి ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టును అట్లాగే వుంచండి. ఎగువ మానేరు నుండి ఎత్తిపోతల పథకాన్ని పెట్టి లేకపోతే మరొక చోట నుండి దిగువ మానేరు, ఎగువ మానేరు మధ్య నుండి ఎత్తిపోతల పథకం ద్వారా సిద్ధిపేట, జనగాం, ఘనాపురం, ఆలేరు; భువనగిరి ప్రాంతాలకు సరిపోయే నీరు అందించే పథకం వుంది. ఆ పథకాన్ని గురించి చేపట్టాలని ఆ రోజు మ।। 1-10
చెబితే, సర్వే చేయిస్తామని అన్నారు. అసలు ఆ సర్వే ఏమైనా మొదలు పెట్టారా ? మీ యొక్క మొత్తం రిపోర్టులో దానిని గురించిన ప్రస్తావనే లేదే. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఏ విధంగా మన అభివృద్ధి అవుతుందో కాస్త ఆలోచించమని నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. పోతే మీరు చేస్తే చేశారు. డబ్బు సంగతి తరువాత చూద్దాము. నిర్మాణము ఎప్పుడు మొదలు పెడతారో తరువాత చూద్దాము. కనీసం ఎస్టిమేట్సు ఎందుకు తయారుచేయరు. ఇప్పటికైనా నేను మిమ్ములను కోరుతున్నాను. సిద్ధిపేట, జనగాం, వరంగల్లు సమీపంలో ఘనాపురం, అట్లాగే ఆలేరు, ఈ పాత తాలూకాల అన్నిటికి నీటిని అందించ గలిగినటువంటి చివరకు భువనగిరి ద్వారా హైదరాబాదుకి మంచినీరు రాగలిగినటువంటి బృహత్తర పథకం ఒకటి ఉన్నది. ఆ పథకం గురించి మీరు వెంటనే సర్వే చేయించాలని మనవి చేస్తున్నాను. ఈ శ్రీరామసాగరు ప్రాజెక్టుకి సంబంధించిన దాంట్లో 38 డి. బి. ఎం. క్రింద అక్కడ నుంచి మా పాకాల ఆయకట్టు నీరు అనేటటువంటిది మొదలు పెట్టారు. నేను మొదటినుంచి మొత్తుకుంటున్నాను. రెండువేల ఎకరాల ఐ. డి. కాల్వకు ఇంత పెద్దదా. ఇది ఎట్లా ఉంది అంటే సవాశేరు కోడిపిల్లకు అర్ధశేరు గరం మసాళా అన్నట్టుగా చేశారు. ఇంత పెద్ద కాలువ తీసుకున్నప్పుడు, అయ్యా, మీరు రెండువేల ఎకరాల కోసం కాదు. 30 వేల ఎకరాలకు వర్షాకాలములో నీరు అందించడానికి వీలైనంతగా తూములు అన్ని కూడ ఏర్పాటు చేసి దానికి ఆ కెపాసిటీతో కాలువలు పునర్నిర్మాణం చేసే విధంగా మీరు ఎస్టిమేటు తయారు చేయండి. కాలువ పని పూర్తి కాకముందే చేయమని అంటున్నాము. ఇది నేను 11, 12 ఏళ్ళనుంచి మొత్తుకుంటున్నా మొన్నటి మీటింగులో కూడ కె.ఇ. కృష్ణమూర్తి ఇరిగేషన్ మినిష్టరుగా ఉన్నప్పుడు కూడ మొత్తుకున్నాము. వారు నోటు చేయించారు. కాని దురదృష్టము ఏమిటంటే అది ఈరోజు వరకు ఎవరి దృష్టిలోను లేకుండా ఉంది. అంతేకాదు, ఈ [illegible]

సరస్వతీ కెనాల్ గాని ఏ కెనాల్ అయినా మనం కెనాల్ తీసుకుపోతున్నప్పుడు దాని పరిధిలో ఉన్నటువంటి పాత చెరువులు, గుంటలు అన్నీ ఉన్నాయి. వర్షాకాలము అవి అన్నీ నిండితే మీ నీరు అవసరం లేదు. కాని వర్షాకాలములో మన గోదావరి నదిమీద పుష్కలంగా నీరు ఉంటున్నది. ఇంకెప్పుడైనా వర్షాకాలంలో ఆ చెరువులోనికి నీరు రానటువంటి ఎద్దడి కాలంలో అవసరం వచ్చినప్పుడు ఆ చెరువులు నింపడానికి మీరు తూములు ఎక్కడికక్కడ నిర్మించండి అని చెప్పాము. ఆ నిర్మాణము ఇప్పుడు మీరు చేసుకుంటే రేపు జరగబోయేది ఒకటి. ఆ పెద్ద కాలువలకు గండ్లు పెట్టుకుంటారు రైతులు. నీరు తీసుకుపోతారు. కాలువ మొత్తం తలక్రిందులు అవుతుంది. మీ ప్రణాళిక అంతా వ్యర్థం అయిపోతుంది. ఈ పద్ధతి మీరు చేయండి అని చెప్తున్నాము. అట్లాగే బ్రిడ్జిలు కట్టేకాడికి వస్తే సుమారు కిలోమీటర్ల లోపు మేము కట్టేది లేదు అని అనడం అది ఎంత మూర్ఖత్వంతో కూడుకున్న ఆలోచన అంటే నేను చెప్పడానికి వీలులేదు కూడా. అవసరం ఉన్న దగ్గర బండిపోయే లాగనో, లారీలు పోయే దానిని లేకపోతే రెండు ఎద్దులు పోయే దానినో, కాడి మెడమీద పెట్టుకుని మనిషిపోయే లాగునో ఉండి రైతులకు సదుపాయం కలిగేవిధంగా ఉంటుంది అంటే మేము అవి అన్నీ ఆలోచిస్తాము మొత్తం ప్రణాళిక అంతా కూడ ఈ స్కీము అంతా కూడ మళ్ళీ సర్వే చేయిస్తాము అని మాకు వాగ్దానం చేశారు. ఇంతవరకు దీనిమీద చర్యలు లేకుండా ఉన్నది. గోదావరి బ్యారేజి విషయంలో నిన్న మొన్న పత్రికలలో దారుణమైన వార్తలు వచ్చినాయి. ధవళేశ్వరం దగ్గర ఇప్పుడు ఉన్నటువంటి డిఫెన్సు నిర్మాణము ఏదో చేస్తూ ఉన్నారు. దాంట్లో చాల డిఫెక్టివ్ నిర్మాణం జరుగుతున్నది. సరి అయిన లోతు త్రవ్వలేదు. నీళ్ళు అన్నీ పోయిన తరువాత కంకర సిమెంటు వేసి గట్టి పడకుండా నీళ్ళు వుండగానే సిమెంటు వేయడం వల్ల సిమెంటు అంతా కొట్టుకుపోతున్నది. కంకర మాత్రము మిగులుతున్నది. జడ్ ఆకారములో ఉండే స్టీలు షట్టర్సు దించవలసినవి అవి సరిగా దిమడలేదు. చివరికి ఎక్కడికి వచ్చింది అంటే ఏ డిఫెన్సు కోసం ఈ నిర్మాణాలు చేస్తున్నారో ఆ నిర్మాణాలు డిఫెన్సు లైన్‌గా తయారయి పోయినాయి. అవి పడిపోయే పరిస్థితి వుంది. ఎక్స్‌పర్టు కమిటీలు, ఇంజనీర్లు అందరు పోతూ చూస్తూ వుంటే కూడ ఎవరూ దీనిని గురించి పట్టించుకోవడంలేదు. ఇది ఒక రకంగా అక్కడ వున్నటువంటి కాంట్రాక్టరు ఏ సంస్థ అయితే దీనిని కంట్రాక్టు తీసుకుందో దానికి నేను ఆరోపణ చేయడంలేదు గాని నేను మాత్రం ఒక హెచ్చరిక చేస్తూ వున్నాను. మనం ఏదో స్వార్థ పర ప్రయోజనాల కోసం గాని కమీషనుల కోసము లేకపోతే దాన్ని రాయితీలకోసం లేకపోతే కొన్ని ప్రయోజనాల కోసం ఇలాంటి శాశ్వత ప్రాజెక్టులను బలిచేసుకునే బుద్ధి తక్కువ పని తెలివి తక్కువ పని మాత్రం చేసుకోకండి. దానికి ఏమి చేసుకోవాలో కొంచెము జాగ్రత్తగా చేసుకోండి అని మనవి చేస్తున్నాను. శ్రీశైలము లెఫ్టు బ్యాంకు కెనాల్‌గురించి రూ. 20 కోట్లు పెట్టారు. బాగానే ఉంది. ఈ 20 కోట్ల రూపాయలు

మాకు చూపించడానికా? ఈ 20 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే మార్గము ఏమైనా ఉన్నదా? మీరు ఇంతవరకు ఆ లెఫ్టు బ్యాంకు కెనాలు టన్నెల్సు త్రవ్వడానికిగాని రెగ్యులేటరు నిర్మాణానికిగాని ఏ విధమైన సన్నాహాలు, శాంక్షన్సు లేకుండా ఎందుకు చేస్తున్నారు? దీనికి తగ్గట్టు కేంద్రం దగ్గరికివెళ్లి పని చేసే విధంగా మంత్రిగారు కాలుకి బట్టకుండా తిరిగితే ఇది సాధ్యం అవుతుంది అది ఏదీ లేకపోతే యథాతథంగానే ఉంటుంది అని మనవి చేస్తున్నాను. మైనరు ఇర్రిగేషన్ సంగతికి వస్తే మైనర్ ఇర్రిగేషను చాలా ముఖ్యమైనది. తక్కువ డబ్బుతో సత్వర ఫలితాలు వచ్చేటటువంటిది. వీటిని దయచేసి పెద్ద ఎత్తున చేయాలి అంటే దురదృష్టము-ఏదైతే ఫలితాలు తక్షణం ఇచ్చేది ఉంగో దానికి నిర్లక్ష్యం చేశారు. నేను ఇప్పటికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు డబ్బును దీనికి ఎక్కువ కేటాయించండి.

ఇక ఊట చెరువుల నిర్మాణానికి ఇదివరకు మీరు అనేక స్కీములు పెట్టారు. ఆ ఊట చెరువులు సంగతి, గతి ఏమైంది? కనీసం బడ్జెట్‌లో దాని ప్రస్తావన కూడ లేదే. మంత్రాల బలము లేకపోయినా కుర్చీల బలమైన చూపడం లేదు మీరు. ఈ పద్ధతి మాత్రం మంచిదికాదు. అనేకచోట్ల మాట్లు చెక్ డాములు ఉన్నాయి. వాటిని నిర్మించడానికి మీరు పూనుకోవడం లేదు. సర్వే చేయించండి. అసలు మీ దగ్గర సర్వే లేదు. గ్రౌండు వాటరు చాల కీలకమైనది. కాని దురదృష్టం ఏమిటంటే సమర్థులైన ఆఫీసర్సు ఉన్నారు, కాని వాళ్ల దగ్గర డబ్బులు లేవు. ఆ విధంగా అనేక పాయింట్లువేసి ఇప్పటికి అక్కడికి పోవడం, వెళ్లడంగాని సాధ్యం కావడంలేదు. ఎలక్ట్రిసిటీ విషయానికివస్తే ఎలక్ట్రిసిటీ బోర్డుకి ఇప్పుడుఉన్న ఛైర్మన్ శ్రీ టి.ఎల్.శంకర్ గారు మన స్టేటులో వన్ ఆఫ్ ది బెస్టు అండ్ ఆనెస్ట్ అండ్ ఎఫిషియంటు ఆఫీసరు. ఆయనగారిమీద ఇంకా ఏదైనా ఉద్దేశంతోను మరొక రకముగాను నిందలు వేయడం న్యాయం కాదని నేను సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. కాకపోతే ఇప్పుడు ఎలక్ట్రిసిటీలో మనకు ఉన్న పరిస్థితి ఏమిటి అనేది ప్రభుత్వం దృష్టిలో ఉందా? తలసరి వాడకం ఎంత ఉంది? ప్రాపంచిక దేశాలలో కనుక చూసినట్లయితే 1984లో అమెరికాలో తలసరి 10,638 యూనిట్లు, స్వీడన్‌లో 10 వేల యూనిట్లు, నార్వేలో 23,625 యూనిట్లు, సింగపూరులో 3872 యూనిట్లు, మన భారతదేశానికి ఈ రోజు వరకు 201 యూనిట్స్ అన్నమాట సగటున మనకు. అయితే ప్రపంచ దేశాలలో వేల సంఖ్యలో ఉంటే మనం వందల సంఖ్యలో ఉన్నాము. ఆంధ్రప్రదేశ్ సంగతి ఏమిటి? పోనీ మన భారతదేశంలోనే ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పంజాబు, హరియానా లాంటి రాష్ట్రాలలో 400 నుంచి 440 యూనిట్లు తలసరి వినియోగం ఉంటే మన ఆంధ్రప్రదేశ్‌లో 200 యూనిట్లు. సగటున భారతదేశంలో 221 అయితే మనకు 200 ఉంది అన్నమాట. ఇంత తక్కువ వినియోగ స్థాయిలో ఉన్న మనం అభివృద్ధి కావాలి అంటే ఎంత దూరము ఎదగవలసి ఉంటుందో మనము ఆలోచించాలి. మంత్రిగారు కూడ ఇంకా ఎదగవలసి ఉంది అనుకోండి. ఇది మాత్రం ఆలోచించండి. అయితే ఈ సందర్భంలో జల

విద్యుత్‌కి ప్రాధాన్యత ఇస్తున్నామని ఒక ఆరోపణ ఉంది. దానిని ఎట్టి పరిస్థితిలోను తగ్గించుకోకూడదు. కారణం ఏమిటంటే ఒకసారి పెట్టుబడి పెట్టాము అంటే మరి మరి దానికి పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేదు వర్షాలు పడినప్పుడు దానికి అవసరపు ఉత్పత్తి వస్తూ ఉంటుంది. దానికి అయ్యే ఖర్చు కూడ సగటున 2 పైసల నుంచి 12 పైసలు లోపు మాత్రము ఉంటుంది దాని ఉత్పాదక ఖర్చు. కాబట్టి జల విద్యుత్ యొక్క నిర్మాణాల మీద ఏ విధమైన నిర్లక్ష్యము చూపకూడదు అని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అదే సమయంలో మనం థర్మల్ విద్యుత్‌ను పెద్ద ఎత్తున పెంచవలసి ఉంది. ఇప్పుడు మనకు లభ్యమవుతున్న గాస్‌ను ఎక్కువగా ఉపయోగించుకోడానికి కేంద్రం నుంచి కొట్లాడాలి. ఒక్క విజ్జేశ్వరం దగ్గరనే 3×30 మెగా వాట్లు విద్యుచ్ఛక్తి కోసము మనం ఏదో ప్రయత్నం చేస్తున్నాము. అది కూడ ఇంతవరకు రాలేదు. మరి విజయవాడ, రామగుండం, కొత్తగూడెంలో ఉన్న పథకాలు ఇంకా విస్తృతం చేయాలి. మణుగూరు, ముద్దనూరు తలపెట్టే ప్రయత్నం చేయాలి. మరి వీటన్నిటికి డబ్బు కావాలి. తరువాత సోవియట్ యూనియన్ సహాయంతో కోట్ల రూపాయలతోటి మనం నాగార్జునసాగర్ వద్ద ఒక అణు విద్యుత్ కేంద్రం పెడతామని అన్నారు. కేంద్రాన్ని అడుగుతాము అన్నారు. అణు విద్యుత్ కేంద్రాన్ని సాధించాలని ఈ ప్రభుత్వం నిజంగా అనుకుంటే మనకు లిప్ సింపతికాదు పట్టుబట్టి పోయి తీసుకుని తెచ్చుకోవాలి. ముఖ్యమంత్రిగారి దగ్గరకు ఒకసారి గుంటూరు ప్రాంతం నుంచి కొంతమంది వచ్చి అణు విద్యుత్ కేంద్రం పెడితే కొంపలు అన్నీ మునిగిపోతాయి అని చెప్పితే అది అవసరం లేదు అని కేంద్రానికి కూడ వ్రాసినట్లు పేపర్లలో వచ్చింది. నేను యీ అణు విద్యుత్ కేంద్రం విషయంలో అడిగినపుడు ముఖ్యమంత్రిగారు ఏమి అన్నారంటే నేను అట్లాగ అనలేదు, ఆ విధంగా సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాయలేదు అణు విద్యుత్ కేంద్రం కావాలని వ్రాసామని అన్నారు. ఇపుడు అయినా ప్రభుత్వంవారు కృషిచేసి యీ అణు విద్యుత్ కేంద్రం నాగార్జునసాగర్ వద్ద వచ్చేట్లు బలిష్టమైన ప్రయత్నాలు చేయాలని మనవి చేస్తున్నాను. ఇక మన విద్యుచ్ఛక్తి రంగం విషయంలో చూసుకుంటే డిపార్టుమెంటు వారికి పోల్సు కండక్టర్సు, క్రాస్ ఆరమ్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ మొదలయినవి సప్లయిలేదు. ఇక వారు ఏమి చేస్తారు? పోల్సు ఎందుకు లేవంటే సిమెంటు లేదని, సిమెంటు దొరకకపోవడానికి కారణం సిమెంటు మిల్స్‌కు విద్యుచ్ఛక్తిలేదని అంటున్నారు. అట్లాగే కండక్టర్సు, క్రాస్ ఆరమ్స్ తయారుచేసే ఫ్యాక్టరీలకు కూడా విద్యుచ్ఛక్తి లేక వాటిని తయారుచేయలేకపోతున్నారు. కాబట్టి మీకు కావలసిన పరికరాలు తయారుచేసే ఫ్యాక్టరీలకైనా యీ విద్యుచ్ఛక్తి కట్ లేకుండా చూడాలని కోరుతున్నాను. ఇదే సందర్భంలో మన ముఖ్యమంత్రిగారు మా కిచ్చిన హామీ విషయంలో గ్రామాలలో కొత్తగా వీధులలో ఎక్స్‌టెన్షన్ కావాలంటే సర్వీసు లైనింగు చార్జీలు వేయకూడదని మేము అన్నమీదట వారు యిస్తామన్నారు. కాని మొన్న 1989 మార్చి 9వ తేదీనాడు ఒక

మెమో వచ్చింది. అందులో చీఫ్ ఇంజనీరు ఎలక్ట్రిసిటీవారు ఏమంటారంటే. The issue of imposing of ceiling on the number of str et lights in minor Panchayats is under correspondence with the Government. దాని గురించి వారు యింతవరకూ ఏమీ యివ్వలేదు. ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చిన ప్రకారంగా పోయినసారి రాజిరెడ్డిగారు విద్యుత్‌శాఖా మంత్రిగా ఉండి చేయలేకపోయారు. ఈసారి కొత్తగా వచ్చిన విద్యుచ్ఛక్తి మంత్రి గారైనా వారి మాటను నిలబెట్టాలని కోరుతున్నాను.

ఇక సైన్సు అండ్ ఎన్విరాన్‌మెంటు అని పెట్టారు. దానికి నాలుగు లక్ష్యాలు పెట్టారు. To formulate measures to foster the spirit of science at all levels of the society espicially among the youth through popularisation of science ఇది మీరు చేస్తున్నారా? మంత్రులు వాటిని పాటిస్తున్నారా? మీరు చేసేది అంతా జ్యోతిష్కులను పిలిపించుకొని ముహూర్తం పెట్టించుకోవడం, ప్రాజెక్టులు ప్రారంభించడం, కొబ్బరికాయలు కొట్టడం యిటువంటి మూఢ విశ్వాసాలతో మీరు చేస్తున్నారు. సెక్రటేరియట్‌లో మంత్రులకు కేటాయించిన గదులలోకి పోవాలంటే భూతాలు ఉన్నాయని మంత్రాలు, తంత్రాలు చదివే విధంగా మీరు తయారు అయితే యిక మీరు సైన్సు యీ జనానికి ఏమి నేర్పుతారు? ఎవరిని అభివృద్ధి చేస్తారు? ఇపుడు విద్యాసాగరరావుగారు యీ డిమాండు ఎందుకు అంటున్నారు; కాని అది ఉండవలసిందే. మొట్ట మొదలు యీ మూఢ నమ్మకాల నుండి మీరు విముక్తి కావాలి. ఇప్ ఎంతవరకూ పోతున్నామంటే మీరు కూర్చున్న కొమ్మను మీరే నరుక్కుంటున్నారు. ఎవరో జ్యోతిష్కులు చెప్పిన మాటలతో మీ ప్రభుత్వాన్ని మీ పలుకుబడిని మీ పార్టీని పూర్తిగా నాశనం చేసుకుంటున్నారు. మీ విషయం వచ్చేసరికి యీ మూఢనమ్మకాల వల్ల ఏమి జరిగినా, ప్రజల విషయం వచ్చేసరికి యీ మూఢనమ్మకాలతో ప్రాజెక్టులు ప్రారంభించడం, బ్రాహ్మణులతో పూజలు ఇటువంటివి ఉండకూడదు. ఇపుడు యీ విద్యుచ్ఛక్తి, నీటిపారుదల పథకాలకు ఖర్చు అయ్యే 20,000 కోట్ల రూపాయల పథకాలు 15 సంవత్సరాలలో ఫేజ్డ్ మేనర్‌లో చేసేటట్లు చూడాలి. ఈ పథకాలు అమలుకు డబ్బులేదని కాదు. మీ దగ్గర ఆలోచన రావాలి. మీరు ధనికుల నుంచి డబ్బు తీసుకునే ఆలోచన ఉంటే ఇది నెరవేరుతుంది. ఎంతసేపూ చెప్పులమీద, చీరల మీద, పసుపు మీద, కుంకుమ మీద పన్నులు వేసి తీసుకుంటే ఈ పథకాలు అమలు చేయడానికి డబ్బురాదు. దీనివల్ల రాష్ట్రం వెనుకబడిపోతుంది. ఇపుడైనా కొత్త ఆర్థిక మంత్రిగారు ఒక సమగ్రమైన నిర్ణయంతో ముందుకు పోవాలని విజ్ఞప్తి చేస్తూ నాకు ఈ సమయం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. రామచంద్రరావు (తాళ్ళరేవు) :— అధ్యక్షా! చిన్న తరహా, మధ్యతరహా, భారీనీటిపారుదల విద్యుచ్ఛక్తి డిమాండ్లను ప్రవేశ పెట్టిన, సందర్భములో నేను వాటిని సమర్థిస్తున్నాను. సర్ ఆర్థర్ కాటన్ రమారమి 140 సంవత్సరాల క్రితం కట్టిన గోదావరి బారేజ్ వల్ల 10 లక్షల ఎకరాలు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల వారికి నీరు వచ్చి రెండు పంటలు పండించుకోవడానికి వీలు అవుతున్నది. ముఖ్యంగా గత ప్రభుత్వంలో రెండవ పంటకు నీరు రావాలంటే రైతులు అప్లికేషన్స్ పెట్టుకుంటూ చాలా బాధలు పడేవారు. దానిమీద నీరు ఉండి, లేకపడం జరిగేది. కాని ఈనాడు ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో అప్లికేషన్స్ లేకుండా మొత్తం రెండవ పంటకు నీరు యిస్తున్నారు. గత సంవత్సరం మనం నీరు లేక ఇబ్బంది పడికూడా మనం రెండవ పంటకు ఈ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో రైతులకు నీరు అందించగలిగాము. అది ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి చరిత్ర సృష్టించినట్లు అవుతుంది. ఇపుడు ఈ రక్షణశ్రేణి క్రింద రూ. 43 కోట్లతో పథకాలు అమలు చేస్తున్నారు. అది జూన్ నెలనాటికి పూర్తి అవుతుందని అనుకుంటున్నాము. అయితే ఈనాడు ఉన్న బ్యారేజికి క్రింద కట్టిన లాకులు చాలా పురాతనమైనవి, 1986 సంవత్సరంలో వచ్చిన వరదలలో ఆ లాకులు చాలా దెబ్బతినిపోయాయి. ఆ సిస్టమ్‌ను మోడరనైజ్ చేయాలి. కాలువలు కూడా టైల్ ఎండ్స్‌కు నీరు అందించడం లేదు. వాటిని ఇంప్రూవ్ చేయటం లేదు. కాలువలు ఇసుకతో పూడుకు పోతున్నాయి. ఈ సందర్భంలో రైతులు చాలా యిబ్బందులు పడుతున్నారు. ఈ లాకులు సిస్టమ్ ఓల్డు బ్రిటిష్ కాలంలో నాటిదిగా ఉంది. కొత్త సిస్టమ్‌లో యీ లాకులు తయారు చేయాలి. కాలువలకు ఇసుక పూడుకొని పోయినవాటికి లైనింగ్ చేయవలసిన అవసరం ఉంది. ఇపుడు రెండవ పంటకు నీరు ఇస్తున్నారు కాని యీ డ్రయినేజ్ సిస్టమ్ సరిగా లేక రైతాంగానికి నష్టం జరుగుతుంది. తూర్పుగోదావరి జిల్లాలో 4,70,000 ఎకరాలు భూమి సాగు అవుతున్నది. రమారమి 2400 కి.మీ. డ్రయినేజీ పొడవు ఉంది. అందులో 17 పెద్ద తరహా, 45 మధ్య తరహా, 285 చిన్న తరహా, 710 రెవెన్యూ, ప్రయివేటు డ్రయినేజీలు ఉన్నాయి. వీటి అభివృద్ధికి గత సంవత్సరంలో ఒక కాంప్రెహెన్సివ్ రిపోర్టు తయారు చేసారు. దానిలో భాగంగా రమారమి యీస్టరన్ డివిజన్‌ను ఎత్తు చేయుడానికి 60 కిలోమీటర్లుకు పథకం తయారు చేయడం జరిగింది. సెంట్రల్ డెల్టాలో పాత అయినాపురం, ఎస్. యానాం, చల్లపల్లి, గోగన్న డ్రెయిన్స్‌కు యీ సంవత్సరం చేయడం జరిగింది. ఈ సంవత్సరం ప్రణాళికలో తూర్పు గోదావరి జిల్లాలో కోటి డెబ్భయి లక్షల రూపాయలతో ఒక ప్రణాళిక తయారుచేసారు. దానిలో గొర్రాడా, అంటంకి, కంకణాలకోడు, బుద్ధ బొమ్మి, రామేశ్వరం, అమలాపురం డ్రయిన్స్ ఉన్నాయి. ఈ
మ॥ 1-30 సంవత్సరం వరద గ్రాంటు క్రింద రూ. 80 లక్షలు మాత్రం ఇచ్చారు. 1 కోటి 70 లక్షల బడ్జెట్ కేటాయింపులో ఈ సంవత్సరం 50 లక్షలు మాత్రం ఇచ్చారు, అందులో ఈ సంవత్సరం ఎక్స్‌ట్రా చేసిన పనులకు రూ. 60 లక్షలు

ఇవ్వాలి. మొత్తం అంతా కలిపి 1 కోటి 10 లక్షల రూపాయలు డ్రైనేజ్‌కు కేటాయిస్తే ఈ సంవత్సరం తూర్పు గోదావరి జిల్లాలో డ్రైనేజెస్ అన్నీ బాగుపడతాయని మనవిచేస్తున్నాను. ఇక డ్రైనేజీ వ్యవస్థలో తూకాడ, గుర్రపుడెక్క మందుల కోసం ఇస్తున్న డబ్బులు సరిపోవడంలేదు. ఆ డబ్బును కూడా ఆగష్టు సెప్టెంబరు నెలలో ఇస్తున్నారు. అలా కాకుండా జూన్ నెలలో డబ్బులు ఇచ్చినట్లయితే బాగుంటుంది—రైతులు ఇబ్బంది పడకుండా డ్రైనేజెస్ మీద మందులు కొట్టడం వంటి పనులకోసం సకాలంలో గ్రాంట్స్ రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

చైర్మన్:—ఈ సభను సోమవారం, 20-3-1989 ఉదయం 8-30 గంటల వరకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి సోమవారం, 20 మార్చి, 1989, ఉదయం 8-30 గంటలకు సమావేశమగుటకుగాను మధ్యాహ్నం 1-32 గంటలకు వాయిదాపడినది.)